నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
శుక్రవారం | మార్చి 15, 2024 | www.navatelangana.com

జిల్లా కలెక్టర్, మేయర్‌లను కలిసిన జీడబ్ల్యుఎంసీ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే

నవతెలంగాణ-వరంగల్

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమిషనర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన అశ్వినితానాజీ వాకడే గురువారం జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్యను కలెక్టరేట్ లో మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అంద జేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కమిషనర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

మేయర్ ను కలిసిన కమిషనర్

బల్దియా నూతన కమిషనర్ గా గురువారం పదవి బాధ్యతలు చేపట్టిన అశ్విని తానాజీ వాకడే గురువారం నగర మేయర్ గుండు సుధారాణి నీ ప్రధాన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలి సి పూల మొక్కను అందజేశారు, ఈ సందర్భం గా మేయర్ కమిషనర్ కు శుభాకాంక్షలు తెలియ జేశా రు.ఈ సందర్భంగా ఇరువురు నగరంలో వివిధ అభివద్ధి పథకాల కింద చేపట్టబడి కొనసాగుతు న్న పనుల పురోగతిపై చర్చించారు.





ఉమ్మడి వరంగల్‌లో బీఆర్ఎస్ చెల్లాచెదురు

- ఎత్తులు.. పైఎత్తులతో చిత్తు



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్‌జిల్లాలో బీఆర్ఎస్ చెల్లాచెదురవుతుం ది. తాజాగా వరంగల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు అరూరి రమేష్ బీజేపీలో చేరడంతో ఆ పార్టీకి గట్టి షాక్ తగిలింది. బుధవారం జిల్లాలో జరిగిన నాటకీయ పరిణామాల నేపథ్యంలో బిఆర్ఎస్‌లో వుంటానని హైద్రాబాద్‌లో ప్రకటించిన 'అరూరి' యూ టర్న్ తీసుకొని నేరుగా ఢిల్లీలో బిజెపిలో చేరడంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో శాసనసభ ఎన్నికలకు ముందే ఎమ్మెల్యేల మధ్య ఆధిపత్య ధోరణి పెచ్చు పెరిగిపోవడం, వీటిని నియంత్రించడంలో బిఆర్ఎస్ నాయకత్వం విఫలమవడంతో శాసనసభ ఎన్నికల్లో ఘోర పరాభవాన్ని చవిచూసింది. తాజాగా బిఆర్ఎస్‌లో కీలక నేతలంతా ఇతర పార్టీల వైపు చూస్తుండడంతో పార్టీ శ్రేణుల్లో నైరాశ్యం అలుముకుంది. వరంగల్ పార్లమెంటు నియోజకవర్గ బిఆర్ఎస్ టికెట్ విషయంలో ఏర్పడిన అంతర్గత కుమ్ములాటలు ఎట్టకేలకు 'అరూరి' బిఆర్ఎస్‌కు రాజీనామా చేసే పరిస్థితి ఉత్పన్నమైంది. ప్రస్తుత ఎమ్మెల్యే కడియం శ్రీహరిని వదులుకో లేక, అరూరి రమేష్‌ను బిఆర్ఎస్ వదులుకోవ డానికి సిద్ధపడిందని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ కాకవికలమవుతుంది. వరుస వలసలతో పార్టీ శ్రేణుల్లో గందరగోళం నెలకొంది. ఎప్పుడు ఎవరు ఇతర పార్టీల్లోకి జంప్ అవుతారో తెలియని దుస్థితి ఏర్పడింది. రాష్ట్రంలో శాసనసభ ఎన్నికలకు ముందే కొన్ని నెలలుగా అంతర్గత కుమ్ములాటలు తారాస్థాయికి చేరాయి. వర్ధన్నపేట నియోజకవర్గంలో 'అరూరి'కి అసమ్మతి సెగ తగిలించడంలో తెరవెనుక పెద్దల పాత్ర వుంది. భవిష్యత్తులో నియోజకవర్గాల పునర్విభజనలో ఎస్సీ రిజర్వ్‌డ్ స్థానమైన వర్ధన్నపేట నియోజకవర్గం జనరల్‌గా మారుతుందన్న అంచనాలతో ఉద్దేశపూర్వకంగానే బిఆర్ఎస్ పెద్దలు 'అరూరి'ని ఓడించడానికి రంగం సిద్ధమైంది. ఈ విషయం ముందే గ్రహించిన 'అరూరి' ఆచితూచి అడుగులు వేశారు. ప్రజావ్యతిరేకత తీవ్రంగావుండడంతో ఓటమి తప్పలేదు. ఈ క్రమంలో వచ్చే ఎంపీ ఎన్నికల్లో వరంగల్ బిఆర్ఎస్ టికెట్‌నాశించిన 'అరూరి'కి ఎన్నికల ఖర్చు మొత్తం ఆయనే పెట్టుకోవాలని ఆంక్షలు విధించడం ఆయనకు రుచించలేదు. ఇదే టికెట్‌నాశించిన స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కుమార్తె డాక్టర్ కడియం కావ్య పార్టీకి ఎలాంటిపనులు చేయకున్నా ఆమెకు పార్టీ టికెట్ నిచ్చి పార్టీ ఫండ్ ఇవ్వడంపై 'అరూరి' తీవ్ర మనస్తాపానికి గురయ్యారు.

ఈ క్రమంలోనే బిజెపి సీనియర్ నేత, కేంద్ర మంత్రి అమిత్‌షాను కలిసి వరంగల్ పార్లమెంటు టికెట్ విషయంలో హామీ తీసుకున్నారు. ఈ విషయంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకత్వం సత్వరమే స్పందించి ఆయన్ను ప్రకటన చేయకుండా నిలువరించింది. అదేరోజు మాజీ సీఎం కేసీఆర్ సమక్షంలో ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలతో సమావేశం నిర్వహించి వరంగల్ పార్లమెంటు నియోజకవర్గ బిఆర్ఎస్ టికెట్‌ను కడియం కావ్యకు ఖరారు చేయడం పట్ల తీవ్ర మనస్తాపానికి గురైన 'అరూరి' అక్కడ పార్టీ నిర్ణయాన్ని సమర్థించి అనంతరం 'యూ' టర్న్ తీసుకున్నారు.

'అరూరి'పై కుట్రలు

వర్ధన్నపేట నియోజకవర్గంలో రెండు సార్లు భారీ మెజార్టీతో విజయం సాధించిన బిఆర్ఎస్ నేత అరూరి రమేష్‌కు మూడోసారి ఎన్నికల్లో భంగపాటు తప్పలేదు. రాష్ట్ర శాసన సభ ఎన్నికలకు ముందే వర్ధన్నపేట (ఎస్సీ) నియోజకవర్గం రానున్న నియోజకవర్గ పునర్విభజనలో జనరల్ స్థానంగా మారబోతుందని పలువురు బిఆర్ఎస్ కీలక నేతలు ఏకతాటిపైకి వచ్చి 'అరూరి'ని ఓడించడానికి చేతులు కలిపారని 'అరూరి' వర్గంలో చర్చ జరిగింది. బిఆర్ఎస్‌లో కీలకస్థానాల్లో వున్న బోయినపల్లి వినోద్‌కుమార్, నాటి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ఆశీస్సులతోనే వారికి అంతరంగికుడిగా వున్న డిసిసిబి ఛైర్మన్ మార్నేని రవీందర్‌రావు అసమ్మతివాదులకు నాయకత్వం వహించి సమావేశం నిర్వహించి తిరుగుబావుటా ఎగురవేయడం నాడు చర్చనీయాంశంగా మారింది. 'మార్నేని' అటు బోయినపల్లి, ఇటు 'ఎర్రబెల్లి', 'కడియం'కు అత్యంత సన్నిహితుడుకావడం గమనార్హం. తనను ఉద్దేశపూర్వకంగానే ముందస్తుగా ఓడించడానికి ఈ ముగ్గురు ఒకటయ్యారని తెలిసినా, బహిర్గతం చేయకుండా సమయం కోసం ఎదురు చూసి న 'అరూరి' తాజాగా తన రాజకీయ భవిష్యత్తు కోసం నిర్ణ యం తీసుకున్నారు.

'కడియం' ట్విస్ట్..

స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తన కూతురు డాక్టర్ కావ్యకు వరంగల్ పార్లమెంటు టికెట్ ఇప్పించుకోవడానికి 'అరూరి' అడ్డంకిగా మారడంతో తనదైన శైలిలో ఆయన పావులు కదిపారు. 'అరూరి'కి చెక్ పెట్టడానికే కాంగ్రెస్ పార్టీ టచ్‌లోకి 'కడియం' వెళ్లినట్లు లీకులు రావడంతో బిఆర్ఎస్ అధిష్టానం అప్రమత్తమైంది. ప్రస్తుత ఎమ్మెల్యే కడియం శ్రీహరి పార్టీ వీడితే ఇతర ఎమ్మెల్యేలపై తీవ్ర ప్రభావం పడే అవకాశం వుండడంతో మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్‌ను వదులుకోవడానికే బిఆర్ఎస్ రాష్ట్ర నాయకత్వం సిద్ధపడిందని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

వలసలతో బేజార్..

ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇప్పటికే బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి వలసలు ప్రారంభమయ్యాయి. జీడబ్ల్యుఎంసీలోని వరంగల్ పశ్చిమ, తూర్పు నియోజకవర్గాల్లో పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ కార్పొరేటర్లు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఇప్పటికే మాజీ డిప్యూటీ సిఎం డాక్టర్ తాటికొండ రాజయ్య కాంగ్రెస్‌లో చేరిన విషయం విధితమే. పార్లమెంటు ఎన్నికలకు ముందే బిఆర్ఎస్ కీలక నేతలు కాంగ్రెస్‌లో చేరుతుండడంతో పార్టీ శ్రేణుల మనోస్థైర్యం దెబ్బతింటుంది.

వాహన రిజిస్ట్రేషన్లు ఇక టిజిగా నమోదు

- ప్రజల ఆకాంక్షల మేరకే..నేటి నుండి షురూ..
- మరో 1000 బస్సుల కొనుగోలు : మంత్రి పొన్నం



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్రంలో ఇక నుండి ప్రజల ఆకాంక్షల మేరకు వాహనాల రిజిస్ట్రేషన్ టిజిగా నమోదు చేయడం జరుగుతుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. గురువారం సాయంత్రం హన్మకొండ జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో వాహనాలపై ప్రజలు స్వచ్ఛందంగా ఎపికి బదులు టిజి అని రాసుకున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రజల ఆకాంక్షల మేరకే శాసనసభ, మంత్రిమండలిలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి వాహనాల రిజిస్ట్రేషన్‌ను టిజి పేరిట నమోదు చేయాలని పంపగా, కేంద్రం గెజిట్‌ను జారీచేసిందన్నారు. శనివారం నుండి వాహనాల రిజిస్ట్రేషన టిజిగా కొనసాగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం గెజిట్‌లో టిజిగా పేర్కొన్నా రవాణ శాఖలో మాత్ర మే వాహనాల రిజిస్ట్రేషన్‌కు టిజికి బదులు టిఎస్‌గా నమోదు చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజల ఆకాంక్షలను గుర్తుంచుకొని ఇక నుండి వాహనాల రిజిస్ట్రేషన్‌లో టిఎస్‌కు బదులుటిజిగా నమోదు చేయాలని నిర్ణయించామన్నారు. గతంలో వాహనాలను టిఎస్‌గా రిజిస్ట్రేషన్ చేసినవి అలాగే కొనసాగుతాయని స్పష్టం చేశారు. దీన్ని కొన్ని పార్టీలు రాజకీయం చేసే ప్రయత్నం చేయడం దురదృష్టకరమన్నారు. ఇది ప్రజల ఆకాంక్షనే తప్పా పార్టీల ఆకాంక్ష కాదన్నారు. టిఎస్ వుంటే ఏమైతదని ఎవరూ అనుకోవద్దని, టిజి అనేది ప్రజల ఆకాంక్ష కనుకే ప్రజలను గౌరవించడానికే ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు.

ఆర్టీసిలో 3 వేల ఉద్యోగాలు..

ఆర్టీసిలో పనిభారం అధికంగా వున్నందునా త్వరలోనే 3 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వనున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. గతంలో 60-70 రోజులు సమ్మె చేసినా గత ప్రభుత్వ ఆర్టీసి కార్మికులను పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసిని రూపాయి నష్టం లేకుండా ప్రస్తుతం నడుపుతుందన్నారు. వంద శాతం ఓఆర్‌తో బస్సులు నడుస్తున్నాయన్నారు. 'మహాలక్ష్మి' పథకం అమలుతో ఆర్టీసి కళకళలాడుతుందన్నారు. ఆటోకార్మికుల విషయంలో ప్రభుత్వం సానుకూలంగానే వుందన్నారు. ఆటో కార్మికులను రెచ్చకొట్టి రాజకీయాలు చేయొద్దని విపక్షాలకు హితవు పలికారు. గతంలో 1000 బస్సులు కొన్నామని, మరో 1000 బస్సులు కొనుగోలు చేస్తామన్నారు. తాజాగా ఆర్టీసి ఉద్యోగులకు 26 శాతం పీఆర్సీ ఇచ్చామన్నారు. గతంలో రూ.6 వేల కోట్లు బకాయిలుండేవన్నారు. గత ప్రభుత్వం ఆర్టీసి కార్మికుల ప్రావిడెంట్ ఫండ్‌ను కూడా వాడుకుందన్నారు. విలేకరుల సమావేశంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, అడిషనల్ కలెక్టర్ రాధికా గుప్తా, రవాణ శాఖ డిప్యూటీ కమిషనర్ పుప్పాల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ఏనుమాములకు పోటెత్తిన ఎర్ర బంగారం

- లక్షకు పైగా మిర్చి బస్తాల రాక
- తేజ రకం మిర్చి క్వింటా ధర రూ.20,100



నవతెలంగాణ-కాశిబుగ్గ

ఏనుమాముల (వరంగల్) వ్యవసాయ మార్కెట్ కు గురువారం మిర్చి పోటెత్తింది. మార్కెట్ లోని మిర్చి యార్డుతో పాటు పల్లి, పసుపు యార్డ్, మార్కెట్ ప్రధాన కార్యాలయం పరిసర ప్రాంతం మిర్చి బస్తాలతో నిండిపోయింది. మార్కెట్ అధికారులు అధికారికంగా 60 వేల బస్తాల మిర్చి వచ్చినట్లు చెబుతున్న వాస్తవానికి లక్షకు పైగా మిర్చి బస్తాలు గురువారం మార్కెట్ కు వచ్చాయి. ఈసీజన్ లో అత్యధికంగా మిర్చి బస్తాలు రావడం ఇదే మొదటిసారి అని మార్కెట్ వర్గాలు తెలిపాయి. గత సంవత్సరం మిర్చికి మంచి ధర పలకగా ఈ ఏడాది రైతులు మిర్చి పంటను అధికంగా సాగు చేశారు. కానీ గతఏడాదితో పోలిస్తే ఈసారి మిర్చి పంటకు రైతులు ఆశించిన విధంగా ధరలు లేకపోవడం రైతులను నిరుత్సాహానికి గురి చేసింది. గురువారం తేజరకం మిర్చికి గరిష్టంగా ధర రూ.20,100 పలకగా, వండర్ హాట్ రకం మిర్చికి రూ.18,000, యూఎస్ 341కు రూ.17,000, దేశీ రకం మిర్చికి గరిష్ట ధర రూ.36.000, సింగిల్ పట్టి రకం మిర్చికి గరిష్టంగా రూ.44,000 ధర పలికింది.

అగ్ని ప్రమాద బాధితులను ఆదుకుంటా

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని చెరువుకొమ్ము తండా లో ఇటీవల కరెంట్ షాక్ తో ఇండ్లు కాలిపోవడంతో వారి కుటుంబ సభ్యులను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా ఆదుకుంటామని, ఇందిరమ్మ ఇల్లు పథకం కింద ఇల్లు కట్టిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు,కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్‌రావు, రతన్‌రావు, స్థానిక గ్రామపార్టీ నాయకులు మండల పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని మోత్య తండాలో విద్యుత్ షాక్ తీవ్ర గాయాలు కావడంతో వరంగల్ ఎంజిఎంలో చికిత్స పొందుతూ భూక్యా జశ్వంత్ గురువారం మృతి చెందగా మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.



కొత్త కమిషనర్‌కు సమస్యల సవాళ్లు

- నెల తరువాత పూర్తి స్థాయిలో కమిషనర్
- బల్దియా గాడిలో పడుతదని ఆశాభావం
- సమస్యాత్మక విషయాలకు చెక్ పడేనా ?



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ మహానగర పాలకసంస్థ కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషా బదిలీకి ముందు 10 రోజులు సెలవు పెట్టుకొని వెళ్ళిన అనంతరం జనగామ జిల్లా కలెక్టర్‌గా పదోన్నతి పొందడంతో అప్పటి నుండి ఇప్పటివరకు సుమారుగా నెల పూర్తి అయినప్పటికీ ఇంతవరకు పూర్తిస్థాయిలో కమిషనర్ లేకపోయే సరికి ముఖ్యమైనవి తప్ప మిగతా అన్ని పనులు పెండింగ్‌లోనే ఉన్నాయి. ప్రస్తుతం వరంగల్ మున్సిపల్ కమిషనర్‌గా అశ్విని తానాజీ వాకాడేను ప్రభుత్వం నియమించడంతో నూతన కమిషనర్‌కు వరంగల్ కార్పొరేషన్‌లో సమస్యలు సవాల్ చేస్తూ స్వాగతం పలుకుతున్నాయి. ప్రస్తుత కమిషనర్ అశ్విని తానాజీవాకడే వరంగల్ అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) విధులు నిర్వర్తించారు. స్థానిక సంస్థలు పై పట్టు ఉన్న అధికారిరే జీడబ్ల్యుఎంసీకి కమిషనర్‌గా నియమించడంతో సమస్యలన్నీ చాలా మటుకు పరిష్కారం అవుతాయని పలువురు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

ముందుకు కదలని అభివృద్ధి పనులు ...

బల్దియా పరిధిలో పలు అభివృద్ధి పనులు కొన్ని నెలల నుండి పనులు సాగడంలేదు పూర్తయిన అభివృద్ధి పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు రాకపోయే సరికి మిగతా పనులు చేయడానికి కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదు.

అసంపూర్తిగానే స్మార్ట్ సిటీ రోడ్లు ...

బల్దియాలోని స్మార్ట్ సిటీ రోడ్లు అసంపూర్తిగాని దర్శనమిస్తున్నాయి. కొంత మంది కాంట్రాక్టర్లు స్మార్ట్ సిటీ రోడ్డు పనులు కొంతమేరకు పూర్తయిన సరైన సమయంలో బిల్లులు రాకపోయేసరికి తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇదిలా ఉంటే స్మార్ట్ సిటీ రోడ్లపనులు చేయడానికి అలసత్వం చేస్తున్న ఒక గుత్తదారికి కట్టబెట్టడానికి ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం. ప్రస్తుత స్మార్ట్ సిటీ పనులే చేయలేని గుత్తేదారికి మరొక కొన్ని స్మాల్ సిటీ పనులు ఇప్పటిలోగా పూర్తయ్యేటట్లు లేవనుకొనే వారు లేక పోలేదు.

గందరగోళంలో గృహజ్యోతి లబ్ధిదారులు ....

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ లో ఇచ్చిన హామీలలో ఆరు గ్యారెంటీల్లో ఇప్పటికే 5 గ్యారెంటీ పథకాలను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. అందులో ముఖ్యంగా గహజ్యోతి పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు జీరోబిల్ రావాల్సి ఉంది. కొంతమంది ప్రజాపాలన అభయహస్తం దరఖాస్తు లలో కరెంటు మీటర్‌నంబర్ తప్పుగా వేశారని దానిని సవరించుకోవాలని అధికారులు చెప్పడంతో ప్రజలు కొన్నిరోజుల నుండి బల్దియాకు లబ్ధిదారులు అధికంగా రావడంతో జాతర వాతావరణాన్ని తలపిస్తుంది. కార్పొరేషన్‌లో మూడు కౌంటర్లను, మరో 8 కౌంటర్లు పలు ప్రాంతాలలో ఏర్పాటు చేసినప్పటికీ బల్దియాకే ప్రజలు అధికంగా వస్తున్నారు. హనుమకొండ, కాజీపేట, వినతిదారులు బారులు తీరిన లైన్లలో నిలబడి గృహజ్యోతి ఎంటర్ చేయ డానికి కౌంటర్ దగ్గరకు పోయేవారికి హనుమకొండ లబ్ధిదారులకు ఇక్కడ ఆన్‌లైన్‌లో అప్లై కాకపోవడంతో ఎక్కడికి వెళ్లాలో తోచక వినతిదారులు గందరగోళంలో పడుతున్నామని అవేదన వ్యక్తం చేస్తున్నారు.

లక్ష్యాన్ని చేరుకోని పన్నుల వసూళ్లు ...

గతంలో రెవెన్యూ పన్నులు వసూలు చేసేందుకు జీబులు, పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేసేవారు. ఈసారి వాటిని కేటాయించకపోవడంతో టార్గెట్ పూర్తి చేయడానికి కొంత ఇబ్బందిగానే మారుతుంది. జీపుల్లో ఇంటి పన్నులు చెల్లించాలంటూ ప్రచారం చేసేవారు వారి ద్వారా కొంతమందికి సమాచారం తెలియడంతో స్వచ్ఛందంగా వచ్చి బిల్లులు చెల్లించేవారు. ఈసారి అలాంటివి ఏమి ఏర్పాటు చేయకపోతే సరికి చాలామంది ప్రజలు ఇంటి పనులు చెల్లించడానికి ముందుకు రావడం లేదు. పలుమార్లు రెవెన్యూ అధికారులు వెళ్లి అడిగిన కొంతమంది దాటవేసే ప్రయత్నం చేస్తున్నారు.

గతంలో వసూలైన ఇంటి పన్నుల కంటే ఈసారి నామమాత్రంగా ఇంటి పన్నులు వసూలు అవుతున్నాట్లు తెలుస్తుంది.

తాగునీటి సమస్య ...

ఇతర కాలాల్లో కంటే వేసవిలో ప్రజలకు ఎక్కువగా నీటి అవసరం పడుతుంది. పలు ప్రాంతాల్లో పైపులు పగిలి రోడ్లమీద చెరువులను తలపిస్తున్నది. కొన్ని ప్రాంతాలలో ప్రజలకు తక్కువ సమయం నల్ల నీరు వదిలి పెట్టడం వల్ల ఎగువ ప్రాంతాల వారికి తాగునీరు అందక ఇబ్బందులు పడుతున్న వారు లేకపోలేదు.

పెరుగుతున్న అక్రమ నిర్మాణాలు ...

బల్దియా పరిధిలో పట్టణాలు విస్తరిస్తున్న కొలది చెరువులు కుంటలలో అక్రమ నిర్మాణాలు జరపడం వల్ల అవి కనుమరుగవుతున్నాయి. ప్రభుత్వ భూముల సైతం విడువకుండా అక్రమ నిర్మాణాలు చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలను తొలగించాలని గతంలో అధిక సంఖ్యలో వినతి పత్రాలు వచ్చినప్పటికీ, అందులో కొన్ని తొలగించి టౌన్ ప్లానింగ్ అధికారులు చేతులుదులుపుకున్నారనే విమర్శలు లేకపోలేదు.


విధి నిర్వహణలో అలసత్వం వద్దు : సీపీ



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వ్యక్తిగత భద్రతా సిబ్బం ది తమకు అప్పగించిన విధు ల్లో అలసత్వం వహించొద్దని వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ తెలిపా రు. గురువారం హన్మకొండ లోని పోలీసు కమిషనరేట్‌లో వ్యక్తిగత భద్రతా సిబ్బందికి మూడ్రోజుల శిక్షణా తరగతులను పోలీసు కమిషనర్ ప్రారంభించారు. ఆర్మ్‌డ్ రిజర్వ్ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిక్షణ తరగతుల్లో వ్యక్తిగత భ ద్రతా సిబ్బంది నిర్వహించాల్సిన విధులతోపాటు పిఎస్ఓ భద్రత కల్పి స్తున్న వ్యక్తులను శత్రువుల నుండి ఎలాంటి ప్రాణాపాయం లేకుండా సురక్షితంగా పరిరక్షించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలపై సం బంధిత విభాగం అధికారులు వ్యక్తిగత భద్రతా సిబ్బందికి వివరించారు. ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ మాట్లాడుతూ వ్యక్తిగత భద్రతా సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా వుండి పనిచేయాలన్నారు. శత్రువులకు ఎలాఒంటి అవకాశం కల్పించిన భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. విఐపిల భద్రత కల్పిస్తున్న సమయంలో అనుక్షణం పరిసరాలను పరిశీలించడంతోపాటు వేగంగా అనుమానాస్పద వ్యక్తులను గుర్తించాల్సి వుంటుందన్నారు. భద్రతా సిబ్బంది అన్ని రకాల ఆయుధాలను వినియోగించడంతోపాటు నిష్టాతులై వుండాలని, వీటితోపాటు దేహదారుడ్యంగా మానసికంగా ధృడంగా వుండాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డిసిపలు సురేష్‌కుమార్, రవి, ఎసిపి అనంతయ్య, ఆర్ఐలు స్పర్జర్ రాజ్, శ్రీధర్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

మానవజాతి చరిత్రను మలుపు తిప్పిన మహోన్నతుడు కారల్ మార్క్స్



నవతెలంగాణ-నర్సంపేట

ప్రపంచ మానవజాతి చరిత్ర ను మలుపు తిప్పిన మహో న్నత నేత కారల్‌మార్క్స్ అని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొరబోయిన కుమారస్వామి అన్నా రు. గురువారం పట్టణంలోని సీపీఐ (ఎం) కార్యాలయంలో మార్క్స్ చి త్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కు మారస్వామి మాట్లాడుతూ మనిషి చరిత్రలో అనేక సంఘటనలు, అనేక సంఘర్షణలు, అనేక మంది మనుషులు తమచోటును ఆక్రమించాయ న్నారు. కొందరు మనుషులు వాటికి నాయకత్వం వహించి నడిపిం చారని తెలిపారు. అటువంటి మహోన్నత వ్యక్తులలో కారల్ మార్క్స్ అ గ్రగణ్యుడని కొనియాడారు. అనితర సాధ్యమైన కృషితో మానవజాతిని ఆయన ప్రభావితం చేశాడని, ఆయన మరణించి 131 ఏళ్ళు గడిచినా ఇంకా ప్రభావితం చేస్తూనే వున్నాడన్నారు. ప్రస్తుత దుర్మార్గపు దోపిడీ వ్యవస్థ సమర్థకులు మార్క్సిజం మరణించిందని వాదిస్తున్నా, ఇప్పటికీ ప్రపంచంలోని కోట్లాది కార్మికులు, పీడిత తాడిత వర్గాలు, బడుగు బల హీనవర్గాలు తమ విముక్తికోసం మార్క్సిజం గురించి చర్చిస్తున్నారని తెలిపారు. అనుకూల, వ్యతిరేకంగా ఎలాయినా కావచ్చునీ, లాటిన్ అమె రికా నుండి లండన్ వరకు పోరాడే వారి నుండి పోప్ వరకు ప్రస్తుతం సంక్షోభంలో ఉన్న పెట్టుబడిదారీ విధానానికి పరిష్కారంగా మార్క్స్ రచనలను అధ్యయనం చేస్తున్నారన్నారు. ఇప్పటికీ మార్క్సిజమే సమాజాన్ని ముందునడిపించగలదని చరిత్ర నిరూపిస్తుందని గుర్తు చేశారు. మార్క్స్ ఆశయం సాధనకోసం కృషిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు నమిండ్ల స్వామి, హన్మకొండ శ్రీధర్, గడ్డమీది బాలకష్ణ, కందికొండ రాజు, కలకోటి అనిల్, పస్తం ఎల్లయ్య, కోట నరేష్, రామగిరి రాహుల్, నరసింహారావు పాల్గొన్నారు.

గంగదేవిపల్లిని సందర్శించిన కర్నూలు వాసులు



నవతెలంగాణ-గీసుగొండ

మండలంలోని ఆదర్శ గ్రామం గంగదేవిపల్లిని రాయలసీమ అనంతపురం ట్రస్టు జిల్లా సహకారంతో కర్నూలు జిల్లా తుగ్గలి మండలం 10 గ్రామాల కమ్యూనిటీ డెవలప్మెంట్ లీడర్లు 48 మంది సందర్శించి గ్రామ అభివృద్ధి అధ్యక్షుడు కోసం రాజమౌళిని గ్రామాభివృద్ధికి చేసిన పనులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ శ్రీమతి రామేశ్వరి, రెహనా, ఆర్ఐ డిటి ట్రైనర్లు నరసింహులు, శ్రీనివాసులు, నాగలక్ష్మిఓబులేసు రామాంజనేయులు పాల్గొన్నారు.

కొత్త కమిషనర్‌ను కలిసిన అధికారులు

నవతెలంగాణ-వరంగల్

జీడబ్ల్యుఎంసీ నూతన కమిషనర్‌ను బుధవారం బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఇంజనీరింగ్, శానిటేషన్, రెవిన్యూ టౌన్ ప్లానింగ్, మెప్మా వివిధ విభాగాలకు చెందిన అధికారులు, జేఏసీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

16న జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి : సీపీ

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఈనెల 16న నిర్వహించే జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ యువతను కోరారు. గురువారం ఈ మేరకు పోలీసు కమిషనర్ ఒక ప్రకటన విడుదల చేశారు. వరంగల్ పోలీసు కమిషనరేట్ ఆధ్వర్యంలో టిఎంఐ ఫౌండేషన్ ట్రస్టు సహకారంతో జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 16న హన్మకొండలోని కాకతీయ డిగ్రీ కాలేజీలో ఉదయం 10.00 గంటల నుండి నిర్వహించే ఈ మెగా జాబ్ మేళాలో సుమారు 3 వేలకు పైగా వివిధ ప్రముఖ కంపెనీలలో ఉద్యోగ నియామకాలను చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ జాబ్ మేళాలో యువత పాల్గొనాలన్నారు. కనీసం పదో తరగతి పాసై వుండాలన్నారు. ఇందులో పాల్గొనే యువత ముందుగా bit.ly/jmform సైట్ ద్వారా తమ వ్యక్తిగత వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. పోలీసు కమిషనరేట్ అందచేస్తున్న ఈ సదావకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

సమన్వయంతోనే నగరం అభివృద్ధి

జీడబ్ల్యుఎంసీ కమిషనర్ అశ్విని తానాజీవాకడే

నవతెలంగాణ-వరంగల్

సమన్వయంతో ఉండి నగరాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తామని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు.వరంగల్ మహానగర పలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గురు వారం బల్దియా కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించారు. వివిధ వింగ్ అధికారులు కమిషనర్ కు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ శానిటేషన్ పనులను పటిష్టంగా అమలు చేస్తామన్నారు.

మానవజాతి చరిత్రను మలుపుతిప్పిన కారల్ మార్క్స్ : బొట్ల చక్రపాణి



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

మానవజాతి ఉనికిలోకి వచ్చిన నుండి సమాజం దోపిడీ అసమానతులకు కారణమైన వ్యవస్థను వర్గ పోరాటం ద్వారా మార్చాలని చెప్పిన మహోన్నత వ్యక్తి కారల్ మార్క్స్ అని సిపిఎం జిల్లా కార్య దర్శి బొట్ల చక్రపాణి అన్నారు. గురువారం హనుమకొండ రామ్ నగర్ లోని పార్టీ కార్యాలయంలో కారల్ మార్క్స్ 141 వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా అనేకమంది తత్వవేత్తలు సమాజం గురించి అనేక రకాలుగా చెప్పారన్నారు. కానీ దాన్ని మార్చడం కార్మికుల శ్రమను ఉత్పత్తిలో ఎలా దోపిడీ చే స్తున్నదో తెలియజేసి దోపిడీ రహిత, అసమానతలు లేని సమాజం కోసం వర్గ పోరాటాలు చేయాలని క్యాపిటల్ అనే గ్రంధాన్ని రాసి సమాజానికి అంకితం చేసి పోరాడితే పోయేది లేదు బానిస సంకెళ్ళ తప్ప అని చెప్పిన మహోన్నత వ్యక్తి కారల్‌మార్క్స్ అని ఆయన కొనియాడారు. పెట్టుబడుదారి సమాజం ఉన్నంతకాలం నిరుద్యోగం పేదరికం దారిద్రం, ఆకలి దోపిడీ ఉంటుందని చెప్పారు. అందరూ సమానత్వంగా బతకాలంటే పెట్టుబడి దారి వ్యవస్థను కార్మిక వర్గం కూల్చాలని దా నికి బలమైన నిర్మాణాత్మకమైన కమ్యూనిస్టు పార్టీ ఉంటేనే సాధ్యమైద్దని చెప్పారు.

కారల్ మార్క్స్ స్ఫూర్తితో కార్మిక వర్గం సంఘటితమై పెట్టుబడుదారి వ్యవస్థను కూల్చి కార్మిక వర్గ రాజ్యాన్ని స్థాపించడమే మార్క్స్ కి ఇచ్చే ఘనమైన నివాళ్ళని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సారంపల్లి వాసుదేవ రెడ్డి టి.ఉప్పలయ్య, నాయకులు స్రవంతి, శ్వేత, సుకర్ణ, కావ్య, రమ, శ్రీకాంత్, రాంకీ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన జీడబ్ల్యూఎంసి కమిషనర్



నవతెలంగాణ-సుబేదారి

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గా అశ్విని తానాజీ వాకడే బాధ్యతలు స్వీకరించిన అనంతరం హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ను గురువారం సాయంత్రం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు అందించగా జిడబ్ల్యూఎంసి కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన అశ్విని తానాజీ వాకడేకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఆర్ట్స్ కళాశాలను పర్యవేక్షించిన అధికారుల బృందం



నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలను గురువారం కాకతీయ విశ్వవిద్యాలయం అభివద్ధి అధికారి (డిఓ) ప్రొఫెసర్ వాసుదేవరెడ్డి, ఇంజనీర్ల బృందం కళాశాలను అణువణువు పరిశీలించారు. కళాశాలలో రెండు సంవత్సరాల క్రితం అగ్నికి ఆహుతి అయిన సెమినార్ ఆల్, అదేవిధంగా కళాశాల భవనాన్ని పరిశీలించారు, బిల్డింగ్ స్లాబ్ పెచ్చులు ఊడిపోవడం, వాటర్ లీకేజ్, ఈ సమస్య, భవనాల చుట్టూ ఉన్న చెట్ల వల్ల స్లాబ్ పై ఆకువలం చేరి వర్షపు నీరు బయటకు పోవడం వల్ల లీకేజీలు అవుతున్నట్లు ప్రాథమికగా ఇంజనీర్ల బందం నిర్ధారించారు. ఈ సందర్భంగా కేయూ అభివద్ధి అధికారి మాట్లాడుతూ 100 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర ఉన్న ఇంత పెద్ద కళాశాల భవనం వర్షపు నీటిలీకేజీ వల్ల గోడలు, స్లాబ్ పై పెచ్చులు ఊడిపోతున్నాయని వెంటనే రిపేరింగ్ చేయించుటకు ప్రతిపాదనలు సిద్ధం చేయనున్నట్లు ఆయన అన్నారు. స్లాబ్ పై పడవ నీటిని ఎప్పటికప్పుడు బయటికి పోయే విధంగా అవుట్‌పుట్ పైపులైన్ వేయాలన్నారు. స్లాబ్ లపై పేరుకుపోయిన చెత్తాచెదారం వెంటనే తొలగించాలని స్లాబులకు ఆనుకొని ఉన్న చెట్లను కట్ చేయాలని అన్నారు. డివో వెంట కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జ్యోతి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్ కళాశాల శిథిల భవనాన్ని చూపించి వెంటనే రిపేరింగ్ చేసే విధంగా తగు చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను కోరారు.

ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ ఇంజనీర్ రమణయ్య, భవాని ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిజం సిద్ధాంతాన్ని రూపొందించిన మహనీయుడు కారల్ మార్క్స్ : సీపీఐ



నవతెలంగాణ-హనుమకొండ

పీడిత ప్రజల కోసం కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని రూపొందించిన మహనీయుడు కారల్ మార్క్స్ అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. గురువారం హనుమకొండ బాల సముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో ప్రపంచ మేధావి కారల్ మార్క్స్ 141వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి సీపీఐ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ 'ప్రపంచ కార్మికులారా పోరాడండి.. పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్ల తప్ప' అనే నినాదంతో శ్రామికుల శ్రమకు తగిన ఫలితం ఇవ్వాలని ప్రపంచ కార్మికులను ఏకం చేసిన సిద్ధాంతకర్త కారల్ అన్నారు. కారల్ మార్క్స్ ఆలోచనలు కార్మికుల అభివృద్ధికి దోహదపడటమే కాక ప్రపంచ వ్యాప్తంగా విప్లవాలకు కారణమయ్యాయని అన్నారు. పెట్టుబడిదారుల గుట్టు రట్టు చేసి మిగులు విలువను విశ్వవ్యాప్తం చేసిన మహోన్నతుడు కారల్ మార్క్స్ అన్నారు. ప్రపంచ కార్మికులకు సమస్త పీడిత ప్రజలకు ఆప్తుడైన కామ్రేడ్ కార్ల్ మార్క్స్ కి సీపీఐ విప్లవ జోహార్లు అర్పిస్తున్నదని అన్నారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, నాయకులు సిరబోయిన కర్ణాకర్, జక్కు రాజు గౌడ్, కొట్టెపాక రవి, కండె నర్సయ్య, బాషబోయిన సంతోష్, ఏశబోయిన శ్రీనివాస్, అంబి సాంబయ్య చరణ్ తదితరులు పాల్గొన్నారు.

రవాణా శాఖ డైరీని ఆవిష్కరించిన మంత్రి



నవతెలంగాణ-ఎల్కతుర్తి

ట్రాన్స్‌పోర్ట్ రవాణా శాఖ టెక్నికల్ స్టేట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, నిర్వహించిన డైరీ, క్యాలెండర్ ను బీసీ సంక్షేమ శాఖ మంత్రి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్, మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ప్రెసిడెంట్ రవీందర్ కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, పలువురు డిప్యూటీ ట్రాన్‌పోర్ట్ కమిషనర్‌లు, ఎంవిఐలు, ఏఎంవిఐలు తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు మంత్రికి ఆహ్వానం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ఈనెల 16 నుండి ప్రారంభమయ్యే చిలుపూరు గుట్ట శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని కోరుతూ దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రివర్యులు కొండా సురేఖను హాజరుకావాల్సిందిగా కోరుతూ ఆలయ ఈఓ బాగం లక్ష్మీ ప్రసన్న, ప్రధానార్చకులు శ్రీరంగాచార్యులు, బ్రాహ్మణపల్లి రవీందర్ శర్మ, సముద్రాల కష్ణమాచార్యులు, రవీందర్ శర్మ తదితరులు గురువారం సచివాలయంలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. అర్చకులు వేదమంత్రాల నడుమ స్వామివారి వస్త్రం, అమ్మవారి చీరె, ప్రసాదాలను మంత్రికి అందించారు. బ్రహ్మోత్సవాల పోస్టర్ ను మంత్రిఆవిష్కరించారు.



గ్రామాలను పార్టీలకతీతంగా అభివృద్ధి చేసుకుందాం : మంత్రి పొన్నం



నవతెలంగాణ-ఎల్కతుర్తి

గ్రామాలను పార్టీలకతీతంగా అభివద్ధి చేసుకుందామని రవాణా శాఖ మంత్రి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో పలు అభివద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. వల్లభాపూర్ నుండి దండేపల్లి వరకు రూ.8 కోట్లతో నిర్మిస్తున్న డబుల్ రోడ్డు, రూ.45 లక్షలతో ఓపెన్ జిమ్, రూ.35 లక్షలతో అంతర్గత రోడ్లు, రూ.25 లక్షలతో వంట గదులను , సుమారు రూ.9.07 కోట్ల అభివద్ధి పనులను ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏ పార్టీ వారైనా సరే అభివద్ధి కోసం పలు సూచనలు చేస్తే వాటిని పరిశీలించి తగిన న్యాయం చేసేందుకు కషి చేస్తానన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే, హుస్నాబాద్ నియోజక వర్గాన్ని ముందుండేలా ప్రయత్నిస్తానన్నారు. ప్రధానంగా వేసవిలో త్రాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడకూడదనిదేవాదుల ద్వారా రైతులకు సమద్ధిగా నీరందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు సూచించారు. వచ్చే సంవత్సరానికి కూడా వాటి కి సంబంధించిన పనులను త్వరగా చేపట్టాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇచ్చిన హామీల్లో ఇప్పటికే ఐదు నెరవేర్చమన్నారు. మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల కరెంటు, పదిలక్షల ఆరోగ్య భీమా, 500 కే గ్యాస్ సిలిండర్, 5 లక్షల తో పేదలకు ఇందిరమ్మ ఇల్లు, అమలు చేసామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల స్వప్న, వైస్ ఎంపీపీ తంగడ నాగేష్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కడారి రాజు, తాసిల్దార్ జగత్ సింగ్, ఎంపీడీవో విజయ్ కుమార్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి, సీనియర్ నాయకులు సుగిన సంతాజి, యాదగిరి గౌడ్ తదితరులున్నారు.

ఆరే కార్పొరేషన్ ఏర్పాటుకు వినతి

ఆరెకుల సంక్షేమ సంఘం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కు రాష్ట్ర అధ్యక్షులు శెట్టిపల్లి శివాజీ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని మండల కేంద్రంలో అందజేశారు. ఈ సందర్భంగా శెట్టిపల్లి శివాజీ మాట్లాడుతూ ఆత్మగౌరవంతో జీవించే లాగా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరడంతో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి, తప్పనిసరి అయ్యేలా ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో సంఘం రాష్ట్ర కన్వీనర్ జెండా రాజేష్, సోమిడీ అంజన్నరావు, బలేరావ్ మనోహర్రావు, ఖండేరావు, కోలేదామోదర్, జిల్లా అధ్యక్షులు హిం గే శివాజీ, భాస్కర్, సుకిన్ సుధాకర్‌రావు, అంబిర్ శ్రీనివాస్, సుకినే సంతాజి, బూర్గుల రామారావు, కుడితాడి రాజు, శ్రీకాంత్, హింగే రాజేశ్వరరావు, నగేష్, తదితరులు ఉన్నారు.

దళిత అధికారిని వేధిస్తున్న వ్యక్తిని అరెస్టు చేయాలి

- **దళిత బహుజన విద్యార్థి ఉద్యమ సంఘాలు**



నవతెలంగాణ-హన్మకొండ

దళిత అధికారిని కులం పేరుతో దూషిస్తూ వేధింపులకు గురి చేస్తున్న ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి భాషాబోయిన సంతోష్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని హనుమకొండ జిల్లా దళిత బోధన విద్యార్థి ఉద్యమ సంఘాలు ఏసిపి దేవేందర్ రెడ్డిని కోరారు. ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా కార్యదర్శి భాష బోయిన సంతోష్‌యాదవ్ హనుమకొండ భీమారంలోని ప్రభుత్వ బిసి బాలికల కళాశాల హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రేణిగుంట్ల ప్రియాంకను 20వేలు ఇవ్వాలని డిమాండ్ చేసి డబ్బులు ఇవ్వనందుకు కులం పేరుతో దూషించి మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తూ విధులకు అడ్డుతగులుతున్నందున ఆయన వెంటనే అరెస్టు చేయాలని దళిత బహుజన విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం హనుమకొండ ఏసిపి దేవేందర్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం సంఘాల నాయకులు మాట్లాడుతూ సంతోష్ బీసీ వెల్ఫేర్‌లో పని చేసే కేవలం ఎస్సీ, ఎస్టీ ప్రభుత్వ ఉద్యోగులను టార్గెట్ చేస్తూ వారిని డబ్బులు డిమాండ్ చేస్తూ వారు డబ్బులు ఇవ్వని నేపథ్యంలో వారిపైన ఆర్టీఐలు వేస్తూ వారిని బ్లాక్ మెయిల్ చేస్తూ తిరుగుతుంటాడని ఇలాంటి వాళ్ల వల్ల ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు భయభ్రాంతులకు గురి అవుతున్నారు.

కనుక దయచేసి వెంటనే భాష బోయిన సంతోష్ యాదవ్ ను వెంటనే అరెస్టు చేయాలని, అతని నుండి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు రక్షణ కల్పించాలని సంఘ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఏసిపి ని కలిసిన వారిలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ, టిఎస్ఎఫ్ స్టేట్ ప్రెసిడెంట్ కన్నం సునీల్, ఎంఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ వడ్డేపల్లి మధుమాదిగ , బిఎంఎస్ఏ జిల్లా కన్వీనర్ రెనుకుంట్ల ఠాగూర్, మనితేజ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిపై బలంగా నమ్మేది అధికారులనే : ఎమ్మెల్యే రేవూరి



నవతెలంగాణ-పరకాల

ప్రజా సమస్యల అభివద్ధికై బలంగా నమ్మేది అధికారులనే అని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే రేవూరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు అంకితభావంతో పని చేయాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని , వచ్చే వేసవి దృష్ట్యా గ్రామాల్లో ప్రజలకు త్రాగునీటి సమస్య ఎదురు కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అందుకు అవసరమైన నిధులను రెండు కోట్ల, 14 లక్షల, 80 వేల రూపాయలను కేటాయించడం జరిగిందని అట్టి పనులను సకాలంలో పూర్తి చేసేలా అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని అన్నారు. ఎగ్జిక్యూటివ్, లెజిస్లేటివ్ వ్యవస్థ సక్రమంగా పనిచేసి నప్పుడే ప్రభుత్వం పై మంచి పేరు వస్తుందన్నారు. గ్రామాల్లో స్పెషల్ ఆఫీసర్లు ప్రతిరోజు గ్రామాల్లో ఉండి ప్రజల ఇబ్బందులను తెలుసుకొని పరిష్కార దిశగా ప్రయత్నించాలని విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన ఎంతటి వారినైనా అవసరమైతే శాఖా పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రంగయ్య చెరువును సందర్శించిన ఇంజనీరింగ్ అధికారులు

- **దేవాదుల నీటిని మాదన్నపేటకు విడుదలకు చర్యలు**
- **'నవతెలంగాణ' కథనానికి స్పందన**



నవతెలంగాణ-నల్లబెల్లి

రంగయ్య చెరువును సాగునీటి శాఖ ఇంజనీరింగ్ అధికారుల బందం గురువారం సందర్శించింది. యాసింగి సాగు ? అనే శీర్షికపై నవతెలంగాణ దినపత్రిక కథనంపై సాగునీటి శాఖ అధికారులు స్పందించి రంగయ్య చెరువు నుండి మాదన్నపేట చెరువుకు నీటి విడుదల పరిశీలించారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశ అనుసారం ఎస్ ఈ వెంకటేశ్వరరావు, డి ఈ లు గిరి ప్రసాద్, రవి తదితర కాంగ్రెస్ నాయకులతో కూడిన బందం సందర్శించారు. అనంతరం ఆయకట్టు రైతులతో మాట్లాడారు చెరువు శిఖంలో సాగుచేసిన పంటలను పరిశీలించారు. చెరువులో నీటి సామర్థ్యం తీరుతెన్నులను చూసి దేవాదుల ఎత్తిపోతల ద్వారా విడుదల చేస్తున్న నీరు ఏ మేరకు చేరుతుంది అని పరిశీలించారు. రంగయ్య చెరువులో ప్రస్తుతం 15 అడుగుల నీరు చేరుతుందని మరో రెండు అడుగులు నింపినట్లు అయితే చెరువు శిఖంలో సాగుచేసిన పంటలు ముంపుల బారిన పడుతాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రంగయ్య చెరువు నుండి దేవాదుల నీటిని రెండు తూముల ద్వారా విడుదల చేసి క్రింది భాగంలోని నల్లమాటులోకి నల్లమాటు నుండి వాగు మార్గం ద్వారా మాదన్నపేట చెరువులోకి నీటిని పంపించడానికి చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. మాదన్నపేట చెరువు శిఖం సాగులలో రైతులు మోటార్ల ద్వారా నీటిని మళ్లిస్తున్నట్లు గుర్తించామని అన్నారు. మాదన్నపేట చెరువుకి సాగుచేసిన ఆయకట్టు అంతటికి సాగునీరు అందే వరకు దేవాదుల నీటి విడుదల చేస్తాము అని అధికారులు అన్నారు. ఈ యాసింగి సీజన్లో పాకాల రంగయ్య చెరువు మాదన్నపేట చెరువుల కింద రైతులు సాగుచేసిన యాసంగి పంటలకు సరిపడా నీటిని అందించడానికి నిరంతరం పర్యావేక్షిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ నియోజకవర్గ కన్వీనర్ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ఇంజనీరింగ్ అధికారులతో కలిసి చెరువులను సందర్శించామని రైతులు సాగుచేసిన పంటలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఎండిపోకుండా దేవాదుల ఎత్తిపోతల పథకం ద్వారా చెరువులను నింపాలని సంకల్పించామని ఇంజనీరింగ్ అధికారులు తగు చర్యలు చేపడుతున్నారు అని అన్నారు. ఆయకట్టు రైతులు ఆందోళన పడవద్దని ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుకు మరమ్మతులు షురూ

'నవతెలంగాణ' కథనానికి స్పందన



నవతెలంగాణ-శాయంపేట

నాసిరకంగా పోసిన బీటీ రోడ్డు గతంలో కురిసిన భారీ వర్షాలతో పారిన వరదలకు కొన్నిచోట్ల రోడ్డు కొట్టుకుపోవడంతో తిరిగి గురువారం అధికారుల పర్యవేక్షణలో సంబంధిత కాంట్రాక్టర్ రోడ్డు పనులను చేపట్టారు. 'నరకప్రాయంగా కాట్రపల్లి-ప్రగతి సింగారంరోడ్డు' అనే శీర్షికన కథనం 'నవతెలంగాణ'లో ప్రచురితమైన విషయం విధితమే. ఈ కథనానికి స్పందించిన అధికారులు కొట్టుకుపోయిన బీటీ రోడ్డును పరిశీలించి సంబంధిత కాంట్రాక్టర్ తో తిరిగి పనులు చేయిస్తున్నారు. గురువారం రోడ్డు రోలర్ తో రోడ్డు పనులు చేపట్టారు. అతి త్వరలోనే బీటీ పనులు పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు. ఎట్టకేలకు రోడ్డు పనులు చేపడుతుండడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

ముస్లిం మహిళలకు కుట్టుమిషన్లు అందజేయాలి



నవతెలంగాణ-హన్మకొండ

ముస్లిం మహిళలకు కుట్టుమిషన్లు అందజేయాలని బీఆర్ఎస్ పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు నయీముద్దీన్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గురువారం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ మైనారిటీల అభివద్ధికి ఎంతగానో కృషి చేసిందని అన్నారు. మైనారిటీలకు లోన్లు కుట్టుమిషన్లను సైతం అందజేసిన విషయాన్ని గుర్తు చేశారు. గత ఏడాది నవంబర్ నెలలో ఎన్నికలు రావడంతో కుట్టుమిషన్ల పంపిణీ ఆగిపోయిందని, మైనార్టీ లోన్లు సైతం ఆగిపోయాయని వివరించారు. ముస్లిం మైనారిటీల పట్ల రేవంత్ రెడ్డి సర్కార్ కు చిత్తశుద్ధి ఉంటే కుట్టుమిషన్ల పంపిణీ, రూ లక్షల రుణాలను రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న లబ్దిదారులకు వెంటనే అందజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అఫ్జల్, ఇస్మాయిల్, ఖలీల్, షకీల్, తస్లిమాఖాన్, అబ్దుల్ ఖాన్, తౌసిఫ్ అహ్మద్ తదితరులు ఉన్నారు.

ప్రభలుతున్న మెదడు వ్యాపు వ్యాధి

- **యశోద ఆసుపత్రి వైద్యుల హెచ్చరిక**



నవతెలంగాణ-హన్మకొండ

అంతరించిపోయిందని అనుకుంటున్న మెదడు వాపు వ్యాధి మళ్లీ ప్రబలుతోందని మెదడుకు ఇన్ఫెక్షన్ సోకడం ద్వారా ఈ వ్యాధి మళ్లీ వేగంగా వ్యాప్తి చెందుతుందని యశోద ఆసుపత్రి వైద్యులు హెచ్చరించారు. గురువారం యశోద ఆసుపత్రి వైద్య బృందం వరంగల్ ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వైద్య పరిభాషలో మేనేజో ఎన్ ఫెఫిలిటిస్ అని పిలిచే ఈ జబ్బు సామాన్య భాషలో మెదడువాపు వ్యాధిగా వ్యవహరిస్తుందని ఈ వ్యాధి లక్షణాలు తలనొప్పి మెడ కొయ్యబారడం లేదా జ్వరంవాంతులు రావడం లాంటి లక్షణాలతో వ్యాధి సోకిన వ్యక్తి విచిత్రంగా ప్రవర్తిస్తాడని సకాలంలో సరైన చికిత్స అందించకపోతే ప్రాణాలు పోయే ప్రమాదం ఉందని వైద్యులు చేస్తున్నారు. ఈ వ్యాధి ఎప్పుడైనా ఎక్కడైనా ఏ వయసు వారికైనా రావచ్చని యశోద ఆసుపత్రి ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ జి వరుణ్ రెడ్డి తెలిపారు. ఇటీవల మెదడు వ్యాపు లక్షణాలతో యువకుడు హైదరాబాద్ మలక్పేట యశోద ఆసుపత్రికి వచ్చారని బయట వేరే ఆసుపత్రిలో చికిత్స చేసిన తర్వాత కూడా అతని పరిస్థితుల్లోమార్పు రాకపోవడంతో యశోద ఆసుపత్రికి తీసుకువచ్చారని అతనికి వెంటనే లక్షణాలను గుర్తించి సరైన చికిత్సను అందించడంతో తిరిగి ఆయన కోలుకున్నాడని అతని వివరాలు వెల్లడించారు.

ఇప్పటికైనా ప్రజలు అప్రమత్తంగా ఉండి మెదడువాపు లక్షణాలు ఉన్న వ్యక్తులను యశోద ఆసుపత్రికి తీసుకువస్తే అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని యశోద వైద్య బందం ద్వారా అత్యంత క్లిష్టతరమైన జబ్బులకు కూడా సరియైన చికిత్స జరుగుతుందని యశోద హాస్పిటల్ డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ శ్రీనివాసరెడ్డి, శ్రీనివాస్ చిదురలు తెలిపారు.

కాంగ్రెస్ హామీలను నెరవేరుస్తుంది

- **ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**



నవతెలంగాణ-హనుమకొండచౌరస్తా / ఎన్జీవోస్‌కాలనీ

హన్మకొండ 9వ, 10వ డివిజన్ అమత థియేటర్ లైన్‌లో రూ.45 లక్షల అభివృద్ధి నిధులతో సిసి రోడ్డు, 8 వ డివిజన్‌లో రూ.45 లక్షలతో ఏనుగులగడ్డ నుండి ఇందిరానగర్ వరకు సిసిరోడ్డు నిర్మాణ పనులకు, 57 వ డివిజన్ గాంధీ నగర్ నుండి అశోకకాలనీ వరకు రూ.7 లక్షల నిధులతో సిసి రోడ్డు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అభివృద్ధి కుంటుబడిందన్నారు. వారు కేవలం ప్రచారా ఆర్భాటాలకె తప్ప అభివృద్ధి జరగలేదని అభి వద్ధి అంటేనే కాంగ్రెస్‌పార్టీ అన్నారు. అనంతరం బిఆర్ఎస్ మాజీ కార్పొరేటర్ పుప్పాల ప్రభాకర్ నాయిని రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పోతుల శ్రీమాన్, చీకటి శారదా ఆనంద్, బంక సరళ, సాంబరాజు రాజు కుమార్, బాబాఖాదర్ అలీ, డివిజన్ అధ్యక్షులు ఎస్.కుమార్ యాదవ్, మొహమ్మద్ జాఫర్, తక్కళ్లపల్లి మనోహర్, గాండ్ల స్రవంతి, శ్రీధర్ నాలుబోల్ సతీష్, డాన్‌శ్యామ్, కొండా నాగరాజు, అశోక్, సంసాని వంశీకృష్ణ యాదవ్, 57వ డివిజన్ కార్యక్రమంలో బంక సతీష్ యాదవ్, కార్పొరేటర్ నల్ల స్వరూప సుధాకర్‌రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, బంక సంపత్ యాదవ్, మండల సమ్మయ్య, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ చెందిన తోట వీరయ్య అనారోగ్యంతో మృ తి చెందగా మతదేహం పై పీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించి, బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. ఈ పరామర్శలో రావుల హరీష్ రెడ్డి, పెండ్యాల హరిప్రసాద్, బండి శివకుమార్, రాచకొండ రఘు, ఈదునూరి సాయి కష్ణ, బొమ్మెరబాయిన రమేష్, వడ్డే సూర్యనారాయణ, రామరాపు రాము, ముద్రబోయిన శ్రీకాంత్, దుర్గాల అశోక్ తదితరులు మతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలియజేశారు.

సీఎంను కలిసిన కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



జనగామ నియోజకవర్గ అభివృద్ధి కోసం రూ.35కోట్ల నిధులను కేటాయించిన సీఎం రేవంత్‌రెడ్డిని గురువారం మాజీ ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. నియోజక వర్గంలో స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ జనగామ మున్సిపాలిటీకి రూ.25కోట్లు, చేర్యాల మున్సిపాలిటీకి రూ.10 కోట్లు కేటాయించినందుకు ఆయన ముఖ్యమంత్రికి కతజ్ఞతలు తెలిపారు.

అంగన్‌వాడీ టీచర్‌కు రాష్ట్రస్థాయి పురస్కారం

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్



మండల కేంద్రానికి చెందిన అంగన్ వాడీ టీచర్ రాణికి రెండో సారి రాష్ట్ర స్థాయి పురస్కారం దక్కింది. ఈ మేరకు హైదరాబాద్ నగరంలో ఉమెన్ డెవలప్‌మెంట్ అండ్ చిల్డ్రన్ వెల్ఫేర్ శాఖా అధికారులు వాకా టి కరుణ, ఇతర అధి కారులతో ప్రత్యేక సత్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా శ్రేయోభిలాషులు, గ్రామస్థులు, ప్రజా, పార్టీ ప్రతినిధులు ఆమెకు అభినందనలు తెలిపారు.

కోర్టు కేసులో ఉన్న శిఖం భూమిలో..

రోడ్డు నిర్మించిన అధికారులపై చర్య తీసుకోవాలి

మాజీ ఎమ్మెల్యే సీహెచ్ రాజారెడ్డి

నవతెలంగాణ-జనగామ

కోర్టు కేసులో ఉన్న ప్రభుత్వ శిఖం భూమిలో ప్రభుత్వ నిధులతో రోడ్డు వేసిన అధికారులపై చర్య తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే, సీపీఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ రాజారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం స్థానిక కలెక్టరేట్లో కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసి ఆ భూమికి సంబంధించిన వివరాలను విన్న వించారు.



ఈ సంద`ర్భంగా రాజారెడ్డి మాటా డుతూ లింగాలిఘనపురం మండలం నెల్లుట్ల గ్రామ శివారులోని శిఖం భూమి కేసు కోర్టులో బెంచ్ మీదికి వచ్చి వాదనలు జరుగుతున్న సమయంలో అందులో ప్రభుత్వం నిధులతో రోడ్డు వేయడం సరైందకాదన్నారు. ఈ విషయంలో విచారణ జరిపించి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూమి అని హైకోర్టులో వాదనలు వినపడుతున్న తరుణంలో ఆరు నెలల క్రితం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో రూ.40 లక్షలు వెచ్చించి ఇందులో రోడ్డు వేయడం ఎవరి ప్రయోజన కోసం అని ఆయన ప్రశ్నించారు. ఈ భూముల్లో ఎలాంటి పర్మిషన్లు ఇవ్వకూడదని, నిర్మాణాలు చేపట్టవద్దని, ఉన్న వాటిని కూడా తొలగించాలని జిల్లా పంచాయతీ అధికారి నెల్లుట్ల గ్రామపంచాయతీ కార్యదర్శి, డివిజన్ అధికారులకు లెటర్ రాసినప్పటికీ పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. నిబంధనలకు విరుద్ధంగా వివరిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న, ఆకుల శ్రీనివాస్, సీపీఐ(ఎం) మాజీ జిల్లా కౌన్సిలర్ ఎండీ దస్తగిరి, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగళంపల్లి జనార్ధన్, పట్టణ కార్యదర్శి సొప్పరి సోమయ్య, చిల్లోజు మల్లేశం,గుర్రం మధు, వెంకటాద్రి పాల్గొన్నారు.

పంటలు ఎండుతున్న పట్టించుకోని ప్రభుత్వం

బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు వడ్డెపల్లి ఉపేందర్‌రెడ్డి

నవతెలంగాణ-బచ్చన్నపేట



పంటలు ఎండుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు వడ్డెపల్లి ఉపేందర్‌రెడ్డి అన్నారు. గురు వారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హ యాంలో ప్రతి రైతుకు సాగు నీరు అందించారని, రైతును రాజును చేసింది కేసీఆరేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రైతుబంధు, ఉచిత కరెంటు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. దీనికి ఎమ్మెల్యేను బాధ్యుడిని చేస్తూ పల్లా రాజేశ్వర్‌రెడ్డి బాధ్యత వహించాలని అనడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులపై చిత్తశుద్ధి ఉంటే పంటలు ఎండకుండా ప్రతి ఒకరాకు సాగునీరందించాలని డిమాండ్ చేశారు.

బెస్ట్ పెర్ఫార్మర్‌గా డీడబ్ల్యూఓ జయంతి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



స్త్రీ, శిశుసంక్షేమ శాఖ హైదరాబాద్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా జనగామ జిల్లా నుండి బెస్ట్ పెర్ఫార్మెన్స్‌గా ఎంపిక కాబడిన జిల్లా సంక్షేమ అధికారిని జయంతి ఎంపి కయ్యారు. ఐసీడీఎస్ జన గామ సీడీపీఓ రమాదేవి, ఐసీడీఎస్ స్టేషన్ ఘన పూర్, రఘునాథ్ పల్లి సూపర్వైజర్ సరస్వతి, స్టేషన్ ఘనపూర్ అంగన్వాడీ టీచర్ రాణి ఎంపికయ్యారు. వారందరిని సన్మానించి, మేమొంటోతో సత్కరించారు. త్వరలో రిటైర్డ్ కాబోతున్న జూనియర్ అసిస్టెంట్ చిన్నపరెడ్డి, జనగామ ఐసీడీఎస్ ఏసీడీపీఓ విక్టోరియాకు సన్మానం చేశారు. బోనాల కోలాటం విభాగంలో జిల్లాలోని నెల్లుట్ల గ్రామం నుండి బండి రాములమ్మ లక్ష రూపాయలు, గొరిగే నీల లక్ష రూపాయల బహుమతి గెలుచుకున్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

నవతెలంగాణ-జఫర్‌గడ్

సీఎం రేవంత్‌రెడ్డి ఆర్యవైశ్య కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసినందుకు జఫర్‌గడ్ మండల ఆర్యవైశ్య సంఘం హర్షం వ్యక్తం చేస్తూ గురువారం సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. గురువారం మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం మండల శాఖ అధ్యక్షుడు రేవూరి రమేష్ అధ్య క్షతన సమావేశం నిర్వ హించారు.



ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన వైశ్య సంఘం రాష్ట్ర నాయకులు చిట్టిమళ్ల కష్ణ మూర్తి మాట్లాడుతూ ఆర్యవైశ్యులలో మెజారిటీ స్థాయిలో నిరుపేదలున్నారని, వీరంతా ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు దూరంగా ఉండి దుర్భర జీవితాలను గడుపుతున్నారని అన్నారు. వీరిని ఆదుకునేందుకు ఒక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని గత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా ఫలితం లేకుండా పోయిందని వాపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో చిట్టిమళ్ల కష్ణమూర్తి, రేవూరి రమేష్, బోనగిరి శ్రవణ్‌కుమార్, మణికంఠ, గందె సీతారాములు, అంచూరి యుగంధర్ శ్రీనివాస్, అశోక్, దొడ్డ రమేష్, దాంశెట్టి సొమన్న, దొడ్డ రాజ్ కుమార్ హరి శంకర్, వెంకన్న శ్రీధర్ చందర్ పాల్గొన్నారు.

చౌడారం ఎంపీటీసీ భర్తపై కలెక్టర్‌కు ఫిర్యాదు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జనగామ మండలం చౌడారం గ్రామంలోని దేవాదాయ శాఖ భూమి సర్వే నంబర్ 288లో ఎకరం భూమిని మరిగడి-చౌడారం ఎంపీటీసీ భర్త సలేంద్ర శ్రీనివాస్ 2018లో అక్రమంగా పట్టా చేయించుకున్నాడని ఆరోపిస్తూ చౌడారం గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు ముక్క స్వామి గురువారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. 2018లో ఉన్న అప్పటి రెవెన్యూ అధికారులతో ఎకరం భూమిని తన పేరిట పట్టా చేయించుకోవడమే కాకుండా కాటిక ఐలయ్యకు 35గుంటలు అక్రమంగా పట్టా చేయించారని బహిరంగ చర్చ రావడంతో ఎంక్వైరీ చేయగా నిజమని తేలిందని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. సలేంద్ర శ్రీనివాస్ ఆయన అనుచరులు అక్రమంగా పట్టా చేయించుకున్న భూ విషయంలో విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. అంతకు ముందు ముక్క స్వామి, మాజీ సర్పంచ్ ముక్క రాజయ్య, పెద్దపురం తదితరులు చౌడారం గ్రామపంచాయతీ ఎదుట ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అక్కడి నుండి జనగామలోని కలెక్టరేట్ వరకు పాదయాత్రగా తరలివచ్చారు.

మతోన్మాదుల పాలనలో పెరుగుతున్న అత్యాచారాలు

స్త్రీ పురుష సమానత్వ సాధన కోసం పోరాడాలి

కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్‌బాబు

నవతెలంగాణ-జనగామ

మతోన్మాద బీజేపీ పదేండ్ల పాలనలో మహిళలపై వేధింపులు అత్యాచారాలు గ్యాంగ్ రేప్‌లు గణనీయంగా పెరిగాయని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్‌బాబు అన్నారు. గురువారం జనగామ జిల్లా కేంద్రంలో ప్రజాసంఘాల కార్యాలయంలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు కేవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యురాలు మచ్చ సంధ్య అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా టీ స్కైలాబ్‌బాబు హాజరై మాట్లాడారు.దేశంలో మహిళలకు ఏమాత్రం రక్షణ లేదని, మతోన్మాదులకు రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో మహిళలు తగిన గుణపాఠం చెప్పడం వల్ల వారి హక్కులు కాపాడుకోవచ్చని సూచించారు. పని గంటల తగ్గింపు, ఓటు హక్కు, పని ప్రదేశంలో సౌకర్యాల కల్పన కోసం, పురుషులతో సమానంగా వేతనం కోసం నాడు అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట యోధురాలు క్లారా జేటికిన్ స్ఫూర్తితో మహిళలు ఉద్యమించాలన్నారు. మహిళలను అన్ని మతాలలో ద్వితీయ శ్రేణి పౌరురాలుగా అణిచివేయబడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రపతి ద్రౌపతి ముర్మును నూతన పార్లమెంట్ ప్రారంభోత్సవానికి, అయోధ్య రామాలయం ప్రారంభోత్సవానికి పిలవకుండా అవమానించడం దేశం కళ్లారా చూసిందన్నారు.బీజేపీ పాలిత రాష్ట్రాలలో మహిళలపై 250శాతం హింస పెరిగిందన్నారు. బేటీ బచావో బేటీ పడావో పేరుతో కార్యక్రమాలు ఏర్పాటు చేశామని చెప్పుకునేవారు మహిళలు బాలికలు ఉపయోగించే సేఫ్టీన్ నాప్కిన్లపైన జీఎస్టీ మోత మోగించారని తీవ్రంగా విమర్శించారు. వీర నారీ ఐలమ్మ మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో ఉద్యమించాలని మహిళలకు పిలుపునిచ్చారు. కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల శేఖర్ మాట్లాడుతూ బాలిక చదువు మొత్తం సమాజానికి వెలుగునిస్తుందన్నారు. మహిళా సమాన పనికి సమాన వేతనం ఎందుకు ఇవ్వడం లేదని ఇది వివక్ష కాదా అని ప్రశ్నించారు. అనంతరం కేవీపీఎస్ మహిళా విభాగం జిల్లా నూతన కన్వినింగ్ కమిటీని 11మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కన్వీనర్‌గా పల్లెర్ల లలిత, కొన్వీనర్లుగా ఎండీ హాతీయతో పాటు మరో 8మందిని సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు తూటి దేవదానం, జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం యాదగిరి, పట్టణ కార్యదర్శి బొట్ల శ్రావణ్, మహిళా కమిటీ సభ్యులు టి లావణ్య, నక్క మంజుల, ఇరుగు లక్ష్మి జిల్లా మమత, ఈ యాదమ్మ, కొండ్ర అంజమ్మ, ఆర్ రాజమని, కె పోచమ్మ, ఏ రేణుక తదితరులు పాల్గొన్నారు.



తొలగించిన ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలి



విద్యుత్ సబ్ స్టేషన్ ఆపరేటర్లను శాశ్వత ఉద్యోగులుగా నియమించాలి

మంత్రి దయాకర్‌రావుది మోసపూరిత వైఖరి

సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు

నవతెలంగాణ పాలకుర్తి రూరల్

పాలకుర్తి నుండి ప్రాతినిధ్యం వహించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మోసం వలన ఉద్యోగాలు కోల్పోయిన విద్యుత్ సబ్ స్టేషన్ ఆపరేటర్లను తిరిగి విధుల్లోకి తీసుకుని పర్మినెంట్ ఉద్యోగాలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక ఐలమ్మ భవనంలో ఏర్పాటు చేసిన సీఐటీయూ సమావేశంలో ఉద్యోగాలు కోల్పోయిన ఆపరేటర్లతో కలిసి ఆయన మాట్లాడుతూ నియోజవర్గంలోని దేవరుప్పుల మండలం కడవెండి, కొడకండ్ల మండలం ఏడునూతల, తొర్రూరు మండలం చర్లపాలెం పెద్ద వంగర మండలం బొమ్మకల్లు గ్రామాలలో సబ్ స్టేషన్ల నిర్మాణం కోసం పదేండ్ల క్రితం ప్రభుత్వం రైతుల వద్ద వ్యవసాయ భూములను తీసుకుంది. సబ్‌స్టేషన్‌ల నిర్మాణాలు కూడా పూర్తి చేశారు. అయితే నిర్మాణం అయిన తర్వాత కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని నాడు మంత్రిగా ఉన్న దయాకర్‌రావు హామీ ఇచ్చారు. ఆయన చుట్టూ ప్రదక్షిణ చేసిన చాలా నెలల తర్వాత అసెంబ్లీ ఎన్నికల ముందు సెప్టెంబర్‌లో కుటుంబంలో ఒకరి చొప్పున విద్యుత్ సబ్‌స్టేషన్ ఆపరేటర్స్‌గా ఆర్డర్ కాపీలు ఇప్పించారు. కాపీలు తీసుకొని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఆరు మాసాలు విధులు నిర్వహించి వేతనాలు సైతం తీసుకున్నారు. అయితే కడవెండికి చెందిన పైండ్ల వెంకటరమణ, ఏడనూతలకు చెందిన ముక్కాల యాకన్న, చర్లపాలెంకు చెందిన జినుగు అమృతారెడ్డి, బొమ్మకల్‌కు చెందిన బి రామ్మూర్తిలను ఉద్యోగం నుంచి 7వ తొలగించారు. ఆరు నెలల వరకే ఏ ప్రాతిపాదికన వీరికి ఉద్యోగాలు ఇచ్చారని ఇంతకంటే మోసపూరిత చర్య మరొకటి ఉంటుందా అని మండిపడ్డారు. రైతుల వద్ద భూమి తీసుకొని నష్టపరిహారం ఇవ్వకుండా ఉద్యోగం ఇస్తామని చెప్పి మోసం చేయడం దయాకర్‌రావుకు సబబేనా అని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి ఎర్రబెల్లి దయాకర్‌రావు పూర్తి బాధ్యత వహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత నియోజవర్గ ఎమ్మెల్యే,ఉమ్మడి వరంగల్ జిల్లా మంత్రులతో పాటు సీఎం దృష్టికి సమస్యను తీసుకెళ్తామని తెలిపారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న, జిల్లా కమిటీ సభ్యులు బత్తిని వెంకన్న, బాధిత సబ్ స్టేషన్ ఆపరేటర్లు వెంకటరమణ, యాకన్న, అమతా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అధికారులు సమర్థవంతంగా విధులు నిర్వహించాలి

జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషాషేక్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

రానున్న పార్లమెంట్ ఎన్నికలలో సెక్టోరియల్ అధికారులు విధులను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషాషేక్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో రాబోయే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పోలీసు, రెవెన్యూ, ఎక్సైజ్, ఎన్నికల విభాగాల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి అవాంచనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికల నిర్వహణను పకడ్బందీ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రూట్‌మ్యాప్‌లను ఏర్పాటు చేసుకోవాలని, విధులపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సెక్టోరల్ అధికారుల పరిధిలో ఉన్న పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేయాలని, ఎన్నికల నిబంధనల మేరకు వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని అన్నారు. వనరలబుల్, క్రిటికల్ (సమస్యాత్మకమైన ప్రాంతాలు)లను ముందుగా గుర్తించి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సోషల్ మీడియాలలో అసత్య ప్రచారాలు, తప్పుడు సమాచారం ఇవ్వకుండా జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద, ఈవీఎంల తరలింపులలో ఆర్మ్‌డ్ ఫోర్స్ తదితర పోలీసు విభాగాల సిబ్బంది సహకారం తీసుకోవాలన్నారు. ప్రతీ ఉద్యోగి మోడల్ ఆఫ్ కండక్ట్ కిందకు వస్తారని, అందుకు అనుగుణంగా ఎన్నికల సంఘం సూచనలు, ఆదేశాల మేరకు అందరూ విధులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. నోటిఫికేషన్ వెలువడినప్పడి నుండి ఫలితాలు ప్రకటించే వరకు ప్రతి పనిలోనూ సెక్టోరియల్ అధికారుల పాత్ర ప్రధానమైనదిగా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్, డిసిపీ సీతారాం, జనగామ, స్టేషన్ ఘన్ పూర్ ఆర్డీఓలు కొమరయ్య, వెంకన్న, జిల్లా సెక్టోరల్ అధికారులు, ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఇసుక ట్రాక్టర్లకు జీపీఎస్ ఏర్పాటు చేయాలి

ఇసుక ట్రాక్టర్లకు జీపీఎస్ ఏర్పాటు చేయాలని, దీంతో ఇసుక అక్రమ రవాణాను అరికట్టవచ్చునని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికారులను ఆదేశించారు. గురువారం చెన్నూరు రిజర్వాయర్‌కు కావాల్సిన ఇసుక మంజూరీ కోసం జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో పాల్గొని సంబంధిత అధికారులతో పనులను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణా అరికట్టేందుకు జీపీఎస్ వినియోగించాలన్నారు. దేవరుప్పుల మండలం రంభోజిగూడెం వద్ద రిజర్వాయర్ నిర్మాణ పనులకు ఇసుక కేటాయింపులకు గాను చర్యలు తీసుకోవాలని మైనింగ్ అధికారులను ఆదేశించారు. ఇసుక అక్రమ రవాణా అరికట్టేందుకు తనిఖీలు చేపట్టాలన్నారు. అవసరమైతే పెనాల్టీలు విధించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్‌సింగ్, ఏడి మైన్స్ జగన్మోహన్‌రెడ్డి, గ్రౌండ్ వాటర్ అధికారి శ్రీనివాసరావు, ఇరిగేషన్ ఈఈ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న ఆదరణ

కాంగ్రెస్ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి సింగపురం ఇందిర

నవతెలంగాణ-రఘునాథపల్లి



సీఎం కేసీఆర్ రేవంత్‌రెడ్డి సమక్షంలో చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని, గ్రామీణ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీకి ఆదరణ పెరిగిందనికాంగ్రెస్ పార్టీ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి సింగపురం ఇందిర అన్నారు. గురువారం మండలంలోని కంచనపల్లిలో బీఆర్ఎస్ నుంచి ఎంపీటీసీ కేమిడి రమ్యరాజు కాంగ్రెస్ పార్టీలో చేరగా ఇందిర వారికి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సుస్థిరత పాలన కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని, ఇచ్చిన మాట నెరవేర్చే సత్తా కాంగ్రెస్‌కే ఉందన్నారు. ఆరు గ్యారెంటీలో ఇప్పటికే ఐదు అమలయ్యాయని,త్వరలో మరిన్ని కార్యక్రమాలు చేపట్టేందుకు సీఎం రేవంత్‌రెడ్డి సిద్ధంగా ఉన్నారని ఆమె వివరించారు. త్వరలో జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం కోసం ప్రతి ఒక్కరు సైనికులుగా పని చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కురుమ సంఘం నాయకులు ఆమెను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ లింగాల జగదీష్‌చంద్రారెడ్డి, ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేందర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోళ్ల రవిగౌడ్, నీలం యువరాజు, విజయ్‌మేరీ, వల్లాల పురుషోత్తం, సోమాజీ, ఈశ్వరయ్య, పత్యి, రాజ్‌కుమార్, కొమురవెల్లి, తదితరులు పాల్గొన్నారు.

జఫర్‌గడ్ : మండలంలోని రేగడితండా గ్రామపంచాయతీ పరిధిలోని టీబీ గ్రామానికి చెందిన బీఆర్ఎస్‌కు చెందిన మాజీ ఉప సర్పంచ్ లాకావత్ దేవేందర్ తన అనుచరులతో కలిసి గురువారం కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ సింగపురం ఇంద్ర ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ బిక్షపతి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంచాల ఎల్లయ్య గిరిజన నాయకులు భీమస్ నాయక్, సురేందర్, యాకూబ్ పాల్గొన్నారు.



ఎండిన పంటలకు పరిహారం చెల్లించాలి

రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆది సాయన్న

నవతెలంగాణ-లింగాలఘనపురం

సాగు నీరందక ఎండిపోయిన పంటలకు ప్రభుత్వం ఎకరాకు రూ.40వేల నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆది సాయన్న డిమాండ్ చేశారు. రైతు సంఘం అధ్వర్యంలో గురువారం మండలంలో కళ్లెం మాణిక్యపురం, మంథొని గూడెంలో ఎండిపోయిన పంటలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ ఆరుగాలం కష్టపడిన రైతుకు పంట ఎండిపోవడంతో తీరని వేదన మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సొప్పరి సోమయ్య గుర్రం మధు, ఉదారి వెంకటాద్రి, రోశయ్య పాల్గొన్నారు.



రాజకీయాల్లో జనసేన ఓ మైలురాయి

- జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి గాదె పథ్వి

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

రాజకీయాల్లో జనసేనపార్టీ ఓ మైలురాయని జనసేనపార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గాదె పథ్వి అన్నారు. ఆ పార్టీ 11వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా నియోజకవర్గ కేంద్రంలోని జనసేన పార్టీ కార్యాలయం వద్ద పార్టీ శ్రేణులతో కలిసి పార్టీ జండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాజకీయ వ్యవస్థలో నూతన శఖానికి తమ పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ తెర లేపారని పేర్కొన్నారు. రాజకీయ మార్పు అనే నినాదంతో సామాన్య యువతకు పెద్దపీఠ వేస్తూ కొత్త తరం నాయకత్వ బీజం వేస్తున్నారని అన్నారు. ప్రజా సమస్యలకే పోరాడుతూ అధినేత ఆశయ సాధనకై సైనికుడిలా పని చేస్తున్నని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మహమ్మద్ రజాక్, వినయ్, మునిగల పవన్, అక్కనపల్లి సాయి, ప్రశాంత్, బర్ల శివ, ప్రశాంత్‌రెడ్డి, తదుతరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన గ్రామపంచాయితీ సిబ్బంది, కారోబార్ కుమార్ తల్లి మారబోయిన లచ్చమ్మ (83) అనారోగ్యంతో మృతి చెందింది. గురువారం ఎంపీటీసీ బెల్లపు వెంకటస్వామి, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో రాజిరెడ్డి, వెంకన్న, నర్సన్న పాల్గొన్నారు.



సుధాకర్‌రావు మృతి పట్ల సంతాపం

నవతెలంగాణ-కొడకండ్ల

పాత చెన్నూర్ కొత్త పాలకుర్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ నెమరుగముల సుధాకర్‌రావు మృతి పట్ల పార్టీలకు అతీతంగా నాయకులు, కార్యకర్తలు గురువారం బస్టాండ్ చౌరస్తా వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలో అన్ని పార్టీల నాయకులకు కార్యకర్తలకు సుధాకర్‌రావు గురువుగా రాజకీయ విద్య నేర్పారని, ఆయన మతిని జీవించుకోలేకపోతున్నామని ఆవేదన వెలిబుచ్చారు. కార్యక్రమంలో అన్ని రంగాల వర్గాలకు చెందిన రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



గురుకులంలో వైద్యాధికారి ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-కొడకండ్ల

వేసవి కాలాన్ని దష్టిలో ఉంచుకొని మండల కేంద్రంలోని టీఎస్ రెసిడెన్షియల్ స్కూల్‌ను గురువారం వైద్యాధికారి డాక్టర్ హరికష్ణ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు ఉచిత పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ వాంతులు, విరోచనాలు అనిపించినప్పుడు వెంటనే ప్రభుత్వ వైద్యశాలను సందర్శించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

నవతెలంగాణ-తరిగొప్పుల

గర్భిణులు, బాలింతులు పోషకాలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని అంగన్వాడి టీచర్ వినోద సూచించారు. మండలంలోని అంకుశాపురం రెండో అంగన్వాడి సెంటర్లో పోషణ మాసం సందర్భంగా గురువారం గర్భిణులకు, బాలింతలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారంపై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో బాలింతలు, గర్భిణులు, సీపీ సువర్ణ, లక్ష్మి పాల్గొన్నారు.

శ్మశానవాటిక అభివృద్ధి పనులు ప్రారంభం



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణంలోని 22వ వార్డు కంకర బోర్డులోని హిందూ స్మశానవాటికలో 14వ ఆర్థిక సంఘం నిధులు రూ.49 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను గురువారం ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నోముల రవీందర్,ఉపేందర్, కౌన్సిలర్ అజయ్ సారథి, వివిధ పార్టీల నాయకులు బి విజయ్‌సారధి, అంజయ్య, చైల్డ్ వెల్ఫేర్ చైర్పర్సన్ నాగవాణి, కౌన్సిలర్లు సలీం, పోతురాజు రాజు లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మాధవపెద్ది వెంకట్‌రెడ్డి, అనుమాల వెంకటేశ్వర్లు, డాక్టర్ జగన్మోహన్‌రావు, డాక్టర్ అర్జున్‌రెడ్డి, డాక్టర్ కె చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

తొర్రూర్ ఆర్డీవో నరసింహారావు



నవతెలంగాణ-మరిపెడ

పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని తొర్రూర్ ఆర్డీవో నరసింహారావు, డీఎస్పీ సురేష్ అధికారులను ఆదేశించారు. గురువారం మరిపెడ తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ, పోలీస్ శాఖలు సంయుక్తంగా నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా తొర్రూర్ ఆర్డీవో నరసింహారావు, డీఎస్పీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డోర్నకల్ నియోజకవర్గంలో సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి వాటి పట్ల జాగ్రత్తగా ఉండాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.కార్యక్రమంలో తహసీల్దార్ డి సైదులు, సీఐ బి హతీరాం, ఎస్సై తెహరా బాబా తదితరులు పాల్గొన్నారు.



టెన్త్ ఫలితాల్లో మెరుగైన ఫలితాలు సాధించాలి

డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచందర్‌నాయక్

నవతెలంగాణ-మరిపెడ

పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు మెరుగైన ఫలితాలను సాధించాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ అన్నారు. గురువారం సీతారాంపురం, రాంపురం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో వేర్వేరుగా విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థి భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్ణయించ బడుతుందని, నేటి బాలలే రేపటి తరానికి భావిభారత పౌరులని అన్నారు. పేద విద్యార్థులకు కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సౌకర్యాలు అందించనుందని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడానికి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్, పెండ్లి శ్రీనివాస్‌రెడ్డి, ఆయా పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బందం విద్యార్థులు పాల్గొన్నారు.

దడువాయి సంఘం అధ్యక్షుడిగా మంగీలాల్

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీలో గురువారం దడువాయిల సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అంగోతు మంగీలాల్, ఉపాధ్యక్షులుగా కొడారి నాగేంద్రబాబు, ప్రధాన కార్యదర్శిగా సింగిరెడ్డి కష్ణ, సహాయ కార్యదర్శిగా బట్టు సుధాకర్, కోశాధికారిగా బేతి రాజు సహాయ కోశాధికారిగా సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు యం. అరుణ్ కుమార్, యస్. హరీశ్ ,కే.మధుకర్, కే.రమేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



ఎస్సైకి పీస్ కమిటీ సన్మానం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం పోలీస్ స్టేషన్ లోయస్.ఐ. వంశీధర్ ఆధ్వర్యంలో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కేసముద్రం మండల పరిధిలోని అన్ని మతాల ప్రతినిధులను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎస్సై వంశీధర్ మాట్లాడుతూ అన్ని మతాల ప్రజలు మత సామరస్యంతో ఉండాలని, సమాజ హితం కోసం ప్రతీ ఒక్కరూ కషి చేయాలన్నారు. అనంతరం ఎస్సై తేనీటి విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన మత పెద్దలు వంశీధర్‌ను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా పాస్టర్స్ అండ్ లే లీడర్స్ ఫెలోషిప్ జిల్లా అధ్యక్షులు పిల్లి కుమారస్వామి, యం.డి.పి.ఎల్.ఎఫ్ మహబూబాబాద్ డివిజన్ అధ్యక్షుడు ఎలుక ప్రభుజీవన్, కేసముద్రం మండల్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు అప్పాల పేతురు, ముస్లీం మత పెద్దలు మహ్మద్ అలీ, వోలం శ్రీను,పొదిల్ల నరసింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాలడుగు భాస్కర్‌కు అభినందనలు

నవతెలంగాణ-గార్ల



రెండ్రోజుల క్రితం మేడ్చల్ జిల్లాలో కె వి ఆర్ బైస్ లైన్ రిసోర్స్ ఎంప్లాయిస్ యూనియన్ వెరిఫికేషన్ ఎన్నికలలో ఘన విజయం సాధించిన సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ కు సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో అభినందనలు తెలిపారు. మండల కేంద్రంలోని ఇందిరా నగర్ కాలనీ కి చెందిన పాలడుగు భాస్కర్ కార్మిక ఉద్యమం లో పని చేస్తూ ఈ ఎన్నికలలో ఘన విజయం సాధించడం పట్ల సిపిఎం అనుబంధ ప్రజా సంఘాలు,సిఐటియు అనుబంధ కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు అభినందనలు తెలిపారు.



రామాలయం నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామచంద్రస్వామి ఆలయ నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ నూతన అధ్యక్షులుగా డాక్టర్ కష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి కొల్లా వెంకటేశ్వరావులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులను గ్రామస్థులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.

బీఆర్ఎస్‌కు డిపాజిట్ రాకుండా చేస్తాం

బీజేపీ రాష్ట్ర నేత గాదె రాంబాబు

నవతెలంగాణ-మరిపెడ

మహబూబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థిగా సరైనోడు సీతారాంనాయక్ అని బీఆర్ఎస్‌కు డిపాజిట్ రాకుండా చేస్తామని ఆ పార్టీ రాష్ట్ర నేత గాదె రాంబాబు అన్నారు. గురువారం పట్టణంలోని స్థానిక ఆర్అండ్ బి గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాని మోడీ తీసుకున్న నిర్ణయాలు దేశ ప్రగతిని నడిపిస్తున్నాయన్నారు. త్వరలో వస్తున్న పార్లమెంటు ఎన్నికలలో ప్రజలు బీజేపీ అభ్యర్థులను బలపరచాలని ఆయన కోరారు. అతి త్వరలో ఎంపీ అభ్యర్థి సీతారాం నాయక్ డోర్నకల్ నియోజకవర్గం సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు బింగి రమేష్ యాదవ్, జిల్లా నాయకులు గంగాధర్, హుస్సేన్, ఏకన్నా ఉన్నారు.

డాక్టర్ సుధాకర్‌రావుకు కన్నీటి వీడ్కోలు

పలువురు ప్రజాప్రతినిధుల సంతాపం

అంతిమయాత్రకు భారీగా తరలివచ్చిన అభిమానులు

నవతెలంగాణ-పెద్దవంగర

నిస్వార్థ రాజకీయాలకు నిలువెత్తు నిదర్శనం జననేత మాజీ ఎమ్మెల్యే డాక్టర్ నెమరుగొమ్ముల సుధాకర్‌రావు (74) అంత్యక్రియలు గురువారం మహబూబాబాద్ జిల్లా, పెద్దవంగర మండలం, వడ్డెకొత్తపల్లి గ్రామంలో ముగిసాయి. గత కొన్ని రోజులుగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఆయన హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో బుధవారం కన్నుమూశారు. సుధాకర్‌రావు పార్థివ దేహాన్ని ముందుగా ప్రజల సందర్శనార్థం తన స్వగ్రామం వడ్డెకొత్తపల్లిలోని ఆయన నివాసంలో ఉంచారు. ప్రభుత్వ చీఫ్‌విప్ జాటోత్ రామచంద్రునాయక్, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, మహబూబాబాద్ ఎంపీ మలోత్ కవిత, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, మాజీ ఎర్రబెల్లి దయాకర్‌రావుతో పాటు, ప్రముఖులు సుధాకర్‌రావు పార్థివదేహం వద్ద నివాళులర్పించి, ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. సాయంత్రం 4గంటలకు సుధాకర్‌రావు అంతిమయాత్ర మొదలైంది. గ్రామంలోని ప్రధాన వీధుల మీదుగా అంతిమయాత్ర కొనసాగింది. ఆయన వ్యవసాయక్షేత్రంలో కుటుంబ సభ్యులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు, కార్యకర్తలు కన్నీటి వీడ్కోలు పలుకుతూ జననేత కు ఘనంగా నివాళులు అర్పించారు. కుమారుడు నెమరుగొమ్ముల వెంకటఅనంత రావు (సంజయ్) అంత్యక్రియలు నిర్వహించారు. కాగా అభిమాన నాయకుడు అకాల మరణం చెందడం పట్ల ప్రజలు కన్నీరు మున్నీరుగా విలపించారు. దీంతో వడ్డెకొత్తపల్లి శోకసంద్రంలో మునిగిపోయింది. అంత్యక్రియల్లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొని పాడె మోశారు. సుధాకర్‌రావు సోదరుడు ప్రవీణ్‌రావుతో కలిసి అంతిమయాత్ర ముగిసేవరకు అన్ని తానై ముందుండి నడిపించారు.



ప్రజల మనిషి డాక్టర్ సాబ్ : ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

ప్రజల మనిషిగా డాక్టర్ నెమరుగొమ్ముల సుధాకర్‌రావు రాష్ట్ర ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. ఆయన పార్థివదేహాన్ని సందర్శించి, సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. వత్తి వైద్య రంగం అయినప్పటికీ ప్రవత్తి రాజకీయాల్లో విశిష్ట సేవలందించారని కొనియాడారు. సంతాపం తెలిపిన వారిలో మాజీ ఎమ్మెల్యేలు రెడ్యానాయక్, పెద్ది సుదర్శన్‌రెడ్డి, శంకర్‌నాయక్, శ్రీరాం భద్రయ్య, ధర్మారావు, రాజేశ్వర్‌రావు, మాజీ అసెంబ్లీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి, మాజీ ఎంపీలు బోడకుంట్ల వెంకటేశ్వర్లు, బోయినపల్లి వినోద్, మాజీ జెడ్పీ చైర్మన్ సాంబరి సమ్మారావు, తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వద్దిరాజు రాంచందర్‌రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, ఎంపీపీ ఈదురు రాజేశ్వరి ఐలయ్య, జెడ్పీటీసీ శ్రీరామ్ జ్యోతిర్మయి సుధీర్, ముత్తినేని సోమేశ్వర్‌రావు, జాటోత్ నెహ్రూ నాయక్, పెదగాని సోమయ్య ముత్తినేని శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని ఎన్ఆర్ఈజీఎస్ పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య శంకుస్థాపన చేశారు. మండలంలోని ఇసుకమెది గ్రామ పంచాయతీలో సీసీ రోడ్లు, మిర్యాలపెంట, వెంకటాపురంలోని టేకులగూడెం, కొత్తూరు, రామచంద్రపురంలలో పలు అభివద్ధి కార్యక్రమాల్లో భాగంగా సీసీ రోడ్లు శంకుస్థాపన చేశారు. కంబాలపల్లి గ్రామ పంచాయతీలో ఇటీవల మరణించిన పగిడిపల్లి సీతమ్మ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్, మిర్యాలపెంట ఎంపీటీసీ సనప సోమేశ్, మండల పార్టీ అధ్యక్షులు కంబాల ముసలయ్య, మండల నాయకులు బత్తిని రామమూర్తి గౌడ్, రాసమల్ల నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పోలెబోయిన వెంకటేశ్వర్లు, వెంకట్రాంపురం మాజీ సర్పంచ్లు బానోత్ నీలమ్మ రాము నాయక్, పూసం మనీ రమేష్, వట్టం లక్ష్మణరావు, కారం భాస్కర్, చింత సుభద్ర ప్రసాద్, గలిగి వెంకన్న, మాజీ ఎంపీటీసీ గోపాల్ నాయక్, జిల్లా సహాయ కార్యదర్శి ములుకూరి వీరారెడ్డి, తమ్మిశెట్టి వెంకటపతి, టౌన్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి, బొగ్గారపు నాగేశ్వరరావు, భూక్య రవినాయక్, పంతులు నాయక్, పర్షిక రాజు, తోట్టి అశోక్, మోహన్ రావు, రవి, లింగయ్య, అభిరాం నాయక్, హరీష్, పాయం రమేష్, డాక్టర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

తొర్రూర్‌లో కారల్‌మార్క్స్ 141వ వర్ధంతి

నవతెలంగాణ-తొర్రూరు

ప్రపంచ దేశాలలో శ్రమ చేసే వర్గం ప్రయోజనాలను కాపాడటానికి కమ్యూనిజం అనే సిద్ధాంతాన్ని తెచ్చిన మహనీయుడు మార్క్స్ అని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంద జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. గురువారం తొర్రూరులోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కారల్ మార్క్స్ 141 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రెక్కలు ముక్కలు చేసుకొని చెమటలు చిందించే శ్రామికవర్గం కోట్లలలో ఉందని అన్నారు. వారి శ్రమ శక్తికి తగ్గట్టుగా ఆదాయాలు పెరగటం లేదని, దీన్ని కర్మ సిద్ధాంతం కాకుండా శ్రమ దోపిడీ అని మార్క్స్ నిరూపించాడని అన్నారు. అయన పెట్టుబడి గ్రంథం రచన ద్వారా కష్టజీవుల శ్రమను ఎవరెవరు ఏ ఏ రూపాలలో దోచుకుంటారో విడమర్చి చెప్పిన మహా గ్రంథం అని అన్నారు. భారతదేశంలో మోడీ సర్కార్ అమలు చేస్తున్న ఆర్థిక విధానాలు అంబానీ,ఆదానీ లాంటి పది కార్పోరేట్ సంస్థలకు ఆదాయాన్ని రెట్టింపు చేస్తూ దేశంలో 80 కోట్ల మంది పేదలకు ఉచిత బియ్యాన్ని పంపిణీ చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంద) తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచారం ఎక్కువ పని తక్కువగా ఉందని రైతు రుణమాఫీని ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు.కార్యక్రమంలో మాస్ లైన్ ప్రజాపంద తొర్రూరు సంయుక్త మండలాల కార్యదర్శి చింత నవీన్, లక్ష్మయ్య, రాములు,వెంకన్న బాలు, మహేష్,యాకయ్య సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



గార్ల : అనేక శతాబ్దాలుగా శ్రమ దోపిడీ కి గురౌతున్న కార్మిక వర్గానికి అండగా నిలిచి దోపిడీ పీడన లేన సమాజంకై తన జీవితాన్ని ధారపోసి మానవ జాతి చరిత్రను మలుపు తిప్పిన మహోన్నత మానవుడు కారల్ మార్క్స్ అని సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ అన్నారు.జర్మన్ శాస్త్ర వేత్త,ఆర్థిక, సామాజిక శాస్త్రవేత్త,సోషలిస్ట్ విప్లవ కారుడు కారల్ మార్క్స్ వర్ధంతి ని స్థానిక మంగపతిరావు భవనం లో సిపిఎం అధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కారల్ మార్క్స్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.కార్యక్రమంలో కార్మికులు ప్రవీణ్‌కుమార్, భిక్షం, అంజయ్య, కోటయ్య, సాయి, శ్రీను, శ్యామ్, రాము, ఎల్లయ్య, రాజేష్, సంపత్, సర్వేష్, రామకష్ణ, మల్లేశ్, నవీన్, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

పసుపు సాగులో ఆధునిక పద్ధతులు పాటించాలి



పసుపు పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త మహేందర్

నవతెలంగాణ-కేసముద్రం

పసుపు సాగులో ఆధునిక పద్ధతులు పాటిస్తే అధిక లాభాలు చేకూరుతాయని ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ చైర్మన్ జైపాల్‌రెడ్డి అన్నారు. గురువారం పసుపు పరిశోధన కేంద్రం కమ్మరిపల్లి నిజామాబాద్ వారు హెచ్ ఆర్ ఎస్ /కెవికెమల్యాల వారి సహకారంతో స్థానిక రైతు వేదిక భవనంలో పసుపు సాగు ఆధునిక పద్ధతులు విలువ జోడింపు అంశం మీద రైతుకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పసుపు పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త మహేందర్ పసుపు ఆధునిక పద్ధతిలో ఎలా సాగు చేసుకోవాలో వివరించారు. పసుపు పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త శ్రీనివాస్ పసుపు కొత్త యాజమాన్య పద్ధతుల గురించి వివరించి జెవిఆర్ హెచ్‌ఆర్ఎస్ మల్యాల శాస్త్రవేత్త భాస్కర్ పసుపు పంటలో ఆధునిక సాగు పద్ధతుల గురించి వివరించారు.మహబుబబాద్ ఉద్యావన జిల్లా అధికారి మరియన్న మాట్లాడుతూ వచ్చే సబ్సిడీల గురించ పామాయిల్ తోటలలో అంతర్ పంటల గురించి , డ్రిప్ ఇరిగేషన్ గురించి పామాయిల్ తోటలు వేయడం వల్ల లాభాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కెసముద్రం ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ చైర్మన్ జైపాల్ రెడ్డి, బొబ్బాల యాకుబ్ రెడ్డి, పొదిల నరసింహారెడ్డి, ఆకుల సుధాకర్, మెట్టు రవీందర్ రెడ్డి, శ్రీకాంత్,గండి శ్రీనివాస్ , కుమారస్వామి, లక్కాకుల సత్యనారాయణ, తోట నాగయ్య , రాజశేఖర్ కే చంద్రం ప్రొడ్యూసర్ కంపెనీ సీఈవో సంతోష్ వివిధ గ్రామాల రైతుల తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే ఆర్యవైశ్యుల అభివృద్ధి

నవతెలంగాణ-ఇనుగుర్తి

తెలంగాణ రాష్ట్రంలో సబ్బండ వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఇనుగుర్తి గ్రామ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వేముల రాములు కేసముద్రం మండల ప్రధాన కార్యదర్శి కురెళ్ళి సతీష్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆర్య వైశ్య కార్పొరేషన్‌ను ఏర్పాటు చేస్తూ మంత్రిమండలిలో నిర్ణయం తీసుకోవడంతో గురువారం ఇనుగుర్తి గ్రామ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వేముల రాములు కేసముద్రం మండల ప్రధాన కార్యదర్శి కురెళ్లి సతీష్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్‌ల చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం కేసముద్రం మండల ప్రధాన కార్యదర్శి కురెళ్లి సతీష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతో హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు నాల్లం రఘువీర్, కార్యదర్శి కోక్కల్లా విజయ్, కోశాధికారి పబ్బా ఉమేష్, వనజపల్లి శ్రీధర్ ,వేముల శ్రీరాములు, మాశెట్టి కష్ణమూర్తి, నాలం చంద్రుడు, కోక్కల్ల ప్రభాకర్, వడియాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



ప్రతి విద్యార్థి ఇష్టంతో కష్టపడి చదవాలి

మానవ హక్కుల సంఘం అధ్యక్షుడు మహేష్

నవతెలంగాణ-ఇనుగుర్తి

ప్రతి విద్యార్థి ఇష్టంతో కష్టపడి చదవాలని మానవ హక్కుల సంఘం అధ్యక్షుడు నామాల మహేష్ సూచించారు. గురువారం ఇనుగుర్తి మండల పరిధిలోని చిన్న ముప్పారం గ్రామ జిల్లా పరిషత్ హైస్కూల్ లో మహబూబాబాద్ జిల్లా మానవ హక్కుల సంఘం అధ్యక్షుడు నామల మహేష్ మాజీ ఎస్ఎంసి చైర్మన్ చిన్నాల కట్టమల్లు వారి ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, జామెట్రిక్ బాక్సులు, పెన్నులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వేణుగోపాల్‌రెడ్డితో కలిసి అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఆత్మస్థైర్యంతో ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలని, మంచి మార్కులతో విజయాలను అందుకోవాలని అన్నారు. విద్యతోనే బంగారు భవిష్యత్తు సాధ్యమవుతుందని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్ కుమార్ సురేష్ నరేష్ వ్యాయామ ఉపాధ్యాయుడు బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

నవతెలంగాణ నెల్లికుదురు

ప్రతి ఒక్క విద్యార్థికష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హెచ్ నరేంద్రకుమార్,ఉపాధ్యాయురాలు మహమ్మద్ నాగుమీరా అన్నారు. గురువారం పార్వతమ్మగూడెం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు స్టీల్ గ్లాసులు, వారి తల్లులకు 62మంది మహిళలకు చీరలను, పాఠశాలకు ఒక బీరువాను ఉపాధ్యాయురాలు మహమ్మద్ నాగు మీరా సయ్యద్ అబ్బాస్ బహూకరించారు.సందర్భంగా ఆయన మాట్లాడారు. రంజాన్ మాసం పురస్కరించుకొని ఆమె భర్త ఆత్మకు శాంతి చేకూరాలని ఈ కార్యక్రమాలను చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆమెను గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయ బందం శాలువతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శశికళ, రజిత, ప్రతాప్‌లతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ

నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలో స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో, బయ్యారం, వెంకట్రాంపురం, ఉప్పలపాడు హైస్కూలల్లో గురువారం మిత్ర బందం ఆధ్వర్యంలో పదోవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ బయ్యారం మిత్ర బందం టీమ్ వారు నాలుగేండ్లుగా బయ్యారం మండలానికి కరోనా బాధితులకు రైస్ పంపిణీ చేయడం, వరద బాధితులకు, అగ్ని ప్రమాద బాధితులకు, నిరుపేద కుటుంబలకు ఆర్థిక సహాయం అందించడం లాంటి సేవ కార్యక్రమాలు చేస్తున్నారని, వారికి ఉపాధ్యాయుల తరపును అభినందులు తెలిపారు. కార్యక్రమంలో మిత్ర బందం వ్యవస్థాపకులు తుడుం రాజేష్, ఎచ్చు రమేష్, మందుల గణేష్, పోతురాజు రాజశేఖర్, రాసాల నరేష్, కొమిరె జనార్ధన్, కేదాస్ గిరిబాబు, బానోత్ దేవేందర్, ఓరుగంటి శ్రీకాంత్, ఉపాధ్యాయులు కొమిరె ఉప్పలయ్య, భద్రునాయక్, వీరబోయిన వీరన్న, వెంకటేశ్వర్లు, వీరన్న రత్తు తదితరులు పాల్గొన్నారు.



సాగునీళ్ల కోసం అన్నదాతల ఇక్కట్లు

పంటను కాపాడుకునేందుకు

లక్షల్లో వెచ్చించి బోర్‌వెల్ తవ్వకాలు

పంటనష్టానికి తోడు అప్పులో ఊబీలోకి రైతన్నలు

నవతెలంగాణ-చిన్నగూడూరు

ఎండలు మండిపోవడంతో భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయి. దీంతో బావుల్లో నీళ్ల లేక చేతికొచ్చిన పంటలు ఎండిపోయే ప్రమాదం పొంచి ఉంది. సాగునీరు అందకపోవడంతో కొంతమంది రైతులు అప్పులో మరో అప్పు పంట సాగు కోసం తెచ్చిన అప్పే కాకుండా ఆ పంటను కాపాడుకునేందుకు కూడా అప్పు చేసి బోర్లు వేయించుకుంటూ తమ బతుకులను అప్పుల ఊబీలోకి నెట్టుకుంటున్నారు. అయితే రైతన్నను ఆదుకునే నాథుడే కరువయ్యాడు. మండలంలోని గుండంరాజుపల్లి గ్రామానికి చెందిన యువరైతు ఎస్‌కె బాష తనకున్న ఎకరం మిర్చి పంట సాగు చేశాడు. అయితే ఎండలు తీవ్రం కావడంతో భూగర్భ జలాలు అడుగంటి పోయాయి. దీంతో చేసేది లేక భూమిలో నీళ్ల కోసం ఒకసారి బోరు వేస్తే పడలేదని, మరోసారి బోరు వేయించాడు. పంటను కాపాడుకోవాడానికి సుమారు లక్ష రూపాయలకు పైగా ఖర్చయిందని తెలిపారు. గతంలో ఎస్సారెస్పీ కాలువలతో చెరువులు నింపడంతో నీటి ఇబ్బందులు లేకుండా పోయిందన్నారు. ఈసారి నీళ్ల రాక చెరువులు నిండక పోవడంతో పంటలన్ని ఎండిపోయే దశలో ఉన్నాయని అన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సరైన సమయంలో నీళ్ల ఇచ్చే విధంగా చేయకపోవడంతో చాలా వరకు పంటలు ఎండిపోతున్నాయని దీంతో రైతులు చాలా నష్టంతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

బాలాజీ నర్సింగ్ హోమ్ ఉదారత



నవతెలంగాణ - ములుగు

మల్లంపల్లి పరిధి ఐదు అంగన్‌వాడీ సెంటర్లకు శ్రీ బాలాజీ నర్సింగ్ హోమ్ యజమానులు డాక్టర్ ఆనందప్పు, డాక్టర్ సబిత రవిబాబు గురువారం అ ఫ్యాన్లను విరాళంగా అందించి ఉదారత చాటుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ వేసవిలో చిన్నపిల్లలు ఇబ్బంది పడకుండా ఉండేందుకు ఫ్యాన్లు విరాళంగా అందజేసినట్టు చెప్పారు. రాబోయే రోజుల్లో మరింత అధికంగా సమాజ సేవ చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, ల్యాద శ్యామ్ రావు, గోల్కొండ రవి మాచర్ల రవి, స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి, తదిర్లు పాల్గొన్నారు.

కొత్త వ్యక్తులొస్తే సమాచారం ఇవ్వాలి : సీఐ శంకర్



నవతెలంగాణ-గోవిందరావుపేట

బూడిద గడ్డ గుత్తి గుంపులోకి కొత్త వ్యక్తులు వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని పస్రా సీఐ శంకర్ అన్నారు. గురువారం స్థానిక ఎస్ఐ కమలాకర్ తో కలిసి బూడిద గడ్డ గుత్తి కోయ గుంపుతో సమావేశమై సీఐ మాట్లాడారు. అపరిచిత వ్యక్తులకు ఆశ్రయం కల్పించొద్దని అన్నారు. అనంతరం ఎస్ఐ కమలాకర్ గ్రామ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారికి ఎలాంటి అవసరమున్న తమను సంప్రదించాలని అన్నారు. గుంపు లోని ప్రజలెవరు మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల జోలికి వెళ్లవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులతో పాటు సిఆర్పిఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

'10' పరీక్షలకు సర్వం సిద్ధం

- ఈనెల 18 నుంచి ఏప్రిల్ 2 వరకు పరీక్షల నిర్వహణ
- జిల్లాలో 20 పరీక్షా కేంద్రాలు..
- హాజరుకానున్న 3547మంది విద్యార్థులు
- బాలురు 1781, బాలికలు 1766
- 20మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 20మంది డిపార్ట్మెంట్స్ అధికారులు
- 223 మంది ఇన్విజిలేటర్ల నియామకం



నవతెలంగాణ-భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పదోతరగతి పరీక్షలకు అధికారులు పగడ్బందీ చర్యలు చేపడుతున్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసే పనిలో నిమగ్నమ య్యారు. ఈనెల 18 నుంచి ఏప్రిల్ 2 తేదీ వరకు పరీక్షలు జరగనున్నాయి. జిల్లావ్యాప్తంగా 12 మండలాలు ఉండగా 20 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. జిల్లాలో మొత్తం 3547మంది విద్యార్థులు ఉండగా బాలురు 1781, బాలికలు1766 మంది పరీక్షలకు హాజరు కానున్నారు. ఇందులో ఇంగ్లీష్ మీడియం 3,240, తెలుగు మీడియం 306, ఉర్దూ మీడియం 1 చొప్పున పరీక్ష రాయనున్నారు. ఇందుకు 223మంది ఇన్విజిలేటర్లు, 20 మంది చీఫ్ సూప రింటెండెంట్లు, 20 మంది డిపార్ట్మెంట్ అధికారులను నియ మించారు. మొత్తం 9 రోజులు పరీక్షలు జరగనున్నాయి. ఈనెల 18న మొదటి లాంగ్వేజ్, 19న సెకండ్ లాంగ్వేజ్, 21న థర్డ్ లాంగ్వేజ్,23న మ్యాథస్, 26న ఫిజికల్ సైన్స్, 28న బయోలాజికల్ సైన్స్, 30న సోషల్, ఏప్రిల్ 1 న సాంస్క్రిట్, మరియు ఆర్బిక్, ఎస్ఎస్సి ఒకేషనల్ కోర్స్, ఏప్రిల్ 2న సాంస్క్రిట్ మరియు ఆర్బిక్ పరీక్షలు ముగు స్తాయి. పరీక్ష కేంద్రానికి 100 మీటర్ల దూరంలో ప్రజలను దగ్గరకు రానివ్వకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయ నున్నారు. పేపర్ లీకేజీ జరగకుండా అధికారులు కట్టుది ట్టమైన చర్యలు చేపడుతున్నారు. సీసీ కెమెరాల పటిష్ట నిఘా నడుమ పరీక్షలు నిర్వహించనున్నారు. ఉదయం 9:30 నుంచి 12:30 గంటల వరకు జరిగే పరీక్షకు విద్యా ర్థులు అరగంట ముందే చేరుకోవాలి. పరీక్ష కేంద్రంలోకి ప్రిం టెండ్ నోట్స్, మొబైల్ ఫోన్లు ఇతర ఎలక్ట్రానిక్స్ వస్తువులను అనుమతించరు.

మొత్తం 20 పరీక్షా కేంద్రాలు

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని 12 మండలాల్లో 20 సెంటర్‌లో పరీక్షలు జరగనున్నాయి. భూపాలపల్లి లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జంగేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సింగరేణి హై స్కూల్, గిరిజన ఆశ్రమ పాఠశాల, చిట్యాల మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్న త పాఠశాల, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల పాఠశాల, టేకుమట్ల మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గణపురం మండల కేంద్రంలో తెలంగాణ మోడల్ స్కూల్, చెల్పూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల, కాటారం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ బాలుర పాఠశాల, ఆదర్శ విద్యాలయం, మహదేవపూర్ మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాల, మహ ముత్తారం మండలంలో జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల, మొగుళ్లపల్లి మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మొట్లపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రేగొండ మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రంగయ్యపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మలహలరావు మండలంలో తాడిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. జిల్లాలో జరిగే 20 పరీక్ష కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నారు.

పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా జిల్లాలో ఈనెల 18 నుంచి జరిగే పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తయినట్లే,అన్ని పరీక్ష కేంద్రాల్లో మౌలిక సౌకర్యాలను కల్పించడం జరిగింది.పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుంది.పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్ అనుమతి లేదు. విద్యార్థుల్లో పరీక్షలపై ఉన్న భయాన్ని తొలగించేందుకు అవసరమైన కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగింది. పరీక్ష కేంద్రాలలో డ్యూయల్ డేస్కులు. ఫ్యాన్స్ .లైట్స్ టాయిలెట్స్ త్రాగునీరు హైజిన్ కిట్స్ ఏర్పాటు చేస్తున్నాం . ప్రతి సెంటర్ లో ఒక వ్యాయామ ఉపాధ్యాయున్ని ఇద్దరు కానిస్టేబుల్ లను నియమించడం జరుగుతుంది. పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుంది. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలి.

-ఎన్ రామ్‌కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి

పకడ్బందీగా నిర్వహించాలి : కలెక్టర్ భవేష్ మిశ్రా



ఈ నెల18 నుంచి వచ్చే నెల 2వ తేదీ వరకు జరుగనున్న 10వ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని విద్యాశాఖ అధికా రులను జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకత కలెక్టర్ కార్యాలయ సమావేశపు హాల్‌లో ఇన్విజిలేటర్లు, చీఫ్ సూపరింటెండెంట్‌లతో సమీక్ష సమావేశం నిర్వ హించి ఆయన మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా 20 పరీక్షా కేంద్రా లలో 11 మండలాలకు చెందిన 3,547 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరు కానున్నారని చెప్పారు. వి ద్యార్థులను ఒక గంట ముందు నుండే పరీక్షా కేంద్రానలకు అనుమతిస్తారని, ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరు కోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లపై సం బంధిత అధికారులు ధ్రువీకరణ నివేదికలు అందచేయాలని తెలిపారు. పరీక్షల ప్రారంభం నుండి ముగిసే వరకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరిగినా చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రశ్న, జవాబు పత్రాలను ద్విచక్ర వాహనాలలో కాకుండా క్లోజ్డ్ వాహ నాలలో భద్రత నడుమ తరలించాలని చెప్పారు. పరీక్ష కేంద్రాలలో నిరంతరాయ విద్యుత్ సరఫరా, సురక్షిత మంచినీరు ,అత్యవసర వైద్య చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. విధులు నిర్వహించే ఉద్యోగులు, సిబ్బందికి సైతం సెల్ ఫోన్లు, వాచీలు, ఎల క్ట్రానిక్ వస్తువులు, కాలిక్యులేటర్ తీసుకెళ్లడానికి అనుమతి లేద న్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థులు పాటించాల్సిన నియ మాల ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఏదైనా సమస్య ఉం టే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని అన్నారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయా లని, అదనపు బస్సులు ఏర్పాటుచేసి పరీక్షలు రాసే విద్యా ర్థులకు అందుబాటులో ఉంచాలని పరీక్ష కేంద్రా ల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని అన్నారు. సిఎస్‌లు మినిట్ టూ మినిట్స్ లాక్ బుక్ నమోదు చేయాలని అన్నారు. అదనపు కలెక్ట ర్ వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాశాఖాధికారి రాంకు మార్, పరీక్షల నియం త్రణ అధికారి మందల రవీందర్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికా రులు దేవా నాయక్, రఘుపతి, ప్రభాకర్, డీసీఈబీ అసిస్టెంట్ సెక్ర టరీ శనిగరపు భద్రయ్య, సీనియర్ అసిస్టెంట్ ఎండి గౌసోద్దీన్, పరీక్షల సహాయకులు కుసుమ కృష్ణమోహన్ పాల్గొన్నారు.

పారిశ్రామిక రంగాన్ని ఎంచుకోవాలి

- జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ సాంబశివరెడ్డి



నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

నేటి యువత పారిశ్రామిక రంగంను ఎంచుకోవాలని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సుగంధ ద్రవ్యాల అభివద్ధి సంస్థ స్పైసెస్ బోర్డు కామర్స్, ఇండస్ట్రీ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె చిన్న అధ్యక్షతన నిర్వహించిన మేరా యువభారత్ సుగంధ ఉద్యోగ మంథన్ ఒకరోజు వర్క్ షాప్ లో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో తొలిసారిగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ కార్యక్రమం నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ములుగు జిల్లాలో క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం మంజూరు చేయించి స్థానిక యువతకు ఉపాధి కల్పించే విధంగా ప్రణాళిక రూపొందించి మంజూరు కోసం భారత ప్రభుత్వం సూక్ష్మ లఘు పరిశ్రమల శాఖకు పంపినట్లు వెల్లడించారు. అనంతరం స్పైసెస్ బోర్డు వరంగల్ రీజనల్ కార్యాలయం సహాయ సంచాలకురాలు విజ్ఞస్టన్ మాట్లాడుతూ సుగంధ ద్రవ్యాల ఎగుమతిదారులు, వ్యాపారు లకు అందిస్తున్న పథకాలను వివరించారు. యువ పారిశ్రామికవేత్తలకు అందిస్తున్న రాయితీలను వివరించారు. అనంతరం శిక్షణ పొందిన విద్యార్థులందరికీ స్పైసెస్ బోర్డు నుంచి సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ సురేష్, ఎస్‌బీఐ రీజనల్ మేనేజర్ ఎండి అబ్దుల్ రెహమాన్, జిల్లా ఆహార శుద్ధి పరిశ్రమల రిసోర్స్ పర్సన్ శ్రీకాంత్, ఎస్బీఐ ములుగు మేనేజర్ జనార్ధన్, ఏటూరునాగారం ఎస్‌బీఐ మేనేజర్ బిక్షపతి, ఏటూరు నాగారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్, ఐక్యూఏసి కోఆర్డి నేటర్ డాక్టర్ ఎం రవీందర్, అధ్యాపకులు స్వామి, రేణుక, విజయలక్ష్మీ సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు అండగా ఉంటాం : ప్రజాసేవా ట్రస్ట్



నవతెలంగాణ-మంగపేట

ఏ ఆసరా లేని నిరుపేదలకు అండగా ఉంటామని ప్రజాసేవ ట్రస్ట్ గౌరవ అధ్యక్షుడు కుడుముల లక్ష్మీ నారాయణ అన్నారు. ఇటీవల అగ్ని ప్రమాదంలో ఇల్లు కాలిపోయి సర్వం కోల్పోయి వీధిన పడ్డ మండలంలోని నరసింహా సాగర్ పంచాయితీ పరిధి శనిగకుంట గ్రామానికి చెందిన పెద్దల దేవేందర్ కుటుంబాన్ని గురువారం ప్రజాసేవ ట్రస్ట్ సభ్యులు పరామర్శించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ గుడివాడ శ్రీహరి భూపాలపల్లి జిల్లాకు చెందిన శ్రీ సత్య సాయి సేవా సంస్థ సహకారంతో బాధితులకు 25 కిలోల బియ్యం, వంట పాత్రలు, దుప్పట్లు, నిత్యావసర వస్తువులు అందజేశారు. అనంతరం శ్రీహరి,లక్ష్మీ నారాయణలు మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి సాయ పడాలనే లక్ష్యంతో ప్రజాసేవ ట్రస్ట్ స్థాపించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి సేవా సంస్థలు భూపాలపల్లి జిల్లా అధ్య క్షుడు సిహెచ్ మల్లారెడ్డి, కన్వీనర్ రవీందర్, ఐటీ కన్వీనర్ ఉమామ హేశ్వర్, ప్రజా సేవ చారిటబుల్ ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు చిట్టిమల్ల సమ్మయ్య, నూతులకంటి ముకుందం, నరసింహులు పిల్లలుమర్రి వేణు, ఆక తిరుమల్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ పోషకాలతో మెరుగైన ఆరోగ్యం

- స్టాఫ్ నర్స్ ఏం హేమలత



నవతెలంగాణ - ములుగు

ప్రతి ఒక్కరు సీజనల్ పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు,కాచి వడబోసిన చల్లార్చిన నీరు తాగటం మంచిదని ఏరియా ఆస్పత్రి స్టాఫ్ నర్స్ ఏం హేమలత తెలిపారు. 6వ పోషణ పక్షం, పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా ఎస్టీ కాలనీ ములుగు అంగన్వాడి సెంటర్ లో ఏ లక్ష్మీకాంతమ్మ ఆధ్వర్యంలో గురువారం స్థానిక కమ్యూనిటీ ల వంట కాల ప్రదర్శన నిర్వహించారు. బయట ఆహారం కన్నా ఇంటిలో వండిన ఆహారం మంచిదని, న్యూట్రీషన్లు,ప్రొటీన్లు విటమిన్లు కలిగిన ఆహారం మంచిదని ఆమె అన్నారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించా లని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్, స్థానిక మహిళలు, గర్భిణులు, బాలింతలు, కిషోర బాలికలు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-మంగపేట



మండలం లోని బోరు నర్సాపురం గ్రామంలో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ములుగు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆక రాధాకష్ణ ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి అభివద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు. మంత్రి సీతక్క చొరవతో మంజూ రైన రూ.15లక్షలతో బోర్ నర్సాపురం గ్రామంలోని రామాలయ వీధిలో సీసీ రోడ్డు పనులు ప్రారంభించినట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి సింగల్ విండో డైరెక్టర్ కోడం బాలకష్ణ, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు కొంకతి సంబశివారావ్,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు చాద మల్లన్న, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు టీవీ హిదాయతుల్లా, గ్రామ అధ్యక్షులు పందిరి మోహన్, మండల సీనియర్ నాయకులు బండపల్లి నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఇంటికి ఉచిత విద్యుత్


- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు



నవతెలంగాణ-మల్హర్‌రావు

అర్హులైన ప్రతి ఇంటికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అందజే స్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. గురువారం అర్ధరాత్రి వరకు మండ లంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రాతో కలసి ఆయన పాల్గొన్నారు. మండలం కేంద్రంలోని ఎంపీడీవో కార్యాల యంలో విద్యుత్ శాఖ, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం మంత్రి మాట్లాడారు. తాగునీటి సరఫరాలో ఎదురయ్యే సమస్యలను గుర్తించి మంచి నీటి సమస్య తలెత్తకుండా చూడాలని అన్నారు. వర్షాకాలం ప్రారంభమయ్యే వరకు జిల్లాలో మంచినీటి వనరులు, అవసరమైన తాగునీటి పరి మాణం, సమస్యలు అధిగమించేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పా రు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ.. ప్రజాపాలన కార్యక్ర మంలో ఆరు గ్యారెంటీ లపై దరఖాస్తులు స్వీకరించామని, ఎవరైనా అర్హులుంటే జిల్లాలోని అన్ని ఎంపీడీఓ, మున్సిపల్ కార్యాలయాలల్లో ప్రజాపాలన సహాయక కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. ప్రభుత్వ పథకాలు లబ్ది పొందని అర్హులు ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మంచినీటి సమస్య వస్తే అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎంపీపీ మలహల్ రావు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

'పుట్టిన బిడ్డకు ముర్రు పాలే శ్రేష్టం'



నవతెలంగాణ-మహాదేవపూర్

అప్పుడే పుట్టిన బిడ్డకు ముర్రుపాలే శ్రేష్టం అని అంగన్‌వాడీ సూపర్ వైజర్ రమాదేవి అన్నారు. గురువారం మహాదేవపూర్ మండలంలోని బెగులూరు గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డారు. పోషకవిలువలపై బాలింతలు, గర్భిణులకు అవగాహన కల్పిం చారు. గ్రామ కార్యదర్శి దామోదర్ రెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు నాగ లక్ష్మి, సుజాత సరస్వతి, పాల్గొన్నారు. అదేవిధంగా మద్దెలపల్లి, సెంట ర్‌పల్లి గ్రామాలలో అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వ హించారు. సూపర్‌వైజర్ నాగరాణి, అంగన్‌వాడీ టీచర్లు, సుచరిత, శ్రీకాల, జె భాగ్యలక్ష్మి, ఏఎన్ఎంలు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే జీఎస్సార్



నవతెలంగాణ-భూపాలపల్లి

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పట్టణాలు, గ్రామాల అభివృద్ధి సాధ్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు(జీఎస్సార్) అన్నారు. గురువా రం భూపాలపల్లి పట్టణంతో పాటు మండలంలోని ఆజంనగర్, పంబాపూర్ గ్రామాలల్లో, వివిధ అభి వృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. భూపాల పల్లి పట్టణంలో రూ.80లక్షలతో శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవాలయ ప్రాంగాణంలో కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణం, హైస్కూల్‌లో రూ.5 లక్షలతో టాయిలెట్స్ పనులు, పంబాపూర్ గ్రామంలో రూ. 36లక్షల42వేలతో పెద్ద చెరువు మరమ్మత్తు పను లకు శంకుస్థాపన చేశారు. అనంతరం రూ.10 లక్షల తో మహిళా సమైఖ్య భవనం, రూ.4లక్షల95వేలతో అంగన్‌వాడీ భవనం, శ్రీ హనుమాన్ దేవాలయంలో రూ.4లక్షల95వేలతో ప్రహరీ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రా మాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులతో పాటు అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అం దేలా చూస్తానని అన్నారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఐత ప్రకాశ్ రెడ్డి, నాయకులు బుర్ర కొమురయ్య, ఆకుల మహేందర్, సాంబమూర్తి అంబాల శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

గణపురం : మండలంలోని పలు గ్రామాల్లో గురువారం అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణరావు శంకుస్థాపనలు చేశారు. బసవరాజు పల్లి గ్రామంలో మహిళ సమాఖ్య భవనం, జంగుపల్లి గ్రామంలో సీసీ రోడ్స్, వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో నూతన జీపీ భవనం నిర్మాణం, శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం ప్రహరీ, నగరంపల్లి గ్రామంలో మహిళా సమాఖ్య భవనం, గ్రామపంచాయతీ భవనం, సీతారాంపూర్ గ్రామంలో మహిళా సమాఖ్య భవనం, బుద్దారం గ్రామంలో వంగపల్లివాని చెరువు మర మ్మతు పనులు, గాంధీనగర్ గ్రామంలో మహిళా సమాఖ్య భవనం, మైలారం గ్రామంలో ఎస్సార్ ఎస్పి పనులకు శంకుస్థాపన చేశారు. పనులను సంబం ధిత కాంట్రాక్టర్లు త్వరగా పూర్తి చేయాలన్నారు. ఎంపీపీ కావాటి రజిత రవీందర్, వైస్ ఎంపీపీ అశోక్, కో ఆప్షన్ సభ్యుడు చోటేమియా, మాజీ సర్పం చులు తాళ్లపల్లి మంజుల భాస్కరరావు, ఆలూరి కు మారస్వామి, గండ్ర ఆగం రావు, మాదం మమతా సుధాకర్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు రేపాక రాజేందర్, సొసైటీ చైర్మన్ కన్నెబోయిన కుమార్‌యాదవ్, నాయకులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

మొగుళ్ళపల్లి : రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం మండలంలోని మెట్టు పల్లి గ్రామంలో రూ.22లక్షల77వేలతో, పెద్దకోమటి పల్లి గ్రామంలో రూ.25లక్షల75వేలతో చెరువు మర మ్మతు పనులకు శంకుస్థాపన చేశారు. పంటలకు సరైన నీటి వసతులు ఉంటేనే సమద్ధిగా పంటలు పండుతాయని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తామని అన్నారు. జెడ్పీటీసీ సదయ్య, ప్రత్యేక అధికారి అమ్రపాలి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుమారస్వామి, నాయకులు లింగారవు, రాజు, రమేష్, రఫీ, రాము, పున్నం చందర్ రావ్, సాంబయ్య, యుగేందర్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు సుధాకర్, వెంకటేశ్వర్ రెడ్డి,మహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

టేకుమట్ల : గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభు త్వ లక్ష్యమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. గురువారం సుబ్బక్క పల్లి గ్రామంలో రూ.5లక్షలతో ప్రభుత్వ పాఠశాల ప్రహరీ, సోమన పల్లి గ్రామంలో రూ.22లక్షల25వేలతో తాళ్లకుంట మరమ్మతు, పెద్దంపల్లి గ్రామంలో రూ.10 లక్షలతో అంతర్గత సీసీ రోడ్లు, గర్మిళ్లపల్లి గ్రామంలో రూ.3లక్షల95వేలతో, వెల్లంపల్లి గ్రామంలో రూ.10లక్షల82వేలతో ఊర చెరువు మరమ్మతు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఎంపీడీవో అనిత, జెడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ ఐలయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్, ప్రధాన కార్యదర్శి దాసరపు సదానందం, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వంగ నరేష్, తోట గట్టయ్య, కష్టారెడ్డి, కత్తి సంపత్, గజ్జి రమేష్, కమురోద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

పుస్తెల బంధం కాదు.. పుస్తకాల బంధం ముఖ్యం

- బాలల సంక్షేమ సమితి చైర్పర్సన్ కె వసుధ
- అక్రమ దత్తత చిన్నారుల హక్కులను హరిస్తుంది
- తాడ్వాయి సీడీపీఓ జి మల్లీశ్వరి



నవతెలంగాణ - ములుగు

పుస్తెల బంధం కాదు పుస్తకాలతో బంధం ముఖ్యమని, బాల్య వివాహాలు బాలల ఎదుగుదలకు అవరోధాలని బాలల సంక్షేమ సమితి చైర్‌పర్సన్ కె వసుధ అన్నారు. జిల్లా కేంద్రంలోని సఖి(ఓఎస్సి) సమావేశ మందిరంలో గురువారం బాల్య వివాహాల నిషేధం - 2006, అక్రమ దత్తత నిషేధ చట్టాలపై ఐసీడీఎస్ సిబ్బంది సూపర్వైజర్లు, ఎంపిక చేయబడిన అంగన్వాడీ టీచర్లకు సెన్సిటైజేషన్, కెపాసిటీ బిల్డింగ్ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె ఓంకార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంను అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతర వసుధ మాట్లాడుతూ బాల్య వివాహానికి గురైన బాలికలు శారీరకంగా, మానసికంగా, ఆరోగ్యపరంగా, సామాజికంగా ఎదుగుదల విషయంలో ఎన్నో ఇబ్బందులు పడుతుండటం బాధాకరం అన్నారు. బాల్యవివా హాలు జరిగితే సహించేది లేదని హెచ్చరించారు. రాబోవు కాలంలో పెళ్లిళ్లకు ముహూర్తాలు ఉండటం వల్ల బాల్య వివాహాలు జరుగే అవకాశం ఉందని, వాటిని పూర్తిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని అన్నారు. అనంతరం తాడ్వాయి సీడీపీఓ జి మల్లీశ్వరి మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ఈ సమస్యల పరిష్కారానికి గ్రామ బాలల పరిరక్షణ కమిటీలను బలోపేతం చేయాలని అన్నారు. గ్రామాల్లో అక్రమ దత్తత కేసులు పెరుగుతుండటం బాధాకరం అన్నారు. అనంతరం జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె ఓంకార్ బాలల హక్కులపై అవగాహన కల్పించారు. ప్రొటెక్షన్ ఆఫీసర్ (ఎన్ఐసి) ఎన్ హరికష్ణ శిక్షలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. డీహెచ్ఈడబ్ల్యూ ఎస్ఎఫ్ఎల్ బి శిరీష, జెండర్ స్పెషలిస్ట్,ఆర్ స్రవంతిల ఆధ్వర్యంలో బాలికల రక్షణ, వారి అభివద్ధి పరంగా ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన వివిధ పొదుపు, సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డీసీపీఓ ప్రొటెక్షన్ ఆఫీసర్ కష్ణవేణి, లీగల్ ఆఫీసర్ సంజీవ, సుమన్, రాజు, నరేష్, సదయ్య, డిసిపియు సిబ్బంది, డిహెచ్ఈడబ్ల్యూ ఎస్ఎఫ్ఎల్ శిరీష, స్రవంతి, సిహెచ్ఎల్ కోఆర్డినేటర్ నరేష్, సిబ్బంది, బాల సదనం చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ సంధ్య, సౌజన్య, పోషణ్ అభియాన్ బీసీలు వెంకటరాజు, ఇమ్మాన్యుయేల్, శ్రావణ్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

సూరారంలో పరిశుభ్రత కార్యక్రమం



నవతెలంగాణ-మహాదేవపూర్

మండల పరిధి సూరార గ్రామంలో గురువారం మహాదేవపూర్ మండల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వంగపల్లి పరుశరాములు ఆధ్వర్యంలోపరిశుభ్రత కార్యక్రమం చేపట్టారు. శాతవాహన విశ్వవిద్యాలయం ఆదేశాల మేరకు స్పెషల్ క్యాంపులో భాగంగా మూడవరోజు తడి చెత్త పొడి చెత్త సేకరణ, పరిసరాల పరిశుభ్రత పాటించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ బండం అంజలి కారోబార్ రాజమౌళి, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

డాక్టర్ ప్రమోద్ కుమార్‌కు సన్మానం



నవతెలంగాణ-మహాదేవపూర్

జిల్లా ఇమ్యూనైజేషన్ ప్రోగ్రాం ఆఫీసర్‌గా పదోన్నతి పొందిన డాక్టర్ ప్రమోద్ కుమార్‌ను గురువారం అంబట్‌పల్లి పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ రామారావు, హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ, మసుక్ అలి, ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు సిబ్బంది సన్మానించారు.

పదవ తరగతి పరీక్షల నిర్వహణలో

అప్రమత్తంగా ఉండాలి

జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని

నవతెలంగాణ - ములుగు



మార్చి18వ తేదీ నుండి ఏప్రిల్ 2 వరకు నిర్వహించ బోతున్న పదవ తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని గురువారం నవతెలంగాణకు తెలిపారు. జిల్లాలో మొత్తం 21 పరీక్ష కేంద్రాలు ఉన్నాయని, 3088 మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నారని అన్నారు. పరీక్షల నిర్వహణలో 21మంది చీఫ్ సూపరింటెండెంట్, 22 మంది డిపార్ట్మెంటల్ ఆఫీసర్, 200మంది ఇన్విజిలేటర్లు, రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ బందాలు పరీక్షల నిర్వహణలో పాల్గొంటారని వారు తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు నిర్వహించుటకు, చీఫ్ సూపరింటెండెంట్ , డిపార్ట్మెంటల్ ఆఫీసర్‌లకు పలు సూచనలు చేశారు. పరీక్షా కేంద్రంలోకి మొబైల్ ఫోన్‌లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించకూడదన్నారు. పరీక్ష జరుగుతున్న సమయంలో మొదటి అరగంటలోగా పరీక్షా కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ ఎస్కార్ట్ వారి ఫోన్ ద్వారా విద్యార్థుల హాజరు వివరాలను ఉన్నత అధికారులకు తెలపాలని అన్నారు. చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంటల్ అధికారులు ప్రతీరోజూ ప్రశ్నపత్రాల సీల్ ఓపెన్ చేయడం, వితరణ చేయడం, జవాబు పత్రాలను సీల్ చేయడం వంటి పనులన్నింటిని సీసీ కెమెరాలో నమోదయ్యేలా పనులు చేయాలని అన్నారు. ప్రశ్న పత్రాల బాక్స్ సీల్ ఓపెన్ చేసి పోలీస్ ఎస్కార్ట్ సహాయంతో మాత్రమే సకాలంలో పరీక్షా కేంద్రాలకు ప్రశ్నా పత్రాలను తీసుకెళ్లాలన్నారు. పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ విధిగా అమలు చేయాలన్నారు. విద్యార్థులను స్క్రీనింగ్ చేసిన తర్వాత మాత్రమే పరీక్ష గదిలోకి అనుమతించాలనీ,విద్యార్థినుల స్క్రీనింగ్ కోసం మహిళా ఉపాధ్యాయుల సహాయం తీసుకోవాలని అన్నారు. పరీక్ష ప్రారంభానికి ఒకరోజు ముందుగానే సమావేశం నిర్వహించి తగిన సూచనలు చేయాలని అన్నారు. పరీక్ష పూర్తయిన అనంతరం సమాధాన పత్రాలను కెమెరా పర్యవేక్షణలో క్లాత్ బ్యాగ్ లో సీల్ చేసి పోలీస్ ఎస్కార్ట్ సమక్షంలో పోస్ట్ ఆఫీస్ లో పోస్ట్ చేయాలన్నారు. ప్రతీ పరీక్షా కేంద్రంలో లాగ్ బుక్ తో పాటు అన్ని రకాల రిజిస్టర్‌లను నిర్వహించాలని సూచించారు. ఆర్టీసీ బస్సులు పరీక్షల సమయంలో విద్యార్థులకు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేయాలన్నారు.

సమతుల ఆహారం తీసుకోవాలి

ఐసీడీఎస్ సూపర్వైజర్ సరోజన



నవతెలంగాణ-టేకుమట్ల

గర్భిణీలు, బాలింతలు, ఎదిగే పిల్లలు సమతుల ఆహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ సరోజన అన్నారు. గురువారం మండలంలోని అంకుషాపూర్ అంగన్వాడి కేంద్రంలో ఘనంగా పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగామ ఆమె హాజరై మాట్లాడుతూ స్థానికంగా దొరికే ఆకుకూరలు, కూరగాయలు, ఇతర చిరుధాన్యాలతో చేసిన పదార్థాలు తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు పిల్లలను పంపించి అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ తోట భాగ్యలక్ష్మి, సుబ్బక్కపల్లి అంగన్‌వాడీ టీచర్ స్వప్న, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య, ఆయా సరిత, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలి

సూపర్‌వైజర్ సరస్వతి



నవతెలంగాణ-మల్హర్‌రావు

మూడేండ్లు దాటిన చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని అంగన్‌వాడీ సూపర్ వైజర్ సరస్వతి కోరారు. ఈ నెల 9 నుంచి 23 వరకు జరిగే పోషణ పక్వాడ్ వారోత్సవాల్లో భాగంగా మండలంలోని ఎడ్లపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం పోషన్ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు. శిశువు పుట్టగానే ముర్రుపాలు పట్టించాలని, 6 నెలల వరకు తల్లిపాలు మాత్రమే పట్టించాలని సూచించారు. అంగన్‌వాడీల్లో అందించే పోషక పదార్థాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డీపీఏ స్వప్న పంచాయతీ కార్యదర్శి భాస్కర్, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకోవాలి : తహసీల్దార్



నవతెలంగాణ-మంగపేట

అపరిష్కృతంగా ఉన్నా భూ సమస్యల పరిష్కారానికి రైతులు దరఖాస్తు చేసుకోవాలని తహశీల్దార్ భైరి వీరస్వామి తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వీరస్వామి మాట్లాడారు. అపరిష్కృతంగా ఉన్న ధరణి భూ సంభందిత సమస్యల పరిష్కారానికి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తులను పరిశీలించి ప్రభుత్వ నిబంధనల మేరకు పరిష్కరిస్తారని తెలిపారు. రైతులు మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన రుసుం కంటే ఎక్కువ తీసుకుంటే మీసేవా నిర్వాహకులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. మధ్యవర్తులను, దళారులను నమ్మి మోసో వద్దని సూచించారు.

పోలీసులే రక్షణ కల్పించాలని హై కోర్టు ఉత్తర్వులు

మెపా రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్

నవతెలంగాణ - ములుగు

గట్టమ్మ దేవాలయ పూజారులు ఎవరనే దానిపై చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో ముదిరాజ్ పూజారులకు పోలీస్‌లు రక్షణ కల్పించాలని హై కోర్ట్ ఉత్తరువులు ఇచ్చిందని మెపా రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ అన్నారు. గురువారం ములుగు జిల్లా పోలీస్ ఉన్నతాధికారులకు ముదిరాజ్ పూజారి చేరాలు మరి కొంత మంది కలిసి ఉత్తర్వుల వివరాలు అందజేశారు. పూజా కార్యక్రమాలు సజావుగా సాగడానికి పోలీసులు రక్షణ ఇవ్వాలని అన్నారు. భవిష్యత్‌లో ముదిరాజ్ లకు ఎలాంటి ఆపద వచ్చిన మెపా ముందు వరుసలో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జాకారం గ్రామ ముది రాజ్ గట్టమ్మ ప్రధాన పూజారి ఈర్ల చేరాలు,అన్నే బోయిన రవీందర్, వనం కుమార్,రఘుపతి ముదిరాజ్ పాల్గొన్నారు.

పాఠశాలలో మౌలిక వసతుల కల్పన

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

నవతెలంగాణ-భూపాలపల్లి

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలతో ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఏర్పాటు పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జయశంకర్-భూపాలపల్లి జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ... మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యతలను మహిళా స్వయం సహాయక సంఘాలకు అప్పగిసూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను సత్వరమే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కమిటీలలో మహిళా సంఘం నాయకురాలు అధ్యక్షురాలిగా, పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు మెంబర్ కం కన్వీనర్‌గా ఉంటారని అన్నారు. గ్రామంలో 2,3 మహిళా సంఘాలు ఉంటే పాఠశాలకు దగ్గరగా ఉన్న మహిళా సంఘానికి మొదటి సంవత్సరం అవకాశం కల్పించాలని అన్నారు. కమిటీ అధ్యక్షులు మెంబర్ కన్వీనర్ కలిసి పాఠశాలలో చదివే విద్యార్థుల తల్లుల కమిటీ సభ్యులుగా ఎంపిక చేస్తారని చెప్పారు. రెండు సంవత్సరాల పాటు పాఠశాలల నిర్వహణ కమిటీ ఉంటుందని అన్నారు. విద్యార్థుల స్కూలు యూనిఫామ్స్ కుట్టే బాధ్యతను సైతం మహిళా స్వయం సహాయక సంఘాలకు కేటాయించామని అన్నారు. మహిళా సంఘాలను గుర్తించి వారికి వెంటనే ఆర్డర్ ఇవ్వాలని అనానరు. తాగునీటి సౌకర్యం, తరగతి గదుల మైనర్, మేజర్ మరమ్మత్తులు, నిరుపయోగంగా ఉన్న మరుగుదొడ్లు ఉపయోగంలోకి తీసుకురావడం, బాలికల కోసం అదనపు టాయిలెట్ల నిర్మాణం, తరగతి గదికి విద్యుత్ సౌకర్యం కల్పన వంటి మౌలిక వసతులు జూన్ 10 వరకు కల్పించాలని తెలిపారు. పనులను గుర్తించి కలెక్టర్లు వెంటనే పరిపాలన అనుమతులు మంజూరు చేసి జిల్లా సమాఖ్య కు అప్పగించాలని అన్నారు. జిల్లాలో అందుబాటులో ఉన్న ఇంజనీరింగ్ అధికారులను మండలాల వారీగా ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలుగా నియమించాలని అన్నారు. అవసరమైన ప్రతిపాదనలను జిల్లా కలెక్టర్‌కు సమర్పించాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల వద్ద 25 వేల రూపాయల వరకు నిధులు వినియోగించవచ్చని అన్నారు. మిగిలిన పనులు జిల్లా సమాఖ్య కు కేటాయించాల్సి ఉంటుందని అన్నారు. డిఎంఎఫ్‌టి, ప్రత్యేక అభివృద్ధి నిధులు, నరేగా నిధులను వినియోగించుకొని మౌలిక వసతులు కల్పించాలని అన్నారు. పాఠశాలలో చేపట్టిన పనులకు లక్ష రూపాయల వరకు ఎంపీడీవో పరిశీలించి బిల్లులు చెల్లిస్తారని అన్నారు. లక్షకు పైగా పనులకు ఎంబి బుక్ లను పరిశీలించి జిల్లా కలెక్టర్ చెల్లింపులు చేస్తారని చెప్పారు. అనంతరం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సంబంధిత జిల్లా అధికరులతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సౌకర్యాల కల్పన కెజిబివి, సోషల్ వెల్ఫేర్, ఎస్సీ, ఎస్టీ గురుకుల పాఠశాలల విద్యార్థులకు మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా స్కూల్ యూనిఫామ్స్, కుట్టించేందుకు సన్నద్ధం చేయాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ కె వెంకటేశ్వర్లు, జెడ్పీ సిఈఓ విజయలక్ష్మి, డీఆర్‌డిఓ నరేష్, డిఈఓ, రాంకుమార్, పిఆర్ ఈఈ దిలీప్, మండల ప్రత్యేక అధికారులు శామ్యూల్, శైలజ, సునీత, విద్యాశాఖ శాఖ కో ఆర్డినేటర్ కిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.

వెంటనే పనులు ప్రారంభిస్తాం : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

ములుగు : రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాల నిర్వహణ బాధ్యతలను ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు అప్పగించిందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. గురువారం హైదరాబాద్ నుండ జిల్లా కలెక్టర్‌లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ తో కలిసి పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల్లో చేపట్టాల్సిన కనీస సదుపాయాల పనులకు వెంటనే పరిపాలన అనుమతులు జారీ చేసి పనులు ప్రారంభిస్తామని అన్నారు. శ్వసక్తి మహిళా సంఘాలకు పాఠశాల యూనిఫారం కుట్టే బాధ్యత అప్పగిస్తామని అన్నారు. పాఠశాలలో నిరుపయోగంగా ఉన్న టాయిలెట్ల పునరుద్ధరణ, బాలికలకు అదనపు టాయిలెట్ల నిర్మాణం, త్రాగునీటి సౌకర్యం కల్పించడం, విద్యుత్ వంటి పనులకు ప్రాధాన్యత కల్పిస్తూ వెంటనే ప్రతిపాదనలు తయారు చేయాలని కలెక్టర్ తెలిపారు. డీఆర్డిఓ శ్రీనివాస్ కుమార్, డీఈఓ పాణిని, డీఎంహెచ్ఓ అప్పయ్య, సీపీఓ ప్రకాష్, బీసీ వెల్ఫేర్ సిహెచ్ రవీందర్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం డబ్బులు ఇవ్వడం లేదు : బాధిత రైతులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

వానాకాలం సీజన్‌లో ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రయివేటు వ్యాపారులైన అనసూరి శ్రీనివాస్ మల్లారం గ్రామం, రెవెళ్లి సంతోష్ పెద్దతూండ్ల గ్రామానికి వారికి విక్రయించామని, నెల రోజులకు డబ్బులు ఇస్తామని మూడు నెలలు గడిసిన ధాన్యం డబ్బులు ఇవ్వడం లేదని బానోతు చంద్రు నాయక్, బండ శ్రీదర్ రెడ్డి, పూసాల రవి, నల్లాల మదునయ్య, పర్సవెన గట్టయ్య వాపోయారు. గురువారం పెద్దతూండ్లలో బాధిత రైతులు మాట్లాడారు. రూ.10 లక్షలకు పైగా ధాన్యం డబ్బులు ఇవ్వాలని, ఎప్పుడు అడిగిన రేపుమాపు అంటూ దాటవేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.బాధిత రైతుల్లో బానోతు చంద్రు నాయక్ రూ.6.50 లక్షలు, బండ శ్రీదర్ రెడ్డి రూ.1.75 లక్షలు, పుసాల రవి రూ.1.70 లక్షలు, నల్లాల మదునయ్య రూ.లక్ష, పర్సవెన గట్టయ్య రూ.70వేలు ఇవ్వాలని కన్నీరుమున్నీయ్యారు. ధాన్యం అమ్ముకున్న డబ్బులు సకాలంలో ఇవ్వకుండా తమను ఇబ్బందులకు ప్రయివేటు వ్యాపారులపై ప్రభుత్వం, అధికారులు చర్యలు తీసుకుని ధాన్యం సొమ్ము ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు.

మృతుడి కుటుంబానికి స్నేహితుల చేయూత

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రానికి చెందిన మండ దుర్గయ్య అనారోగ్యంతో మృతి చెందగా మృతుడి కుమారుడి స్నేహితులు వారి కుటుంబ సభ్యులకు అండగా నిలిచారు. గురువారం వారి మిత్రుడు మండ కరుణాకర్‌ను చిన్ననాటి స్నేహితులు పరామర్శించి 25 వేల రూపాయలు, 50 కేజీల బియ్యం అందజేశారు, ఈ కార్యక్రమంలో దండుగుల అశోక్, పాశికంటి రామకష్ణ, జగన్, బోళ్ల శ్రీకాంత్, ఓరుగంటి వెంకటేష్, దుర్గం నరేష్, నాగరాజు, ప్రభాకర్, రామచందర్, నరేష్, శేఖర్, నీలకంఠం, ఉమర్, అశోక్, అజిత్, సుమన్, రాజు, రమేష్, మధుకర్, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ తోనే గ్రామాల అభివృద్ధి : మైల జయరామ్‌రెడ్డి

నవతెలంగాణ-మంగపేట



కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మైల జయరామ్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని బిక్షంపేట గ్రామంలో రూ.10లక్షల సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంత్రి ధనసరి (అనసూయ) సీతక్క చొరవతో మండలానికి పలు అభివృద్ధి పనులు మంజురయ్యాయని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తుందని వెల్లడించారు. చిన్న చిన్న గ్రామాల్లో సైతం రవాణా సదూపాయాలు సవ్యంగా వుండాలని రోడ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల కార్యదర్శి ఎంపల్లి సమ్మయ్య,గ్రామ అధ్యక్షులు కటూరి నాగయ్య, జంగం భాను చందర్ మండల యూత్ గౌరవ అధ్యక్షుడు ,ప్రధాన కార్యదర్శి రాచకొండ సోమయ్య, మండల సీనియర్ నాయకులు పగిడిపల్లి వెంకటేశ్వర్లు, పల్లె శోభన్ బాబు,గద్దం శ్రీహరి, ధార ధర్మయ్య పగిడిపెల్లి రవి,సామ వెంకట్రామయ్య, అక్కిపల్లి మధు, మండల యూత్ నాయకులు పాల్గొన్నారు.



ఎంపీడీఓగా ఏ ప్రసాద్ బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండల పంచాయతీ అధికారికి మహాదేవపూర్ ఎంపీడీవోగా జిల్లా కలెక్టర్ జయశంకర్ భూపాలపల్లి బాధ్యతలు అప్పగించారు. గురువారం ఎంపీడీవోగా ఏ ప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రాణి బాయ్ సిబ్బంది పలువురు ఆయనను అభినందించారు.



దుష్ప్రచారం సరికాదు : ఎంపీపీ

నవతెలంగాణ-మల్హర్‌రావు

సమాజంలో 4వ స్తంభంగా భావించే పత్రికలు ఎప్పుడు ప్రజల పక్షణా ఉండాలే తప్పా కాంగ్రెస్ ప్రభుత్వంపై కావాలనే కొన్ని బీఆర్ పాంప్లెంట్ పత్రికలు ప్రజా ప్రభు త్వంపై దుష్ప్రచారం చేయడం సరికాదని ఎంపీపీ చింతలపల్లి మలహల్‌రావు అన్నా రు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యలు ఉంటె ప్రభుత్వం దష్టికి తీసు కొస్తే పరిష్కారం దిశగా వెళతామని అన్నారు. బుధవారం మండలంలో మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబు పలు అభివద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంలో భాగంగా మూడు నిమిషాలు విద్యుత్ ట్రిప్ అయితే 20 నిమిషాలు విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని వక్రీకరించి ప్రచురించడం దుర్మార్గపు చర్యన్నారు. ఇలాంటి తప్పుడు ప్రచురణలను ఖండిస్తున్నట్లు తెలిపారు. సింగిల్ విండో డైరెక్టర్ వొన్న తిరుపతిరావు, కాంగ్రెస్ నాయకులు కేశారపు చెంద్రయ్య, తిర్రి సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.



కేటీపీపీ ఉద్యోగుల దాతృత్వం

నతతెలంగాణ-గణపురం

గణపురం మండలం కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ లో ఆర్టిజన్ గ్రేడ్ 2 కార్మికుడిగా ఎలక్ట్రిసిటీ మేయింటనెన్స్ డివిజన్ రెండవ దశలో పనిచేస్తున్న నాంపల్లి కుమారస్వామి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. గురువారం తోటి ఆర్టిజన్ కార్మికులు, ఇంజినీర్లు అందరూ కలిసి రూ.55000 బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టిజన్ కార్మిక నాయకులు చిలువేరు మల్లయ్య, బొమ్మకంటి రాజేందర్ కోల శ్యాం, మామిండ్ల నాగరాజు ఇనుగాల కుమార్, నారదాసు కృష్ణ, సూర శశాంక్, ట్రేడ్ యూనియన్ నాయకులు టీఆర్వికెఎస్ జెన్ కో అధ్యక్షుడు ఎలకంటి రగోత్తం, ఐఎన్‌టీయూసీ నాయకులు మాధవరావు రాజు, 1104 కనకరాజు ఇంజనీర్స్ అసోసియేషన్ నుంచి మాకుల సంతోష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

'గొల్ల, కుర్మ కార్పొరేషన్ ఏర్పాటు పట్ల హర్షం'

నవతెలంగాణ-మల్హర్‌రావు

గొల్లకుర్మ కార్పొరేషన్ ఏర్పాటు పట్ల అఖిల బారత యాదవ మహాసభ సంఘం నాయకులు జక్కు వెంకట స్వామి, కోడారి చిన మల్లయ్య యాదవ్, మెరుగు రాజయ్య యాదవ్, గడ్డి మల్లేష్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు ప్రత్యేక కతజ్ఞతలు తెలుపుతూ మంత్రి శ్రీధర్ బాబుకు గొర్రె పిల్లను బహూకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఇటీవల జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమా వేశంలో 16 కార్పొరేషన్‌లలో ఒక్కటైన యాదవ కుర్మ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయ డం సంతోషకరమని అన్నారు. దీంతో యాదవ కుర్మలు ఆర్థికంగా అభివద్ధి చెందు తారని అన్నారు. కార్యక్రమంలో కీర్తి రాములు యాదవ్, పర్సవెన ఆగయ్య యాదవ్, బియ్యని చిన కుమార్ యాదవ్, దండిగ కుమార్ యాదవ్, బొంతల అశోక్ యాదవ్, బొంతల కుమార్ యాదవ్ పాల్గొన్నారు.



ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్ల కోసం ప్రచారం

నవతెలంగాణ-మహదేవపూర్

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ల కోసం ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యా ర్థులకు అధ్యాపకులు విస్తృప్రచారం చేపట్టారు. గురువారం మహదేవపూర్, కాటారం పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులను మహదేవపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేర్పిం చాలని ప్రిన్సిపాల్ జన్ను విజయ్‌కుమార్ అవగాహన కల్పిం చారు. అధ్యాపకులు డాక్టర్ శ్రీనివాస్, వి రమేష్, డాక్టర్ రాజు, జీ రమేష్, రాజేందర్, డాక్టర్ రజిత, మున్నయ్య, అసర, మహేష్, ఇమ్రాన్, మాధురి, తదితరులు పాల్గొన్నారు.

పట్టుదలతో పదవ తరగతి పరీక్షల్లో ప్రతిభ చాటాలి

నవతెలంగాణ-నర్సంపేట

పదవ తరగతి విద్యార్థులు పట్టుదల, ఏకాగ్రత తో చదివుతూ పరీక్షల్లో ప్రతిభ చూపాలని లీడ్ చిల్డ్రన్ లైబ్రరీ వ్యవస్థాపకులు కాసుల రవికుమార్ అన్నారు. గురువారం మండలంలోని ఇటుకాలపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే వర్ధంతి వారోత్సవాలలో లీడ్ చిల్డ్రన్ లైబ్రరీ, గ్రామస్తుల సహకారంతో పూలే గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారు. కాసుల రవి కుమార్, జెడ్పిఎస్ఎస్ ఇటుకాలపల్లి మొదటి బ్యాచ్ టాపర్ నాంపల్లి మురళీధర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. దాతల సహకారంతో నిర్మించిన గదులలో వీరి చేతుల మీదుగా లైబ్రరీని ప్రారంభించారు. విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ రానున్న పదో తరగతి పరీక్షలను ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు. విద్యార్థులు హార్డ్ వర్క్ మాత్రమే కాకుండా స్మార్ట్ వర్క్ పై కూడా దృష్టి పెట్టాలన్నారు. గత ఇరవై ఏండ్లలో పాఠశాలలో జరిగిన మార్పులను వివరించారు. ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా నడుపుతున్నారని అధ్యాపక బృందాన్ని ప్రశంసించారు. ఎలాంటి గడ్డు పరిస్థితులు ఎదురైనా తట్టుకోవాలని, క్షణికావేశాలకు లోనుకాకుండా బాధ్యతగా నడుచుకోవాలని సూచించారు. ప్రపంచంలో ఎవరైనా గొప్ప స్థానానికి చేరుకున్నారంటే వారంతా మంచి పాఠకులై ఉంటారన్నారు.



అందరూ చిప్కో ఉద్యమస్ఫూర్తితో హగ్ఏబుక్ అని సెల్ ఫోన్లు కాకుండా పుస్తకాలను ఉపయోగించుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమాదేవి, ఉపాధ్యాయులు కిరణ్ కుమార్ , సుధాకర్, ఫాతిమా, ప్రభాకర్, కుమారస్వామి, రవీందర్, రఘుపతి,రాములు,మహేందర్, శ్రీనివాస్ ,రత్నమాల, తాజొద్దిన్ లు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల్లో పోషణ వారోత్సవాలు

నవతెలంగాణ-ఆత్మకూరు

మండల కేంద్రం నాల్గవ అంగన్వాడి సెంటర్ లో పోషణ పక్వాడ్ వారోత్సవాలు ఘనంగా జరిగాయి. సిడిపిఓ భాగ్యలక్ష్మి ఆదేశాల మేరకు గురువారం అంగన్వాడి టీచర్ దేవమ్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా దేవమ్మ మాట్లాడుతూ అక్షరాభ్యాసంతో పాటు అన్న ప్రసన్న అందిస్తున్నాం. బాలింతలు చిన్న పిల్లలు రక్తహీనత లేకుండా పోషకాలు తీసుకోవాలని తెలుపుతూ పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి హెల్పర్ సాజీద బేగం,గర్భిణీలు పాల్గొన్నారు.

కార్పొరేషన్‌తో నిరుపేదలకు న్యాయం

నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పద్మశాలి కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేశారని, దీనితో నిరుపేద పద్మశాలిలకు న్యాయం జరుగుతుందని మాజీ సర్పంచ్ కందగట్ల రవి అన్నారు. పద్మశాలీలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ గురువారం మండల కేంద్రంలోని చేనేత సొసైటీ ముందు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత సొసైటీ చైర్మన్ మామిడి శంకర్ లింగం, డైరెక్టర్లు దిడ్డి ప్రభాకర్, బూర లక్ష్మీనారాయణ, చిందం రవి, నాయకులు మోత్కూరి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైగా ప్రమోద్ కుమార్

నవతెలంగాణ-శాయంపేట



శాయంపేట ఎస్సైగా సిహెచ్.ప్రమోద్ కుమార్ గురువారం విధుల్లో చేరారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఎస్సై దేవేందర్ కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ కు బదిలీ పై వెళ్లగా ఆయన స్థానంలో మామునూరు ఎస్సైగా పనిచేస్తున్న ప్రమోద్ కుమార్ బదిలీపై వచ్చారు. ఎస్సై ప్రమోద్ కుమార్‌కు పోలీస్‌సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలియజేశారు.

బొడ్డు సునీతకే ఎంపీ టికెట్ ఇవ్వాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ టికెట్ దళిత క్రైస్తవరాలు బొడ్డు సునీత కే ఇవ్వాలని జన్ను వందన అన్నారు. గురువారం బాలసముద్రం హయగ్రీవచారి గ్రౌండ్ సమీపములోని ఓ ప్రైవేట్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జన్ను వందన మాట్లాడారు. ఈ సమావేశంలో మానస, స్వరూప, రమ్య, పావని, రజిత, సునీత, సుజాతలు పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రంలో ప్రీస్కూల్ వేడుకలు

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పెద్దకోడపాక గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో గురువారం పోషణ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా ప్రీస్కూల్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంగన్వాడీ టీచర్లు అమ్మ కల్పన, నాగిల్లి అరుణ, సజన, విజయకుమారి మాట్లాడుతూ 3 ఏండ్ల నుండి ఆరేళ్లలోపు పిల్లలందరినీ అంగన్వాడి కేంద్రాల్లోకి తల్లిదండ్రులు పంపించాలని సూచించారు. పిల్లలకు పౌష్టికాహారంతో పాటు, ఆటపాటలతో కూడిన ఆంగ్ల మాధ్యమ విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా విద్యను అందిస్తున్నామని తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తల్లులు, గర్భిణీలు, పిల్లలు పాల్గొన్నారు.

మైలారంలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని మైలారం గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం లయన్స్ క్లబ్ ఆఫ్ కాళేశ్వరం, పూజ ఆప్టికల్స్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సెక్రటరీ గుంటోజు వెంకటనారాయణ గ్రామస్తులకు కంటి పరీక్షలు నిర్వహించి, కంటి శుక్లాలు ఉన్నవారికి ఉచితంగా ఆపరేషన్ చేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాజేందర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

రోడ్డుకు ఇరువైపులా తుమ్మల తొలగింపు

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామంలో బాసాని కైలాసం రైస్ మిల్లు ముందు నుండి కొత్తగట్టు సింగారం వరకు నిర్మించిన బీటీ రోడ్డు ను ముళ్ల పొదలు కమ్మేస్తున్నాయి. దీంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మూలమలుపుల వద్ద ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇదే విషయమై బిఆర్ఎస్ నాయకులు మారపల్లి సుధాకర్ అధికారులకు, స్థానిక ప్రజా ప్రతినిధులకు పలుమార్లు విన్నవించుకున్న పట్టించుకోకపోవడంతో గురువారం స్వయంగా గొడ్డలితో రోడ్డును కమ్మేస్తున్న ముళ్ల పొదలను నరికి వేసి తొలగించారు. ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఆశించకుండా స్వయంగా నడుం బిగించి రోడ్డును ఆక్రమిస్తున్న ముళ్ళచెట్లను నరికి వేసి తొలగించిన సుధాకర్ను వాహనదారులు అభినందించారు.

సంరక్షలో ఘనంగా కిడ్నీ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-కాశిబుగ్గ



నగరంలోని సంరక్ష సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో గురువారం ప్రపంచ కిడ్నీ దినోత్సవ వేడుకలను కేక్‌కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నెఫ్రాలజిస్ట్ డాక్టర్ బొట్టు మల్లేశ్వర్ మాట్లాడుతూ మారుతున్న జీవనశైలి, తప్పుడు ఆహారపు అలవాట్ల కారణంగా ప్రజలు అనేక ఆరోగ్య సమస్యలకు గురవుతున్నారని అన్నారు. వ్యర్థపదార్థాలను తొలగించడానికి రక్తపోటును నియంత్రించడానికి కిడ్నీలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. మన శరీరంలో కిడ్నీలు చాలా ముఖ్యమైనవని మనుషులను ఆరోగ్యంగా ఉంచడంలో అనేక విధాల తోడ్పడతాయన్నారు. ఈ సందర్భంగా హాస్పిటల్ యజమాన్యం డాక్టర్ మల్లేశ్వర్‌ను ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో హాస్పిటల్ వైస్ చైర్మన్ డాక్టర్ కాసర్ల తిరుపతిరెడ్డి, డైరెక్టర్ డాక్టర్ పోలానటరాజ్, డాక్టర్ లక్ష్మీదీపక్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ శ్రావ్య రెడ్డి, సరిత, సాయి, జ్యోతి పాల్గొన్నారు.

రామాలయ పునర్నిర్మాణం కోసం సిఎం దృష్టికి తీసుకువెళ్తా : ఎమ్మెల్యే కేఆర్

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని చింత నెక్కొండలో పురాతన దేవాలయం ను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పునర్నిర్మాణం కోసం సి ఎం రేవంత్ రెడ్డికి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ దష్టికి తీసుకువెళ్లి చర్యలు చేపడు తామని హామీ ఇచ్చారు.అలాగే గ్రామం లో అభివద్ధి సంక్షేమ పథకాలు అందరికీ అందేలా చూసుకుంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో జెడ్పీటీసీ సింగులాల్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి శ్రీనివాస్,మండల పార్టీ అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్,అనిల్ రావు,మాజీ ఎంపిటిసి రాం చందర్ రావు, చలపతిరావు, గురువారావు,రతన్ రావు,సుదర్శన్ రావు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామాల్లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. మొదటగా పర్వతగిరి నుండి టి.సోమారం వరకు రోడ్డు నిర్మాణానికి గాను రూ.1 కోటి 80 లక్షల వ్యయంతో సిసి రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మండల పరిధిలోని చింత నెక్కొండ గ్రామంలో రూ.3 లక్షల తో సిసి రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం 25 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన టి సోమారం గ్రామ పంచాయతి భవన శంకుస్థాపన చేసి అనంతరం దౌలత్‌నగర్‌లో 18లక్షల రూపాయల వయ్యంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రాథమిక పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశీలించి వారికి మరుగుదొడ్లు ప్రహరీ గోడ మరియు విద్యుత్ మరియునీళ్ల సమస్యలను సత్వరమే పరిష్కరిస్తానన్నారు.అలాగే మండలంలోని కల్లెడ గ్రామంలో 5లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కషి చేస్తోందని భవిష్యత్‌లో కూడా మరెన్నో అభివద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజా ప్రభుత్వంగా పేరు తెచ్చుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు, వరంగల్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్‌రావు, మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్, భాస్కర్ నాయక్,అనిల్ రావు, ఓరుగంటి శ్రీనివాస్, చలపతి రావు,రతన్ రావు, తొర్రి పద్మ, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలీస్, ఆరోగ్యశాఖ అప్రమత్తంగా ఉండాలి : రేవూరి



నవతెలంగాణ-గీసుగొండ

ఆరోగ్యశాఖ పోలీస్ శాఖ అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు జరగకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని ఎమ్మెల్యే రేవూరి ఆదేశాలు జారీ చేశారు. మండలంలోని కొమ్మాల్లో కొమ్మాల జాతర పురస్కరించుకొని జాతర ఏర్పాట్లు పై పలు శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే రేవూరి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 50 నిఘా నేత్రాలను జాతర పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసి ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా జాగ్రత్త వహించాలని పోలీస్ శాఖకు సూచించారు. ఆరోగ్యశాఖ రెండు హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి ఏదైనా ప్రమాదాలు జరిగిన వెను వెంటనే బాధితులకు ప్రథమ చికిత్స అందించి కాపాడాలని కోరారు. ఆర్డబ్ల్యూఈ తో మాట్లాడుతూ జాతర ఫలితాలలో ఏర్పాటుచేసిన మరుగుదొడ్లు రానున్న నాలుగు రోజుల్లో పూర్తి చేయాలని ఏలాంటి అలసత్వం వహించిన సహించేలేదని హెచ్చరించారు. ఆర్చ్ గేటు వద్ద చేతిపంపును ఏర్పాటు చేయాలని అన్నారు. కరెంటుతో మాట్లాడుతూ లైట్లు ఏర్పాటు చెయ్యాలని,విద్యుత్ కాంతులతో జాతర కళకళలాడాలని అన్నారు.

మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలి : సిహెచ్‌వో మధుసూదన్

ఒకటి రెండు కాదు మూడు హెల్త్ క్యాంపులు పెట్టడానికైనా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది సిద్ధంగా ఉన్నారని కానీ అక్కడ రాత్రి పగలు అంటూ తేడా లేకుండా ఏఎన్ఎంలు తమ సేవలు అందిస్తారని అలాంటి వారికి ప్రత్యేక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని అదేవిధంగా వారికి కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని అన్నారు. గతంలో ఒక హెల్త్ సెంటర్ ఏర్పాటు చేస్తే అక్కడ పనిచేసిన సిబ్బందికి ప్రత్యేక మరుగుదొడ్ల సౌకర్యం లేక చాలా ఇబ్బంది పడ్డారని విలేకరులతో తమ బాధను వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ భీమ గాని సౌజన్య మామునూరు ఏసీపి బి తిరుపతి,ఆలయ ఈవో శేషగిరి, కాంగ్రెస్ జిల్లా నాయకులు చాడ కొమురారెడ్డి, కాంగ్రెస్ మండల నాయకులు కూసం రమేష్, ఆకుల రుద్ర ప్రసాద్, సాయిల్ ప్రభాకర్, ఆలయ ప్రధానార్చకులు శ్రీనివాసచార్యులు, రామాచార్యులు, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి

- ఉత్తమ ఎంటర్ప్రైజర్లకు ఘన సన్మానం
- డిఆర్డిఏ జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కౌసల్య దేవి



నవతెలంగాణ-వరంగల్

భారత రాజ్యాంగం కల్పిం చిన హక్కులను మహిళలు సద్విని యోగం చేసుకొని అన్ని రంగాలలో అభివృద్ధి చెంది, సాధికారత సాధిం చాలని డిఆర్డిఏ జిల్లా గ్రామీణ అభివద్ధి అధికారి కౌసల్య దేవి అన్నారు. గురువారం డిఆర్డిఏ సమావేశం మందిరంలో రాణి రుద్రమదేవి జిల్లా సమైక్య ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జా తీయ మహిళా దినోత్సవ వేడుకల కార్యక్రమానికి డిఆర్డిఓ కౌసల్యదేవి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సంక్షేమ అభివృద్ధి కోసం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న రాయితీ రుణాలైన పిఎం ఎఫ్ఎం ఈ, పిఎంఈజీపి, న్యూ ఎంటర్ప్రైజెస్ మొదలగు కార్యక్రమాల్లో జిల్లాలోని అత్యధికంగా అత్యధికంగా నిర్వహిస్తున్న వర్ధన్నపేట మండలం ఇల్లంద, గీసుకొండ మండలం గంగదేవిపల్లి గ్రామాల నుండి బెస్ట్ ఎంటర్ప్రైనర్లుగా మోడం కవిత, సరోజనలను ఘనంగా సత్కరించి ప్రశంస పత్రం అందజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో జిల్లా సమైక్య అధ్యక్షురాలు అరుంధతి, అడిషనల్ డీఆ ర్డీవో రేణుకాదేవి, డీపీఎంలు సరిత భవాని నీలవేణి అనిత ఆర్ఎం సైదిరెడ్డి ఓఎంఎస్ అధ్యక్షురాలు అరుణ ఏపీఎంలుఏపీఎం సురేషు ప్రేమ్‌రాజ్, సుధాకర్, ధర్మేందర్, సీసీలు గడ్డిఅశోక్, గోలి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి ప్రజా సంఘాల పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని కల్లెడ గ్రామానికి చెందిన రైతు బొంపెల్లి చెన్నారావు ఇటీవల దాడికి గురై చికిత్స పొందుతున్న సమాచారం తెలుసుకున్న ప్రజాసంఘాల నాయకులు కాజీపేటలో చిన్నారావును టీఏఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య, ఆర్ఎస్పి వరంగల్ జిల్లా కార్యదర్శి పలందాస్ కుమార్, రైతు సంఘం వరంగల్ జిల్లా కన్వీనర్ ఎన్నమనేని వెంకటేశ్వర్ రావు, రైతు సంఘం జిల్లా నాయకులు సూరినేని విజయ్‌కుమార్‌రావు పాల్గొన్నారు.

సాంకేతిక పరిశోధనల పట్ల ఆసక్తితో ఉండాలి

నవతెలంగాణ-గీసుగొండ

సైన్స్ ఫెయిర్లు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో శాస్త్ర, సాంకేతిక, పరిశోధనల పట్లా చిన్ననాటి నుంచే ఆసక్తి పెరుగుతుందని విజ్ఞాన్ స్కూల్ కరస్పాండెంట్ సూర్యనారాయణ అన్నారు. వరంగల్ మహా నగర పరిధిలోని 16వ డివిజన్ ధర్మారంలో గల విజ్ఞాన్ హై స్కూల్ లో గురువారం 130 రకాల వైజ్ఞాన ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.ఇందులో భాగంగా 10 వతరగతి విద్యార్థి రోహిత్ ఏర్పాటు చేసిన ఎగ్జిబిట్ అందరినీ ఆకట్టుకుంది. ఆ ప్రదర్శనలో భూమిపై కాలమానం ఎలా మారుతుందో అద్భుతంగా వివరిం చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాజేశ్వరి, ప్రైవేటు విద్యాసంస్థల బాధ్యులు నాగార్జునరెడ్డి, భూపాల్‌రావు, రమేష్‌రావు పాల్గొన్నారు.



ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌కు సన్మానం

నవతెలంగాణ-సుబేదారి



హైదరాబాద్ రవీంద్ర భారతిలో రాష్ట్ర స్థాయి అంతర్జాతీయ మహిళ దినోత్స వం వేడుకల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహిళా శిశుసం క్షేమ శాఖ మంత్రి సీతక్క హాజరై హ నుమకొండ జిల్లాకు చెందిన సూపర్ వైజర్ కె.వనజాదేవిని ఘనంగా సన్మానించారు. మహిళా శిశుసంక్షేమశాఖలో ఈ సంవత్సరం ఐసిడిఎస్‌లో పదవీ విరమణ చేసే స్టాఫ్‌ను, ప్రతి జిల్లా నుంచి నలుగురిని ఉత్తమ మ హిళా అవార్డు గ్రహీతలుగా ఎంపిక చేశారు. హనమకొండ జిల్లా నుండి డిడబ్ల్యూ ఓ కె.మధురిమ, పరకాల సిడిపిఓ భాగ్యలక్ష్మి , హనమకొండ అర్బన్ సూపర్వైజర్ డి.రాజ్యలక్ష్మి, వేలేరు మండలం పీచర-2 అంగన్వాడి టీచర్ ఎం.జ్యోతిని మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ వాకాటి కరుణ శాలువాతో సన్మానించి, మెమెంటోతో సత్కరించారు. ఈ సంవత్సరం హనుమ కొండ జిల్లా ఐసిడియస్ లో పదవి విరమణ చేయు సూపర్ వైజర్ కె.వనజా దేవి ని కమిషనర్ చేతులమీదుగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్రంలో అన్నిజిల్లాల అధికారులు ప్రజ ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజం



నవతెలంగాణ-పర్వతగిరి

ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజం అని ఎంపీడీవో మాలోతు శంకర్ అన్నారు.మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం లో ఎం పి ఓ పాక శ్రీనివాస్ అధ్యక్షతన గతం లో ఎంపీడీవో గా పనిచేసిన చక్రాల సంతోష్ కుమార్ బదిలీపై వెళ్లగా ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశం లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ కమల, వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర రావు, మాజీ జెడ్పీటీసీ లు మేడిశెట్టి రాములు, పంతులునాయక్, జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు సర్వర్, తహసీల్దార్ టి.వెంకట స్వామి, పంచాయతీ కార్యదర్శులు, ఈజిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టీసీ డ్రైవర్ మృతికి కారకుల అరెస్ట్

నవతెలంగాణ-దామెర

మంగళవారము దామెర మండల కేంద్రంలో కరెంట్ షాక్ తో ఆర్టీసీ డ్రైవర్ మెరుగు సంపత్ మతికి గల కారకులను గురువారము అరెస్టు చేసి వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించినట్లు పరకాల ఏసీపీ కిషోర్ కుమార్ తెలిపారు. ఈ నేపథ్యంలో ట్రైనీ ఐపీఎస్ అధికారి శుభం నగరాలే ఘటనకు సంబంధించి విచారణ చేపట్టి నిందితుల పైన ఏ 1. బిజిలి రవి, ఏ2. పోతుల కుమారస్వామి, ఏ3. దామెర ఉప్పుల ఐలేశా, ఏ4. తాత కొమరయ్యలను గురువారము అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. పిడిశెట్టి సహోదరు పరారీలో ఉన్నాడని అతనిని కూడా త్వరలో అరెస్టు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల రూరల్ సీఐ రంజిత్ రావు, దామెర ఎస్సై కొంక అశోక్ తదితరులు ఉన్నారు.

సీఎం చిత్రపటానికి ఓసి రెడ్డి సంఘం నేతల పాలాభిషేకం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రెడ్డి సంఘం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షనీయమని ఓసి సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాడి గణపతి రెడ్డి, హసన్పర్తి రెడ్డి సంఘం మండలఅధ్యక్షులు వీసం సురేందర్ రెడ్డి అన్నారు. ఎర్రగట్టు గుట్ట జంక్షన్ లో కేంద్రంలో విలేకరులకు తో మాట్లాడుతూ కేబినెట్ సమావేశంలో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న రెడ్డి కులాలను గుర్తిస్తూ ప్రత్యేక కార్పొరేషన్లను ఏర్పాటు చేస్తున్నట్లుగా ప్రకటించడం, అందులో ముఖ్యంగా ఓసి రెడ్డి సంఘాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తున్నట్లుగా ప్రకటించడంతో సీఎం రేవంత్ రెడ్డి కి పాలాభిషేకం చేయడం జరిగింది. రాష్ట్ర మంత్రులు కొండసురేఖ, సీతక్క, పొన్నం ప్రభాకర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం మండల్ యూత్ అధ్యక్షులు బండ దేవేందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వీరమల్ల రంజిత్ రెడ్డి, ప్రచార కార్యదర్శి ఇనుగల వెంకట్రాంరెడ్డి, సుంకరి రాజిరెడ్డి, సంజీవరెడ్డి, వీసం వాసుదేవ రెడ్డి, సమ్మిరెడ్డి, రాజిరెడ్డి జైపాల్ రెడ్డి కంచరకుంట్ల రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండలంలోని జిలుగుల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో, తను గతంలో చదువుకున్న పూర్వ విద్యార్థిగా, జిలుగుల పాఠశాలలోనీ విద్యార్థులకు నేటి నుండి జరగబోయే బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ఎగ్జామ్ జరుగుతున్న పాఠశాల విద్యార్థులకు పెన్స్ మరియు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రమేష్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తాను చదువుకున్న పాఠశాల విద్యార్థులకు గ్రామం యొక్క రూపు రేఖలు మార్చడం కోసము తన వంతుగా కషి చేస్తానని, జిలుగుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కష్టపడి ఉన్న సమయాన్ని వినియోగించుకొని 10వ తరగతి పరీక్షల్లో 10/10 జి పి ఏ మార్కులు తీసుకువచ్చి గ్రామానికి మరియు తల్లిదండ్రుల యొక్క పేరును తీసుకురావాలన్నారు. ఎల్కతుర్తి మండలంలోనే మొదటి స్థానం గా నిలబెట్టాలని జి పి ఏ 10/10 మార్కులుసాధించే విద్యార్థులకు ఉన్నతమైన చదువుల కోసము తన వంతుగా కషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిలుగుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్ రవీందర్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

టీకాలతో గాలికుంటు వ్యాధి నివారణ

నవతెలంగాణ-నెక్కొండ

రాబోయే సీజన్లో పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా పశువులకు టీకాలు వేయడంతో వ్యాధి నివారణ సాధ్యమవుతుందని నెక్కొండ పశువైద్య కేంద్రం వైద్యధికారి మమతా చెప్పారు. పశువైద్య కేంద్రం పరిధిలోని గ్రామాల్లో ఈ నెల15 నుండి ఏప్రిల్ 15వ తేదీ వరకు గ్రామాల వారిగా పశువులకు టీకాలు వేయడం జరుగుతుందన్నారు. మండలంలోని రైతులందరు తమ పశువులకి టీకాలు వేయించుకుని రక్షించుకోవాలన్నారు.ఈ టీకాల కార్యక్రమము ముదిగొండ, బంజరుపల్లి, టేకులకుంట తండ, అప్పల్రావు పెట, మడిపల్లి, కస్నాతండ, సాయిరెడ్డిపల్లి తదితర గ్రామాల్లో షెడ్యూల్ ప్రకారం టీకాలు వేస్తామని వైద్యాధికారి చెప్పారు.

బంజరుపల్లి మాటు అభివృద్ధి కృషి చేస్తా

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మండలం బంజరపెల్లి గ్రామ స్థుల కోరిక మేరకు బంజరపెల్లి - ముదిగొండ నడుమ వున్నా మాటు (వాగును) అభివద్ధి కోసం కషి చేస్తానని పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి అన్నారు.బంజరపెళ్ళి, ముదిగొండ మధ్య మాటును మండల మండల నేతలతో కలిసి రంజిత్ రెడ్డి పరిశీలించారు. మాటు (వాగు) అభివృద్ధి కొరకు ప్రస్తుత మాటు పరిస్థితిని అధికారుల దష్టికి తీసుకెళ్తామన్నని, మాటుకి మరమ్మత్తులు చేసి అభివద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు బక్కీ అశోక్, పట్టణ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండి శివకుమార్, కుసుమ చెన్నకేశవులు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రావుల మహిపాల్ రెడ్డి, రాజు వెంకన్న, స్వామి, సాంబయ్య పాల్గొన్నారు.

మండలంలోని సూరిపల్లి శివారు రాంపూర్ తండా లో దుర్గమ్మగుడి పూజల్లో సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, మండల అధ్యక్షులు బక్కీ అశోక్, పట్టణ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, సురిపల్లి ఎంపిటిసి మధాటి శారదశ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండి శివకుమార్, కుసుమ చెన్నకేశవులు, రావుల మహిపాల్ రెడ్డి, మందుల కవిరాజ్, నగేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-గీసుగొండ



ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిఘా నేత్రాల నీడలో వుండేలా చూసుకోవాలని మండల ఆరోగ్య అధికారులకు డిఎంహెచ్‌వో రమణరావు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ఆరోగ్యశాఖ అధికారుల ఆదేశాల మేరకు జిల్లాస్థాయి మండల స్థాయి ఆరోగ్య కేంద్రాల్లో సీసీ కెమెరాలు పనితీరుపై పరిశీలించిన డిఎంహెచ్వో రమణ రావు,అడిషనల్ డీఎంహెచ్ఓ సుందర్ సింగ్. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ రమణరావు మాట్లాడుతూ ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో నిఘా నేత్రాలు ఏర్పాటు చేస్తే ఆరోగ్య కేంద్రం చుట్టుపక్కల జరిగే అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా తగు తీసుకోవచ్చని అన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడానికి నిధుల కొరత ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు డి ఎం హెచ్ వో ఆఫీస్ లో సంప్రదించి నిఘా నేత్రాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టాలని కోరారు. మండలంలోని రామపురం కొనాయమాకుల సంగెం మండలం ముమ్మిడివరం గ్రామాలలో టీబీ కేసులు జీరో ఉన్నాయని వాటిని టీబీ రహిత గ్రామాలుగా నిర్ధారించామని అయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ మధుసూదన్ రెడ్డి, డాక్టర్ తోట సదానందం, ఏఎన్ఎంలు ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి చేరికలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని జమాల్ పురం గ్రామంలో గురువారం టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు ఆధ్వర్యంలో లో టిఆర్ఎస్ మాజీ సర్పంచ్ బాల్య మల్లేశం, టిఆర్ఎస్ వార్డ్ మెంబర్ నవీన్ కుమార్ గౌడ్ మరియు జిల్లా వెంకన్న తో పాటు మరో 50 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షుడు జున్ను కనుకయ్య,సీనియర్ నాయకులు జిల్లా కనుకయ్య,ఆయా గ్రామాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బిజినెస్

పేటియంలో 20శాతం ఉద్యోగులపై వేటు

న్యూఢిల్లీ : ప్రముఖ డిజిటల్ చెల్లింపుల వేదిక పేటియం మాతృసంస్థ వన్ 97 కమ్యూనికేషన్స్ పెద్ద మొత్తంలో ఉద్యోగులను తొలగించిందని సమాచారం. సంస్థల్లో పని చేస్తున్న 20 శాతం మంది సిబ్బందిపై వేటు వేసిందని రిపోర్టులు వస్తోన్నాయి. మార్చి 15 నుంచి పేటియం పేమెంట్ బ్యాంక్‌పై ఆర్‌బిఐ ఆంక్షలు ప్రారంభం కావడంతో ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. పొదుపు చర్యల్లో భాగంగా ఇటీవలే 1000 మందిని తొలగించిన పేటియం తాజా చర్యలు ఆ సంస్థ ఉద్యోగులను తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. ఉద్యోగుల వార్షిక పనితీరు ఆధారంగా వివిధ విభాగాల్లో పని చేస్తున్న వారిని తొలగించాలని నిర్ణయానికి వచ్చింది. కాగా.. తన వినియోగదారులకు మెరుగైన సేవలందించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) ఆధారిత సొల్యూషన్స్ అమలుపై కేంద్రీకరించడం కూడా ఉద్యోగుల తొలగింపునకు మరో కారణమని ఆ సంస్థ లీకులు ఇచ్చినప్పటికీ.. అసలు కారణాలు వేరే ఉన్నాయని తెలుస్తోంది. తొలగింపులు అంశంపై హెచ్‌ఆర్ విభాగం అధికారులు వివిధ విభాగాల్లో పని చేస్తున్న ఉద్యోగుల్లో ఒక్కొక్కరిని పిలిచి సమాచారం ఇస్తున్నారు.



పేటియం పేమెంట్స్ బ్యాంకింగ్ లిమిటెడ్‌పై శుక్రవారం నుంచి ఆర్‌బిఐ ఆంక్షలు అమల్లోకి రానున్న నేపథ్యంలో గురువారం స్టాక్ మార్కెట్లలో ఓ దశలో పేటియం షేర్ విలువ 5 శాతం శాతం పతనమైంది. బిఎస్ఇలో తుదకు స్వల్ప నష్టంతో రూ.350.65 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో రూ.334-362 మధ్య కదలాడింది. గడిచిన ఐదు సెషన్లలో 11.99 శాతం నష్టపోయింది. థర్డ్ పార్టీ పేమెంట్ యాప్‌గా అనుమతించాలని పేటియం పెట్టుకున్న దరఖాస్తును నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) పరిశీలిస్తున్న వన్97 కమ్యూనికేషన్స్ షేర్ పతనం కావడం గమనార్హం.

రిలయన్స్ చేతికి పారామౌంట్ వాటా

న్యూఢిల్లీ : వయాకామ్18లో పారామౌంట్ గ్లోబల్‌కు ఉన్న 13 శాతం వాటాలను రిలయన్స్ ఇండస్ట్రీస్ కొనుగోలు చేయనుంది. ఇప్పటికే వాల్ట్ డిస్నీతో తమ మీడియా వ్యాపార కార్యకలాపాలను విలీనం చేయనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. భారత టివి వ్యాపారంలో తమకున్న వాటాలను రిలయన్స్‌కు విక్రయించనున్నట్లు అమెరికాకు చెందిన పారామౌంట్ గ్లోబల్ తెలిపింది. దీనిపై ఇప్పటికే ఇరు సంస్థలు ఓ ఒప్పందానికి వచ్చాయి. దీనికి నియంత్రణా సంస్థల అనుమతులు లభించాల్సి ఉంది. వయాకామ్ 18 మీడియా ప్రయివేటు లిమిటెడ్‌లో పారామౌంట్ గ్లోబల్‌కున్న 13.1 శాతం వాటాలను రూ.4,286 కోట్లతో కొనుగోలు చేసేందుకు ఒప్పందం ఖరారు చేసుకున్నట్లు రిలయన్స్ ఇండస్ట్రీస్ వెల్లడించింది. దీంతో వయాకామ్‌లో రిలయన్స్ వాటా 70.49 శాతానికి పెరుగుతుంది.

భారతదేశంలో పోకో X6 నియో విడుదల

నవతెలంగాణ-హైదరాబాద్ : సాంకేతిక ఆవిష్కరణలలో శ్రేష్ఠతకు కట్టుబడిన, ప్రముఖ టెక్నాలజీ బ్రాండ్ పోకో తన అత్యంత సన్నని స్మార్ట్‌ఫోన్- పోకో X6 నియోను విడుదల చేసింది. లీనమయ్యే దృశ్య అనుభూతిని, ఏఐ కెమెరాను అందించే స్టైలిష్ మొబైల్ పరికరంగా తయారుచేసిన పోకో X6 నియో INR 14,999లి పోటీ ధరలో అసాధారణమైన విలువను అందిస్తుంది.

పామ్ ఆయిల్, పోషకాహార సమన్విత చర్య

నవతెలంగాణ-హైదరాబాద్ : పామాయిల్, ఒక వైవిధ్యమైన మరియు విస్తృతంగా ఉపయోగించే వంట నూనె. కలినరీ ఉపయోగాలకు మాత్రమే కాకుండా దానిలో సమృద్ధిగా ఉన్న పోషకాల కోసం కూడా గుర్తింపు పొందింది. మనం ఇష్టపడే వంటకాల రుచి మరియు ఆకృతిని మెరుగుపరచడమే కాకుండా, పామాయిల్ మొత్తం శ్రేయస్సుకు చురుకుగా దోహదపడే పోషకాల యొక్క విలక్షణమైన మిశ్రమాన్ని కలిగి ఉంది.

'స్టేట్ వర్సెస్ మాల్తీ మ్హాస్కే' ఆకట్టుకుంటుందంటున్న 'డుంకీ' నటుడు విక్రమ్ కొచ్చర్

నవతెలంగాణ-హైదరాబాద్ : భారీ-బడ్జెట్ సినిమాటిక్ ఫాంటసీల నుండి కఠినమైన, వాస్తవిక నాటకాల వరకు, నటుడు విక్రమ్ కొచ్చర్ విభిన్న సృజనాత్మక ప్రపంచాలను చూశారు. అతని ఇటీవలి చిత్రం 'డుంకీ' విజయం సాధించినప్పటికీ పెద్ద సినిమా అవకాశాలు వచ్చే అవకాశం ఉన్నప్పటికీ, థియేటర్ పట్ల అతని ప్రేమ మాత్రం మారలేదు. గ్యారీ ఎర్ల్ రాస్ అవార్డు గెలుచుకున్న కోర్ట్‌రూమ్ డ్రామా, 'మేటర్ ఆఫ్ ఇంటెంట్' యొక్క అనుసరణ అయిన 'స్టేట్ వర్సెస్ మాల్టీ మ్హాస్కే'లో తాను చేసిన క్యారెక్టర్ పట్ల అతను ప్రత్యేకంగా గర్వపడుతున్నాడు. ఈ జీ థియేటర్ టెలిప్లే 20 ఏళ్ల దళిత హౌస్‌కీపర్ మాల్తీ చుట్టూ తిరుగుతుంది, ఆమె తన ఉన్నత కుల యజమానిని హత్య చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటుంది, దీనిని మార్చి 24న టాటా ప్లే థియేటర్‌లో చూడవచ్చు.

హైదరాబాద్‌లో వాష్‌టవర్‌ను ప్రారంభించిన ఎల్‌జి

నవతెలంగాణ-హైదరాబాద్ : భారతదేశంలోని ప్రముఖ వినియోగదారు డ్యూరబుల్ బ్రాండ్ ఎల్‌జి (LG) ఎలక్ట్రానిక్స్, తమ రెండవ ఎల్‌జి వాష్‌టవర్‌ను నేడు హైదరాబాద్‌లోని రిలయన్స్ డిజిటల్‌లో ప్రారంభించింది. వాష్‌టవర్ అనేది మనం లాండ్రీ చేసే విధానాన్ని పునర్నిర్వచించడంలో ఎల్‌జి నిబద్ధతకు నిదర్శనం. భారతీయ నివాసాల కోసం లాండ్రీ అనుభవాన్ని పునర్నిర్వచించగలమని వాగ్దానాన్ని అందిస్తూ, హార్డ్‌వేర్ మరియు సాఫ్ట్‌వేర్ రెండింటినీ సజావుగా మిళితం చేసే యూనిబాడీ డిజైన్‌ను పరిచయం చేస్తోంది. కాంపాక్ట్ 24-అంగుళాల పరిమాణంలో (600 మిమీ X 1655 మిమీ X 660 మిమీ) (W x H x D) అందుబాటులోకి వచ్చింది. ఎల్‌జీ వాష్‌టవర్ విభిన్న శ్రేణి నివాస స్థలాలకు అనుగుణంగా రూపొందించబడిన ఆదర్శవంతమైన పరిష్కారాన్ని అందిస్తుంది.

ఇండ్కల్ టెక్నాలజీస్ తన 2024 శ్రేణి ఏసర్ ఎయిర్ కండీషనర్

నవతెలంగాణ: భారతదేశంలోని ఏసర్ గృహోపకరణాల కోసం అధికారిక అనుమతులు ఇండ్కల్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్, అందరూ ఆసక్తిగా వేచి చూస్తున్న 2024 శ్రేణి ఏసర్ ఎయిర్ కండీషనర్‌లను విడుదల చేయడం పట్ల తన సంతోషాన్ని వ్యక్తం చేసింది. హోమ్ కూలింగ్ అనుభవాలను పునర్నిర్వచించేందుకు రూపొందించిన ఈ ఎయిర్ కండీషనర్లను 1.0 టన్ను- 3 మరియు 5 స్టార్, 1.5 టన్ను - 3 మరియు 5 స్టార్, మరియు 2.0 టన్ను - 3 స్టార్ కెపాసిటీలలో అందుబాటులోకి తీసుకువచ్చింది. ఆర్కిటిక్ ర్యాప్ కూలింగ్‌తో సహా ఐ సెన్స్, కూల్‌స్పియర్ ఎయిర్‌ఫ్లో మేనేజ్‌మెంట్ తదితర అత్యాధునిక సాంకేతికతలను ఈ ఉత్పత్తుల శ్రేణిల్లో ఉన్నాయి. ఇది లీనమయ్యే వినియోగదారు అనుభవానికి ప్రాధాన్యతనిచ్చే, కొత్త శ్రేణి ఎయిర్ కండీషనర్లు దేశవ్యాప్తంగా ఆఫ్‌లైన్ రిటైల్ ఛానెళ్లలో విడుదలై అందుబాటులోకి వచ్చాయి.

హైదరాబాద్‌లో కొత్త డెలివరీ సెంటర్‌ను ప్రారంభించిన డబ్ల్యుఎన్ఎస్

నవతెలంగాణ-హైదరాబాద్ : గ్లోబల్ బిజినెస్ ప్రాసెస్ మేనేజ్‌మెంట్ (BPM) సొల్యూషన్స్‌లో ప్రముఖ ప్రొవైడర్ అయిన WNS (హోల్డింగ్స్) లిమిటెడ్ (NYSE: WNS), నేడు భారతదేశంలో తెలంగాణాలోని హైదరాబాద్‌లో కొత్త డెలివరీ సెంటర్‌ను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. డబ్ల్యుఎన్ఎస్ (WNS) గ్లోబల్ డెలివరీ నెట్‌వర్క్‌లో భాగంగా, ఈ ఫెసిలిటీ షిప్పింగ్, లాజిస్టిక్స్, హెల్త్‌కేర్, బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్, హై-టెక్ మరియు ప్రొఫెషనల్ సర్వీసెస్‌తో సహా రంగాలలో పరిశ్రమ-నేతృత్వంలోని డిజిటల్ సొల్యూషన్‌లను సిద్ధం చేసి, పంపిణీ చేయడంపై దృష్టి పెడుతుంది.

'సగటు'తో సతమతం

గృహజ్యోతి పథకంలో బాలారిష్టాలు

- మీటర్ రీడింగ్ సకాలంలో తీయక అనర్హత
- 200 యూనిట్ల ఫ్రీ కరెంటు కోసం పాట్లు
- కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు

'గృహజ్యోతి' పథకంలో భాగంగా జీరో కరెంట్ బిల్లు వచ్చిన లబ్దిదారుల్లో సంతోషం వెల్లివిరుస్తుండగా.. అర్హతవున్నా మీటర్ రీడింగ్ సకాలంలో తీయకపోవడంతో సున్నా బిల్లుకు నోచుకోని వినియోగదారులు నైరాశ్యంలో ఉన్నారు. 30 రోజుల బిల్లును 36 రోజులకు తీసి.. నెలరోజులకు యావరేజ్ కట్టడంతో అర్హత కోల్పోయిన వినియోగదారులు ఆవేదన చెందుతున్నారు.


ఎంపీడీవో కార్యాలయం వద్ద దరఖాస్తుదారులు

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

గృహజ్యోతి పథకంలో భాగంగా ప్రభుత్వం ఈనెల నుంచి అమలు చేస్తున్న 200 యూనిట్ల లోపు ఫ్రీ కరెంట్‌కు అర్హతున్నా నోచుకోలేకపోయిన వినియోగదారుల్లో ఆందోళన నెలకొంది. ఒక్కొక్కరికి ఒక్కో సమస్య ఉత్పన్నమవు తుండటంతో కరెంట్ ఆఫీసులు, పంచాయతీ, ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఈనెలతో బాలారిష్టాలను అధిగమించి వచ్చేనెల నుంచి అర్హులందరికీ సంపూర్ణంగా ఉచిత విద్యుత్ అమలు చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ప్రత్యేక కౌంటర్లను సైతం నెలకొల్పింది.

వారం రోజుల క్రితం ప్రారంభమైన ఈ కౌంటర్లకు వినియోగదారులు బారులు తీరుతున్నారు. ప్రజాపాలన దరఖాస్తులో లోపాల కారణంగా కొందరు అర్హత కోల్పోగా.. కొందరు దరఖాస్తు సమయంలో సరైన ఆధారాలను సమర్పించకపోవడం కూడా సమస్యగా మారింది. కొన్ని ఆన్‌లైన్ సమస్యలు కూడా వెలుగుచూస్తున్నాయి. రాష్ట్రంలో చాలా చోట్ల ఈ సమస్య ఉంది. కొంతమందికి జీరో బిల్లు వచ్చి మరికొందరికి రాకపోవడంతో అసంతృప్తిలో ఉన్నారు. దీనిపై ఒక్కొక్క చోట వేలల్లో దరఖాస్తులు అందుతున్నాయి.

ఖమ్మం కార్పొరేషన్‌లోనే ఒక్కరోజే 5వేల దరఖాస్తులు..

ప్రజాపాలన దరఖాస్తుల్లో లోపాలను సరిదిద్దేందుకు ఏర్పాటు చేసిన కౌంటర్లకు జనం భారీగా బారులు తీరుతున్నారు. ఖమ్మం కార్పొరేషన్‌లో సోమవారం ఒక్కరోజే ఐదువేల మందికి పైగా దరఖాస్తులు సమర్పించారు. పది కౌంటర్ల ద్వారా వీటిని స్వీకరించారు. సిబ్బంది కార్యాలయానికి రాకముందు నుంచే బాధితులు బారులు తీరుతున్నారు. కార్పొరేషన్‌లో 1,00,736 దరఖాస్తులు వచ్చాయి. వాటిని ఆన్‌లైన్ చేసినా జీరో కరెంట్ బిల్లు రాకపోవడంతో ఎక్కడ తప్పిదం జరిగిందో తెలియక వినియోగదారులు కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. మండల పరిషత్ కార్యాలయాల్లోనూ ఇదే తంతు కొనసాగుతోంది. వేలాదిగా దరఖాస్తులు సమర్పిస్తుండటంతో సర్వర్ బిజీ వస్తోంది. జిల్లా వ్యాప్తంగా 4.27 లక్షల గృహ విద్యుత్ వినియోగదారులున్నారు. వీరిలో 3.85 లక్షల మంది 200 యూనిట్ల లోపు కరెంట్ వినియోగిస్తున్నట్లు ప్రజాపాలనలో దరఖాస్తు చేశారు. ఆధారాలను పరిశీలిస్తే 3.55 లక్షల మంది సరైన ఆధారాలు సమర్పించారు. వీరిలో 2.29 లక్షల మంది మాత్రమే జీరో బిల్లుకు అర్హులుగా అధికారులు గుర్తించారు.

యావరేజ్ పేరుతో అనర్హత..

మీటర్ రీడింగ్ సకాలంలో తీయకపోవడంతో యావరేజ్ (సగటు) ప్రాతిపదికన బిల్లు కౌంట్ చేస్తున్నారు. ఒక నెల 36 రోజులకు మరో నెల 27 లేదంటే 28 రోజులకు రీడింగ్ తీస్తున్నారు. సగటు నెలరోజులకు లెక్కిస్తుండటంతో యూనిట్లు 200కు పైగా చేరుతున్నాయి. దీనివల్ల 200 యూనిట్ల సమీపంలో22కి వచ్చిన వారి సగటు లెక్కించడంతో అర్హత కోల్పోతున్నారు.

193 యూనిట్లు వాడినా సగటు పేరుతో అనర్హత..

ఎర్రుపాలెం మండల కేంద్రానికి చెందిన కోటి శివారెడ్డి ఖమ్మం బుర్హాన్ పురంలోని (ఏరియా జోన్ 11) ఆర్. అనురాధ (యూఎస్‌సీఎన్‌వో :15420138) ఇంట్లో అద్దెకు ఉంటు న్నారు. ప్రయివేటు అకౌంటెంట్‌గా పని చేస్తున్నారు. జనవరిలో 4వ తేదీన ఆయన కరెంట్ బిల్లు తీశారు. తిరిగి ఫిబ్రవరి 9వ తేదీన అంటే 36 రోజుల తర్వాత రీడింగ్ చేశారు. మొత్తం ఆయన 292 యూనిట్లు వాడితే సగటు లెక్కించి 251 యూనిట్లుగా తేల్చారు. మొత్తం నెట్ ఎమౌంట్ రూ.1818 పేర్కొంటూ బిల్లు ఇచ్చారు. ఫిబ్రవరిలో 9వ తేదీన బిల్లు చేసిన అధికారులు తిరిగి 27 రోజుల తర్వాత మార్చి 7వ తేదీన ఈనెల బిల్లు తీశారు. మొత్తం 193 యూనిట్లు వాడినట్టు తేల్చారు. గత నెల 36 రోజులు, ఈనెల 27 రోజులు వెరసి 30 రోజుల సగటు తీశారు. దాంతో శివారెడ్డి వాడిన యూనిట్ల సంఖ్య 207.30కు చేరింది. దీనివల్ల అతను గృహజ్యోతి జీరో కరెంట్ పథకానికి అర్హత కోల్పోయాడు. ఇలా ఎంతో మంది సగటు గణాంకాలు తెలియక సతమతమవుతున్నారు.


193 యూనిట్లు వాడినా రాని మైనస్ బిల్లు

బార్డర్లోకి వస్తే ఇలాంటి ఇబ్బందులే.. : - ఎ. సురేందర్, ఖమ్మం సర్కిల్ పర్యవేక్షక ఇంజినీర్



200 యూనిట్ల లోపు వాడితే జీరో కరెంట్ బిల్లు వస్తుంది. కానీ మీటర్ రీడింగ్ వివిధ కారణాల రీత్యా ఒకనెల 27 రోజులకు తీయవచ్చు.. ఒక నెల 36, 37 రోజులకు కూడా తీయవచ్చు. దీనిబట్టి నెల సగటు (యావరేజ్) లెక్కించాల్సి ఉంటుంది. అలాంటప్పుడు బార్డర్‌లో ఉన్నవారి యావరేజ్ 200 యూనిట్లు దాటే అవకాశం ఉంది. కాబట్టి వీలైనంత వరకు 170-180 యూనిట్ల లోపు వాడితే సగటు తీసినా ఇబ్బంది ఉండదు. ఈనెల తక్కువ యూనిట్లు వాడితే ఇలాంటి వారు వచ్చేనెల అర్హత పొందుతారు. ఈనెల 200 యూనిట్ల లోపు వాడినా వచ్చేనెల అంతకుమించి వాడితే ఆ నెల బిల్లు చెల్లించాల్సి ఉంటుంది. మరుసటి నెల యావరేజ్ యూనిట్లు తగ్గితే చెల్లించాల్సిన అవసరం ఉండదు.

ఇఫ్తార్‌కు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత

రంజాన్ ఏర్పాట్లకు నిధుల కొరత లేదు

- మైనార్టీ సంక్షేమ శాఖకు రూ.2263 కోట్లు
- ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాన్సెప్ట్ తరహాలోనే మైనార్టీ రెసిడెన్షియల్స్:

డిప్యూటీ సీఎం మల్లు భటి విక్రమార్క



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఇఫ్తార్ విందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. అందు కోసం మొదటి శుక్రవారం రోజే ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. రంజాన్ ఏర్పాట్లకు నిధుల కొరత లేదని చెప్పారు. ఈ గురువారం ఎల్బీస్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తున్నదని చెప్పారు. గురువారం హైదరాబాద్‌లోని ఎల్బీస్టేడియంలో ఇఫ్తార్ విందు కార్యక్రమ ఏర్పాట్లను అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. బందోబస్తు, పార్కింగ్, విద్యుత్, మెడికల్, మంచినీటి సరఫరా, ప్రోటోకాల్, రవాణా తదితర అంశాలపై ఆయన సమీక్షించారు.అనంతరం డిప్యూటీ సీఎం విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. మైనార్టీ సంక్షేమ శాఖ, పోలీస్, సమాచార శాఖ, జీహెచ్ఎంసీ, ఆర్ అండ్ బీ, విద్యుత్, వాటర్ బోర్డు, అగ్నిమాపక శాఖ తదితర శాఖలు ప్రణాళికబద్ధంగా ఏర్పాట్లు చేయాలని ఆయన ఆదేశించారు. మైనార్టీ సంక్షేమ శాఖకు ప్రభుత్వం రూ.2263 కోట్లను బడ్జెట్‌లో కేటాయించిందన్నారు. గడిచిన మూడు నెలల్లో మైనార్టీల సంక్షేమానికి రూ.478.56 కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు.

కొడంగల్‌లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాన్సెప్ట్ తరహాలోనే రాష్ట్ర వ్యాప్తంగా మరిన్ని ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ప్రారంభిస్తామని చెప్పారు. మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించేందుకు స్థలాలను సేకరించాల్సిందిగా ఆదేశించారు. మైనార్టీ సంక్షేమ శాఖకు సంబంధించిన వివిధ విభాగాల్లో ఐదుగురు చైర్మెన్లను భర్తీ చేసినట్టు తెలిపారు. హైదరాబాద్ పాతబస్తీలో మెట్రోలైన్, మీర్-ఆలమ్‌లో కేబుల్ వంతెనను నిర్మించేందుకు ప్రతిపాదనలు కూడా సిద్ధం చేస్తున్నట్టు వివరించారు. కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, వివిధ కార్పొరేషన్ల చైర్మెన్లు ఒబేదుల్లా కొత్వాల్, సయ్యద్ అజ్మతుల్లాహ్ హుస్సేనీ, తాహెర్ బిన్ హమ్దాన్, అఫ్జల్, క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్ దీపాక్ జాన్, సీఎం కార్యదర్శి షానవాజ్ ఖాసీం, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ హనుమంత రావు, నగర అదనపు పోలీస్ కమిషనర్ విక్రమ్ సింగ్ మాన్, మైనార్టీ సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి తఫ్సీర్ ఇక్బాల్, క్రాంతి వెస్లీ తదితరులు పాల్గొన్నారు.

గుత్తికోయగూడెంను అధికారుల సందర్శన

- రవాణా సౌకర్యం లేక ట్రాక్టర్‌లో పయనం



నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా వెంకటాపూర్ మండల శివారులోని సుమారు 12 కిలోమీటర్ల దూరంలో రోల్ బండ అటవీ ప్రాంతంలో గుత్తి కోయల గూడెం ఉంది. ఇక్కడ సుమారు 25 కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. కానీ, రవాణా, రోడ్డు సౌకర్యం సరిగా లేదు. ఎవరైనా గూడెంను సందర్శించా లన్నా.. గూడెం వాళ్లు అవసరాల రీత్యా బయటకు వెళ్లాలన్నా 12 కిలోమీటర్లు దూరభారం పడాల్సిందే. ఈ క్రమంలో గురువారం మాతా సంరక్షణ, పోషణ జాయింట్ డైరెక్టర్ (ఎంహెచ్ఎన్) డాక్టర్ పద్మజ, డాక్టర్ సౌజన్య స్థానిక మెడికల్ ఆఫీసర్ చీర్ల శ్రీకాంత్ డాక్టర్ పవన్ కుమార్‌తో కలిసి గూడెంను సందర్శించేందుకు వచ్చారు. అంతకుముందు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఆస్పత్రిలో జరుగుతున్న ఆరోగ్య మహిళా కార్యక్రమం గురించి డాక్టర్ రిషితను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బంది హాజరు పట్టిక, మందుల నిల్వల రిజిస్టర్లు పరిశీలించి ఫార్మసిస్ట్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ట్రాక్టర్ సాయంతో 12 కిలోమీటర్లు అడవిలో ప్రయాణించి రోల్ బండకు చేరుకొని అక్కడ నివాసం ఉంటున్న గుత్తి కోయల వద్దకు వెళ్లి వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి వారందరికీ అవసరమైన మందులను అందజేశారు. దాంతో అధికారుల సేవలు భేష్ అంటూ పలువురు కొనియాడారు. ఇప్పటికైనా గుత్తికోయగూడెంకు కనీస సౌకర్యాలు కల్పించాలని స్థానికులు కోరుతున్నారు. కార్యక్రమంలో సీహెచ్ఓ సదానందం, హెచ్ఈ భాస్కర్, ఏఎన్ఎంలు స్వప్న, అనురాధ, వజ్రమ్మ, ఎల్టి కృష్ణ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మక్రాన్‌ను భయపెట్టిన ఉక్రెయిన్ నివేదికలు - మరియాన్నే



ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మక్రాన్ కీవ్‌కు సహాయం చేయడానికి దళాలను పంపడం గురించి చేసిన ప్రకటన ఉక్రె యిన్ యుద్ధంపై ఫ్రెంచ్ మిలిటరీ చేసిన మూడు అత్యంత నిరా శాజనక అంచనాల ద్వారా ప్రేరేపించబడి ఉండవచ్చని మరి యాన్నే మ్యాగజైన్ రాసింది. 2023లో ఘోరంగా విఫలమైన ప్రతిదాడి క్రమంలో ఉక్రెయిన్ తన పాశ్చాత్య సైనిక శిక్షకుల దళా న్ని ధ్వంసం చేసిందని, సైన్యంలోకి సమీకరించ డానికి మనుషు లు కరువయ్యారని, అవదీవ్కాలో రష్యాకు వ్యతిరేకంగా కనీసం తన రక్షణ రేఖను కాపాడుకోలేకపోయిందని తనకు అందిన వివిధ నివేదికల ఆధారంగా మరియాన్నే విశ్లేషించింది. 2023 లో విఫలమైన వినాశకరమైన ఉక్రెయిన్ ప్రతిదాడి తరువాత ఉక్రెయిన్ ఈ యుద్ధాన్ని సైనికంగా గెలవ జాలదు అనే వాక్యంతో ఫ్రెంచ్ మిలిటరీ మొదటి నివేదికను ముగించారు.

రక్షణాత్మక కార్యకలాపాలను నిర్వహించటంలోను, కొత్త వ్యూహాత్మక, సాంకేతిక ప్రమాణాలను సాధించటం లోను రష్యన్ దళాలు తమ సామర్థ్యాన్ని నిరూపించుకున్నాయని ఆ నివేదిక ప్రశంసించింది. రష్యా తన సైనికులను పెద్ద సంఖ్యలో కోల్పోయిందని మీడియా చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని కూడా ఆ నివేదిక పేర్కొంది.

పశ్చిమ దేశాలు ఉక్రెయిన్ సమస్యను సైనికంగా పరిష్కరించాలనుకోవటం వెనుక "అత్యంత లోప భూయిష్టమైన అవగాహన, విశ్లేషణ" ఉన్నాయని మరియాన్ ఉటంకించిన ఆ క్లాసిఫైడ్ డాక్యుమెంట్ పేర్కొంది. ఉక్రెయిన్‌కు ఫ్రెంచ్ దళాలను పంపడం ఏ మాత్రం సమంజసం కాదు" అని ఒక సీనియర్ అధికారి అన్నాడు. రష్యన్ సైన్యాన్ని ఎదుర్కోవటం అంత తేలిక కాదనే విషయాన్ని మనం మరువకూడదు! అని కూడా సదరు అధికారి చెప్పాడు.

ఉక్రెయిన్‌కు నెలకు 35,000 మంది పురుషులు అవసరమని, అయితే ఆ సంఖ్యలో సగం కంటే తక్కువ రిక్రూట్ మెంట్ మాత్రమే జరుగుతోందని, రష్యా నెలకు 30,000 మంది వాలంటీర్లను తన సైన్యంలో చేర్చుకుంటోందని 2024లో అవకాశాలను వివరిస్తూ రెండవ నివేదిక పేర్కొంది. 2023లో ఉక్రెయిన్ చేసిన విఫల ప్రతిదాడి యుద్ధంలో పాల్గొన్న ఉక్రెయిన్‌కు చెందిన 12 బ్రిగేడ్‌లలో సగం సర్వ నాశనం అయ్యాయి అని రెండవ నివేదికలో పేర్కొన్నారు. పాశ్చాత్య దేశాలు డ్రోన్లు లేదా మందుగుండు సామగ్రిని తయారు చేయడానికి త్రిడీ ప్రింటర్లను అందించగలవేమోగానీ పురుషులను సరఫరా చేయలేవు కదా అని ఆ రెండవ నివేదిక పేర్కొంది. ఉక్రెయిన్‌కు పశ్చిమ దేశాల దళాలను యుద్ధ క్షేత్రం వెనుక సహాయక విధులను నిర్వహించడానికి పంపడం ద్వారా ఉక్రేనియన్లను ఫ్రంట్‌లైన్ డ్యూటీ మీద తమ దృష్టిని కేంద్రీకరించేలా చేయవచ్చని ఆ నివేదిక సూచించింది. పాశ్చాత్య ప్రత్యేక దళాలు, సివిల్ దుస్తులలో ఉన్న సైనికులు అధికారికంగా గుర్తించిన దాని కంటే ఉక్రెయిన్‌లో చాలా ఎక్కువ ఉనికిని కలిగి ఉన్నారని, ఇందులో కొంతమంది బ్రిటీష్ అలాగే ఉక్రేనియన్లకు శిక్షణనిస్తున్న ఫ్రెంచ్ నావికాదళ కమాండోలు కూడా ఉన్నారని రెండవ నివేదిక అంగీకరించింది. ఫిబ్రవరి 17న అవదీవ్కా నుంచి ఆకస్మికంగా, ఏ మాత్రం సన్నద్ధత లేకుండా నిష్క్రమించటాన్ని ఉక్రేనియన్ దళాల ఓటమి ఎందుకు భావించాలో, రోజుకు 1,000 మందికి పైగా ప్రాణనష్టం చేయడానికి భారీ గ్లైడ్ బాంబులను ఉపయోగించడం ద్వారా ఉక్రేనియన్ దళాలకు రష్యా సృష్టించిన భయంకర నరకం ఎలా వుందో అనే విషయాలను అభివర్ణించిన మూడవ మరియు తాజా నివేదికతో ఫ్రెంచ్ పరిశీలకులకు చెమటలు పట్టాయి.

ఉక్రెయిన్‌కు సహాయం చేసేందుకు కావలసిన అన్ని అవకాశాలు ఉండాలని మక్రాన్ ఫిబ్రవరి చివరలో నాటో సభ్యులకు సూచించాడు. దీని వెనుక ఉక్రెయిన్‌కు సైనిక దళాలను పంపే ఉద్దేశం ఉంది. అయితే అమెరికా నేతృత్వంలోని నాటో కూటమిలోని చాలా సభ్య దేశాలు ఈ ఆలోచనను బహిరంగంగా తిరస్కరించాయి.

పాలస్తీనియన్లను మానవతా ద్వీపాలకు తరలించాలనుకుంటున్న ఇజ్రాయిల్



పాలస్తీనా భూభాగంలో చివరి హమస్ కోటను నిర్మూలించడానికి ఇజ్రాయిల్ సమాయత్తమౌతోంది. గాజా దక్షిణ కొనలోవున్న రఫాలో లక్షలాది మంది స్థానభ్రంశం చెందిన పౌరులు నివాసమున్న ప్రాంతంపై దాడి చేసే ముందు అక్కడి పౌరులను సురక్షిత జోన్‌లకు తరలించటం జరుగుతుందని ఇజ్రాయిల్ సైన్యం ప్రకటించింది. 1.4 మిలియన్ల మంది ప్రజలు లేదా కనీసం 1.4 మిలియన్ల మందిలో గణనీయమైన మొత్తం తరలి వచ్చేలా మేము చూసుకోవాలి అని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ ప్రతినిధి డేనియల్ హగారి బుధవారం విలేకరుల సమావేశంలో అన్నారు. అంతర్జాతీయ సమాజం సహకారంతో మేము సృష్టించే "మానవతా ద్వీపాల"కు ఈ ప్రజలను తరలించాలి.

ఈ ఆశ్రయ స్థలాలు స్థానభ్రంశం చెంది న పౌరులకు తాత్కాలిక ఆశ్రయం, ఆహారం, నీటి ని అందజేస్తాయని హగారి చెప్పాడు. గాజాలోని వివిధ ప్రాంతాలను ఇజ్రాయెల్ వైమానిక దాడు లు నేలమట్టం చేసిన తరువాత ఆయా ప్రాంతా లలో నివసించే లక్షలాది ప్రజలు గాజా దక్షిణాగ్రం లో వున్న రఫాకు పారిపోయి అత్యంత దయనీయ పరిస్థితులలో నివసిస్తు న్నారు. ఇజ్రాయెల్ దళాలు వారి వివాదాస్పద రఫా దాడిని ప్రారంభించే ముందు పౌరులను రక్షించడానికి విశ్వసనీయ ప్రణాళికనందించాలని ఇజ్రాయిల్ అనుంగు మిత్రుడు అమెరికా అధ్యక్షుడు జో బిడెన్ పటు బట్టాడు. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంలో ఇప్పటికే గాజాలో 31,00మందికిపైగా పాలస్తీనా ప్రజలు మరణించినట్లు స్థానిక అధికారులు తెలి పారు. గాజాలోని 2.3 మిలియన్ల నివాసితులలో 85% మంది ఇజ్రాయెల్ బాంబు దాడుల వల్ల స్థానభ్రంశం చెందారు. అలాగే ముట్టడి చేయ బడిన పాలస్తీనా భూభాగంలో నివసిస్తున్న 570, 000 మంది ప్రజలు ఆకలితో అలమటిస్తున్నారని ఐక్య రాజ్య సమితి అంచనా వేసింది. రఫాపై ఇజ్రా యిలీ సైనిక బలగాలు తమ దాడిని ప్రారభించ డానికి ముందు తరలింపులు ఎప్పుడు ప్రారంభమవుతాయి లేదా ఎంత సమయం ఇవ్వబడుతుందనే విషయాలను హగారి పేర్కొనలేదు గాజా శరణార్థులను తమ భూభాగంలోకి తరిమికొటవద్దని కోరిన పొరుగున ఉన్న ఈజిప్తుతో సమయాన్ని సమన్వయం చేసుకుంటామని ఆయన చెప్పాడు.రఫాపై ఇజ్రాయిల్ చేయబోతున్న దాడి మానవతా విపత్తుకు కారణమవుతుందని అంతర్జాతీయ భయాలు ఉన్నప్పటికీ అది జరిగి తీరవలసిందేనని ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు పట్టుపడుతున్నాడు. ఎందుకంటే ఆయన దృష్టిలో హమాస్‌పై విజయం సాధించటంపైనే ఇజ్రాయిల్ మనుగడ ఆధారపడివుంది. గాజాలోని 24 హమాస్ బెటాలియన్లలో 18ని ఇజ్రాయెల్ ఇప్పటికే ధ్వంసం చేసిందని, మిగిలిన నాలుగు యూనిట్లు రఫాలో కేంద్రీకతమై ఉన్నాయని ఇజ్రాయిల్ ప్రధాని గత నెలలో చెప్పాడు.